26-4Pg1exHMNWJQE.qxdo*p:26-4Pg1exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

26-4-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 85 పేజీలు: 16 వెల: 8.00

ఇరాన్‌తో చర్చల కోసం పాక్‌కు వెళ్లొద్దని చెప్పా: ట్రంప్ 2లో

కొత్త గ్యాస్ సిలిండర్ల కనెక్షన్లకు బ్రేక్ 5లో

పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

శనివారం ముంబైలో ఎకనమిక్ టైమ్స్ అవార్డును సిఎం చంద్రబాబుకు ప్రదానం చేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగు

ప్రధాని మోడీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్

నారీ శక్తి బిల్లుతో మహిళలకు మేలు: సిఎం

ముఖ్యమంత్రికి ఎకనమిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025' పురస్కారం ప్రదానం

అవార్డును అందజేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంసించారు. శనివారం సాయంత్రం తరువాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకున్నారు.అవార్డు స్వీకరించిన అనంతరం సీఎం ప్రసంగించారు. టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా మరికొన్ని పెట్టుబడులు ఏపీకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తించాలని కోరారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయని ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. ఇది పెట్టుబడులకు కూడా మెరుగైన సమయమని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాల ద్వారా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి లాంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని వ్యాఖ్యానించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు ఇదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో నారీ శక్తి బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని ప్రస్తావించారు. నారీ శక్తి బిల్లు అమలైతే మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవని తెలిపారు. ఈ బిల్లు అమలు చేయకపోవడంతో మహిళలు అవకాశాలు కోల్పోయారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పిస్తే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని అభివర్ణించారు. నిబంధనలను సరళీకృతం చేస్తూ పెట్టుబడులను మోదీ ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు. పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తేనే సంపద సృష్టి జరుగుతుందని వెల్లడించారు. మూడు దశాబ్దాల క్రితం జనాభా నియంత్రణను గట్టిగా అమలు చేశామని వివరించారు. సంపద సృష్టికి సంస్కరణలే పునాది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. నాలుగున్నర దశాబ్దాల తన రాజకీయ జీవితంలో సంస్కరణలకు ముందు తర్వాత భారతదేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని చెప్పారు

పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందించాం: ఇప్పుడు జనాభా కొరతను ఎదుర్కొంటున్నామని సీఎం వ్యాఖ్యానించారు. అందుకే ఈ జనాభా నిర్వహణ ప్రక్రియను చేపట్టాలనే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందించామని స్పష్టం చేశారు. డబ్బులు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవచ్చని. కానీ భవిష్యత్తులో >>2

శనివారం లోక్‌భవన్‌లో ఎపి హైకోర్టు సిజెగా జస్టిస్ లీసాగిల్‌చే ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

హైకోర్టు కొత్త సిజెగా లీసా గిల్ ప్రమాణం

గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో లోక్‌భవన్‌లో వేడుక

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి: లోక్‌భవన్‌లో ఏపీ హైకోర్టు సీజేగా జస్టిస్ లీసా గిల్ చేరాక్ష గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ లీసా గిల్‌తో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. నిన్న జస్టిస్ దీరజ్‌కుమార్ సింగ్ ఠాగూర్ సిజెగా పదవి విరమణ చేసారు.ఆయన స్థానంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం సుప్రీం కోర్టు కొలీజియం జస్టిస్ లీసాగిల్‌ను నియమించింది.ఇప్పటికే లీసా గిల్ ఏపీ హైకోర్టులో న్యాయ మూర్తిగా పనిచేస్తున్నారు. శనివారం సిజెగా ఆమె లోక్‌భవన్‌లో ప్రమాణం చేసారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ చేయడంతో ఆ బాధ్య >>2

మరో 47మంది మావోయిస్టులు లొంగుబాటు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: మావోయిస్టు పార్టీకి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, పీపుల్స్ లెబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్, దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీలోని మూడు, తొమ్మిది, 30వ బెటాలియన్‌కు చెందిన 47 మంది అజ్ఞాత నక్సలైట్లు శనివారం డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా వీరు తమ వద్ద వున్న 32 ఆయుధాలను, 515 తూటాలు, మందు పాతరలను పేల్చేందుకు వాడే వంద కిలోల కార్డ్‌టెక్స్ వైర్లు, 26 మ్యాగజైన్లను సమర్పించారు.ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇప్పటికే మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారగా ఛత్తీస్‌ఘడ్ కూడా ఇదే దిశలో కొనసాగుతోందన్నారు.

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా డా.అశోక్

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: నీతి ఆయోగ్‌లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. దీనికి కొత్త టీమ్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.నీతి ఆయోగ్‌కు వైస్ ఛైర్మన్‌గా సీనియర్ ఆర్థికవేత్త డాక్టర్ అశోక్ లాహిరిని నియమించింది. అలాగే మాలిక్యులర్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ గోబర్ధన్ దాస్ సభ్యుడిగా నియమితులయ్యారు. వైస్ ఛైర్మన్‌గా నియమితులైన అశోక్ లాహిరి నాలుగు దశాబ్దాలకు పైగాసుదీర్ఘ అనుభవం ఉన్న దేశంలోని అత్యంత సీనియర్ ఆర్థికవేత్తలలో ఒకరుగా ఉన్నారు. ఆయన గతంలో భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుగా పనిచేశారు. అంతేకాకుండా ఫైనాన్స్ కమిషన్ సభ్యునిగా కూడా విశేష సేవలందించారు.అదేవిధంగా ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధిబ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటిముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల్లో వివిధ హోదాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు.

శనివారం మంగళగిరిలో ఈగిల్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిజిపి హరీశ్‌కుమార్ గుప్తా

డ్రగ్స్ కేసులు విచారణకు

13 ప్రత్యేక కోర్టులు

ఈగల్ హెడ్‌క్వార్టర్స్‌ను లాంఛనంగా నప్రారంభించిన డిజిపి హరీష్ కుమార్ గుప్తా

రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితం చేయడమే లక్ష్యం

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి: గంజాయి, డ్రగ్స్ కేసుల్లో నిందితుల విచారణకు రాష్ట్రంలో 13 ప్రత్యేక కోర్టులను పెట్టనున్నామని రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. ఈ కోర్టుల ద్వారా కేసుల విచారణ వేగవంతం కానున్నట్లు ఆయన వివరించారు. మంగళగిరిలోని రత్నాల చెరువులో కొత్తగా ఏర్పాటు చేసిన ఈగల్ హెడ్‌క్వార్టర్ కార్యాలయాన్ని డీజీపీ లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ కార్యకలాపాలను ఇక్కడి నుంచే పర్యవేక్షణ చేయనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ హరీశ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ అక్రమరవాణా చేసే వారిపై ఈగల్ >>2

ఉడుకుతున్న రాష్ట్రం

నగరడోనలో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

విజయవాడ,ఏప్రిల్ 25, ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో ఎండలు మండుతున్నాయి. వేసవి ఉష్ణోగ్రతలకు తోడు వడగాడ్పులు తీవ్రంగా ఉన్నాయి.ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. శనివారం కర్నూలుజిల్లాలోని నగరడోనలో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కడపలో 44.2 డిగ్రీలు అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, నంద్యాలజిల్లాలోని ఆళ్లగడ్డలో 44, మార్కాపురం జిల్లాలోని కంభం, శ్రీసత్యసాయి జిల్లాలోని తలుపులలో 43, అన్నమయ్య జిల్లాలోని నూలివీడు, పల్నాడు జిల్లాలోని గురజాలలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నెల్లూరుజిల్లాలోని కొమ్మిపాడులో 42.6, తిరుపతిజిల్లాలోని బేస్తపల్లిలో 42.5 అనకాపల్లి జిల్లాలోని దేవరపల్లె, పోలవరం(జి) ఎర్రంపేటలో 42.1డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు. 28 జిల్లాలకుగాను 18జిల్లాల్లోని 172 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా >>2

వడివడిగా 'పోలవరం'

జూన్‌నాటికి అనకాపల్లి దాకా గోదావరి జలాలు

శరవేగంగా సాగుతున్న ఎడమకాలువ పనులు

నిర్మాణాలను పరిశీలించిన మంత్రి నిమ్మల

కాకినాడ, ఏప్రిల్25,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: కూటమి ప్రభుత్వం చెప్పింది చేస్తుంది, చేసేదే చెబుతుంది. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులను ఆయన శనివారం నాడు అన్నవరం సమీపంలోని పంపా ఆక్విడెక్టు, తుని మండలం లోని కుమ్మరిలోవ గ్రామం మరియు తదితర ప్రాంతాలలో క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించారు. తునిలో ఈ కాల్వ పనులకు సంబంధించిన ఇంజనీరింగ్ నిపుణులు, అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీల ప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయన పర్యటన తాలూకు విశేషాలను, సమీక్షలో చర్చించిన అంశాలను మీడియా దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి జలాలను మొదటి దశ లో, జూన్ లోగా అనకాపల్లి వరకు తీసుకెళ్తామని రామానాయుడు చెప్పారు.నాడు జగన్ ఐదేళ్ల వికృత పాలన, విధ్వంసపాలన, తిరోగమన పాలనలో పోలవరం ఎడమ కాలువ పనులను గాలికి వదిలేసారని విమర్శించారు. అర బస్తా సిమెంట్ గాని, తట్టమట్టి గాని వేసిన దాఖలాలు లేవన్నారు. ఐదేళ్ల ఆ పాలనకు అలవాటు పడ్డ అధికార యంత్రాంగం తమ తీరు మార్చుకోవాలని,గడువు లోపల పనులు పూర్తిచేయాలని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు తన తొలి ప్రాధాన్యం గా పోలవరం ప్రాజెక్టుని సందర్శించారన్నారు. ఆ వెనువెంటనే అనకాపల్లి కొచ్చి ఎడమ కాలువ పనులు సందర్శించి జూన్ లోగా పనులు పూర్తి చేయాలని గడువు నిర్దేశించిన విషయాన్ని రామానాయుడు గుర్తు చేశారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు ఇప్పటివరకు 76 శాతం పూర్తయినట్లు రామానాయుడు చెప్పారు. జగన్ హయాంలోఎక్కడి పనులు అక్కడే ఆపేయడం వల్ల ప్రగతిని 20 ఏళ్ల వెనక్కి నెట్టేసాడని మంత్రి ధ్వజమెత్తరు. పోలవరం ప్రాజెక్టు కి, కుడి, ఎడమకాలువలకు భూములు, ఆస్తులు ఇచ్చిన నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తోందని నిమ్మల వివరించారు. నిర్వాసితులకు జగన్ హయాంలో తీవ్ర అన్యాయం చేయగా చంద్రబాబు హయాంలో 2016, 2025 లలో మొత్తం మూడు దఫాలుగా 2200 కోట్లు ఇచ్చి నిర్వాసితులను నిండు మనసుతో ఆదుకున్నారన్నారు. >>2

రాజమండ్రి జైలుకు ఎమ్మెల్సీ అనంతబాబు

14 రోజుల రిమాండ్

కాకినాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కారు డ్రైవర్ తిరిమీది సుబ్రహ్మణ్యం హత్య కేసులో బెదిరించి డబ్బులతో ప్రలోభ పెట్టడం వంటి అభియోగాలపై ఎమ్మెల్సీ అనంత బాబుపై నమోదు చేసిన రెండో కేసులో శుక్రవారం రాజమహేంద్రవరం కోర్టు వద్ద అరెస్టయిన వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబును కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు శనివారం మొబైల్ కోర్టులో హాజరుపర్చారు. తొలుత సర్పవరం పోలీస్ స్టేషన్ >>2

హనీ ట్రాప్‌లో 'ప్రకంపనలు'

మరో ఆరుగురు పోలీసులు ఔట్

ఆలయ కమిటీ నుంచి అనంతకుమారి తొలగింపు

దబ్బర రాజేష్ నాయుడుకు ఉద్వాసన

రోజుకో మలుపుతో ఉత్కంఠ

స్టేషన్ మెట్లెక్కిన మరో బాధితుడు

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త: అనంత వలపు వల కేసులో ప్రకంపనలు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ హనీ ట్రాప్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ నయా హనీ ట్రాప్ దందాలో ముఠా సభ్యులతో చేతులు కలిపిన పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంతో పోలీసుశాఖలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ ముఠా సభ్యులతో ఇదివరకే ప్రత్యక్ష పరోక్ష సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు సీఐలపై ఉన్నతాధికారులు విఆర్ కు పంపుతూ అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి ఉత్తర్వులు జారీ చేసి చేయడం తెలిసిందే. ఎంతో క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖ ప్రతిష్టను దిగజారే విధంగా ప్రవర్తించిన తీరుపై పోలీసు ఉన్నతాధికారులు కన్నెర్ర చేశారు. ఇందులో భాగంగానే రాప్తాడు శ్రీహర్ష తో పాటు అనంతపురం సీఐ రాజేంద్రనాథ్ కర్నూలు డిఐజి కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇది కాస్త పోలీస్ శాఖలో దడ పుట్టిస్తున్నాయి. తాజాగా శనివారం మరో ఆరుగురు పోలీసులపై ఉక్కు పాదం మోపారు. అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఓ ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, మరో ముగ్గురు కానిస్టేబుళ్లు, అలాగే ఇటుకులపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేసే మరో కానిస్టేబుల్‌ను విఆర్‌కు పంపుతూ >>2



డిజిటల్ సేవలకుగాను జాతీయ అవార్డు అందుకుంటున్న ఐటీవిభాగం చీఫ్ ఇంజనీరు వై. శ్రీనివాసరావు

ఆర్టీసీకి మరో ప్రతిష్టాత్మక అవార్డు

ఉత్తమ స్థాయిలో డిజిటల్ సేవలకు పురస్కారం

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీఎస్ఆర్టీసీ మరో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించింది. ప్రయాణికులకు ఉత్తమ సేవలతోపాటు మారుతున్న సాంకేతికతను సమర్థంగా అందిపుచ్చుకొని డిజిటల్ సేవల్లో ముందువరుసన కొనసాగుతున్నందుకు ఏపీఎస్ఆర్టీసీ ఈ అత్య >>2

26-4pg2exHMNWJQE.qxd:26-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1

శనివారం ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లీసా గిల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సిఎం చంద్రబాబు

జస్టిస్ లీసా గిల్‌కు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయ మూర్తిగా నియమితులైన జస్టిస్ లీసాగిల్‌కు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లీసా గిల్‌తో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపి, పుష్ప గుచ్ఛాన్ని, జ్ఞాపికను అందజేసారు.

హైకోర్టు కొత్త సిజెగా లీసా గిల్ ప్రమాణం

>> తలను జస్టిస్ లీసా గిల్ చేపట్టారు. ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన ఆమె విజయవాడలోని లోక్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులు హాజరయ్యారు.ఇక35 ఏళ్లకు పైగా సుదీర్ఘ అనుభవం: జస్టిస్ లీసా గిల్‌కు న్యాయవ్యవస్థలో 35 ఏళ్లకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. మాజీ న్యాయమూర్తి జస్టిస్ హర్‌ఫూల్ సింగ్ బ్రార్ కుమార్తెన జస్టిస్ లీసా గిల్ నవంబర్ 17, 1966న చండీగఢ్‌లో జన్మించారు. పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి బీఏ ఎల్ ఎల్‌బీ, ఎల్ ఎల్ ఎం పూర్తి చేశారు. 1990లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, పంజాబ్ హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 24 ఏళ్లపాటు సివిల్, క్రిమినల్, రెవెన్యూ విభాగాలకు సంబంధించిన కేసులు వాదించారు. ఆపై చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి సుదీర్ఘకాలం ప్రభుత్వ న్యాయవాదిగా, పలు బోర్డులు, కార్పొరేషన్లకు ప్రతినిధిగా పనిచేశారు. 2014 మార్చి 31న పంజాబ్ హరియాణా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాజమండ్రి జైలుకు ఎమ్మెల్సీ అనంతబాబు

>> నుంచి కాకినాడ జిజిహెచ్‌కు తరలించి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయనను నేరుగా మొబైల్ కోర్టులో హాజరుపర్చారు. ఇదిలావుండగా శుక్రవారం రాత్రంతా అనంత బాబును పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా పోలీస్ విచారణకు ఆయన ఏ మాత్రం సహకరిం చలేదని తెలుస్తోంది. పోలీసులు 30 ప్రశ్నలు సంధిస్తే.. కేవలం ఆరు ప్రశ్నలకు మాత్రమే అనంతబాబు జవాబు ఇచ్చారు. ఈ హత్య కేసులో సాక్షులకు నగదు ఇచ్చిన వాళ్లు ఎవరో తనకు తెలియదంటూ పోలీసులతో సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను నగదు ఇచ్చి లొంగదీసుకునేందుకు వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ప్రయత్నించారు. తన మాట వినకుంటే చంపేస్తామంటూ వారిని బెదిరించారు. ఈ విషయం బహిర్గతం కావడంతో.. కాకినాడలోని సర్వవరం పోలీసులు రంగంలోకి దిగారు. సదరు సాక్షులను పోలీసులు విచారించారు. అనంతబాబు బెదిరింపులు నిర్ధారణకుని అనంతబాబును అరెస్ట్ చేసేందుకు కాకినాడలోని నివాసానికి పోలీసులు వెళ్లారు. అప్పటికే ఆయన అక్కడి నుంచి తప్పించుకున్నారు. అయితే శుక్రవారం రాజమండ్రి జిల్లా కోర్టులో విచారణకు అనంత బాబు హాజరయ్యారు. దీంతో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేసి సర్వవరం పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కేసు లో విచారణ అనంతరం కాకినాడ మొబైల్ కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. అనంతరం పోలీసులు అనంతబాబును కస్టడీలోకి తీసుకొని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

>> జనాభాను సాధించలేమని అన్నారు. భారత ఫెర్టిలిటీ రేటు 1.9 శాతం ఉందని.. ఏపీలో అది 1.5శాతం మాత్రమే ఉందని.. అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తులో జనాభా ఉన్న దేశాలే అత్యంత సంపన్న దేశాలుగా మారుతాయని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకువచ్చి అమలు చేయాలని నిర్ణయించామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

సంస్కరణలతో మిగులు విద్యుత్ సాధించాం..

గతంలో విద్యుత్ సంస్కరణలను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసి మిగులు విద్యుత్ సాధించాం. రాష్ట్రంలో వినియోగదారులకు మేలు కలిగేలా నియంత్రణ కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశాం. సౌర, పునరుత్పాదక విద్యుత్‌కు పెద్ద ఎత్తున ప్రోత్సాహం కల్పించాం. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ, బ్యాటరీ, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ అమ్మోనియా లాంటి రంగాల్లో విద్యుత్ ఉత్పత్తి కావాలి. అప్పుడే ఇంధన రంగంలో భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. డీజిల్, పెట్రోలు, గ్యాస్ లాంటి ఇంధనాలతో పాటు విద్యుత్ ఉత్పత్తి అనేది కీలకం. తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేస్తేనే ప్రయోజనాలు ఉంటాయి. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన చేయాలని ప్రధాని లక్ష్యం విధిస్తే అందులో ఏపీ 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఇప్పటికే 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా ముందడుగు వేశాం. ప్రొజ్యూమర్ అనే విధానంలో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పాదన చేసి త్వరలోనే ఎగుమతులు సాధించగలుగుతాం. గతంలో సౌర విద్యుత్ ప్యానళ్ల కోసం చైనాపై ఆధారపడే వాళ్లం. ఇప్పుడు వాటిని దేశీయంగానే ఉత్పత్తి చేయగలుగుతున్నాం. గ్రీన్ అమ్మోనియా లాంటి వాటి ద్వారా ఈ ఇంధన లక్ష్యాలను చేరుకోగలుగుతాం. డేటా సెంటర్లకు కూడా పెద్ద ఎత్తున విద్యుత్ కావాలి. గూగుల్ సంస్థ విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. 28న మేం విశాఖలో గూగుల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.

ఫ్యూచర్ సిటీగా అమరావతి నిర్మాణం: "ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణం ద్వారా దేశానికి టెక్ క్యాపిటల్‌ను ఏర్పాటు చేయగలిగాం. రాష్ట్ర విభజన అనంతరం ఇప్పుడు అమరావతి రాజధాని నిర్మాణం ద్వారా నాకు మరో నగర నిర్మాణం చేసే అవకాశం దక్కింది. ఫ్యూచర్ సిటీగా గ్రీన్, బ్లూ సిటీ, నెట్ జీరో కాన్సెప్టుతో హైదరాబాద్ ప్లస్ నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. రెవెన్యూ వస్తేనే సంక్షేమం చేయగలం. అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా కీలకమైన అంశం. మన సమాజం కేవలం మిలియనీర్లు, బిలియనీర్ల కోసం మాత్రమే కాదు. సాధారణ ప్రజలది కూడా. అందుకే పీ4 పేరిట వారిని ఆదుకునేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపకల్పన చేశాం. సమాజంలో ప్రతీ ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందాలి. పది శాతం మంది ధనవంతులు మార్గదర్శులుగా మారిసమాజంలో 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని రూపొందించాం. ఎంబీకే 1020 అనే ఫార్ములాతో సమాజంలో అట్టడుగున ఉండిపోయిన వారిని సంపద ఆర్జించిన వారు ఆదుకోవటమే ఈ కార్యక్రమం."అని సీఎం వ్యాఖ్యానించారు.



సంక్షోభ నివారణపై అధ్యయనం చేస్తున్న ఏపీ మంత్రుల బృందం

సంక్షోభ నిర్వహణపై అధ్యయనం

సింగపూర్‌లో కొనసాగిన మంత్రుల బృందం పర్యటన

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:సంక్షోభ నిర్వహణ వ్యవస్థ గురించి మంత్రుల బృందం సింగపూర్‌లో అధ్యయనం చేస్తోందిఏపి మంత్రుల పర్యటన సింగపూర్‌లో ఐదోరోజు శనివారం కొన సాగుతోంది. విపత్తు వేళల్లో ప్రభుత్వం ఏవిధంగా పని చేస్తుందో.. ఎస్‌యూఎస్‌ఎస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రజ్వానా వివరించారు. సంక్షోభంలో నాయకత్వం, నైతిక నిర్ణయాల ప్రాధాన్యత, రాబోయే ప్రమాదాలను ముందే ఊహించి సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై చర్చించారు. మంత్రుల బృందంలో అచ్చెన్నాయుడు, బీసీ జనార్దనరెడ్డి, వంగలపూడి అనిత, సత్యకుమార్, తదితరులు ఉన్నారు.

శనివారం లోక్‌భవన్‌లో జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సిఎం చంద్రబాబు

గవర్నర్ నజీర్‌కు అస్వస్థత

లోక్‌భవన్‌లో పరామర్శించిన సిఎం చంద్రబాబు

విజయివాడ, ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ .అబ్దుల్ నజీర్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు.స్థానిక ఒక ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఆయన తిరిగి లోక్‌భవన్‌కు చేరుకున్నారు. స్వల్ప అస్వస్థత కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన గవర్నర్ ను సీఎం పరామర్శించారు. గవర్నర్ ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై కొద్దిసేపు గవర్నర్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. మరో 10 రోజుల్లో నిర్వహించనున్న మూడు రోజుల ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల గురించి సీఎం చంద్రబాబు జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు వివరించినట్లు సమాచారం. మహిళా బిల్లుపై విపక్షాలు వ్యతిరేకించిన విషయం ఈ మూడు రోజుల సమావేశాలు కీలక అజెండా ఉంటుందని జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు సీఎం వివరించినట్లు సమాచారం.

ఆర్టీసీకి మరో ప్రతిష్టాత్మక అవార్డు

>> స్నతమైన జాతీయ అవార్డును అందుకుంది. గతంలో 2025 సంవవత్సరానికి పీఎస్ ఈ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డుకు ఏపీఎస్ ఆర్టీసీ ఎంపికైంది. ప్రదానంగా సంస్థలోని యూనిఫైడ్ కమ్యూనికేషన్స్ విభాగంలో డిజిటల్ సేవల సామర్థ్యాన్ని పెంపొం దించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సమర్థంగా వినియోగించనందుకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.హైదరాబాద్‌లో నిర్వహించిన ఇండియా పీఎస్‌ఈ సమ్మిట్‌లో ఆర్టీసీ వీసీ ఎండీ బాలసుబ్రమణ్యం తరఫున ఐటీవిభాగం చీఫ్ ఇంజనీరు వై.శ్రీనివాసరావు ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డుపై ఆర్టీసీ వీసీఎండీ బాలసుబ్రమణ్యం హర్షం వ్యక్తంచేస్తూ ఇందుకు కృషి చేసిన అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బందిని అభినందించారు.గతంలో సైతం ఏపీఎస్ ఆర్టీసీకిఎన్నో పుర స్కారాలు వరించగా ఈ అవార్డుతో మరో కలికితురాయి ఆర్టీసీ ఖాతాలో చేరినట్లైంది.

తిరుపతిలో 'గ్రీన్ షాప్'

తిరుపతి,ఏప్రిల్25ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రయోగాత్మకంగా తొలిసారిగా తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయతి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఎక్స్ క్లూజివ్ గ్రీన్ షాప్ ప్రారంభమైంది. ఈ దుకాణాన్ని శనివారం మధ్యాహ్నం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,తిరుపతి డి.పి.ఒ సుశీల దేవి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలను జీరో వేస్ట్ పంచాయతీలుగా మార్చడానికి చేపడుతున్న చర్యలలో భాగంగా మరొక నూతన ప్రయోగాన్ని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ ఆదేశానుసారం ఈ గ్రీన్‌షాప్‌కు శ్రీకారం చుట్టారు. ఇదివరకే చెర్లోపల్లి గ్రామ పంచాయతీలో హరిత రాయబారుల ద్వారా చేపడుతున్న చెత్త సేకరణలో తడి చెత్తను, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్ట్ గా తయారుచేసి విక్రయిస్తున్న విషయం తెలిసిందే. అదేవిధంగా పొడి చెత్తను స్వచ్ఛ రథాల ద్వారా సేకరిస్తూ కుటుంబాలకు చెత్తకు బదులుగా నిత్యవసర వస్తువులను అందిస్తూ మొదలుపెట్టిన వినూత్న ప్రయోగం రాష్ట్రవ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగుతుంది. మేజర్ గ్రామపంచాయతీలలో రీసైక్లింగ్ కు అనుకూలమైన వ్యర్థాలను అందించి వాటి విలువకు సమానమైన వస్తువులను పొందుటకు ప్రయోగాత్మకంగా తీసుకొచ్చిన కొత్త విధానమే ఈ" గ్రీన్ షాప్". స్వచ్ఛ రథాల తరహాలో వారానికి ఒకటి రెండు రోజులు గ్రామంలో అందుబాటులో ఉండే విధంగా కాకుండా ఈ గ్రీన్ షాపులు ప్రతిరోజు పనిచేస్తాయి. వినియోగదారులు తమ కుటుంబాలలో వాడేసిన న్యూస్ పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్, ఇనుము, అల్యూమినియం మొదలగు వస్తువులు రీసైక్లింగ్కు అందించకుండా పడేయడంతో అవి వాతావరణ కాలుష్యాన్ని కలుగ చేయడమే కాకుండా కుటుంబానికి ఎటువంటి ఉపయోగం లేకుండా పోతున్నాయి. ఇవే వస్తువులు గ్రీన్ షాపుకి అందించడం ద్వారా ఆ తూకానికి సమానమైన ధరకు తగిన పప్పులు, నూనెలు, పుస్తకాలు, స్టీల్ సామాన్లు, సబ్బులు, షాంపులు వంటి నిత్యవసర వస్తువులను వస్త మార్పిడి విధానం ద్వారా పొందవచ్చును. తద్వారా గృహాల్లోని వ్యర్థాలు ఆదాయ వనరుగా మారుతుంది. ఈ నూతన గ్రీన్ షాప్ విధానం ద్వారా ఉపాధి కల్పనతో పాటు గృహాలలో ఉత్పన్నమయ్యే చెత్తను పూర్తి సాంకేతికంగా ప్రాసెసింగ్ చేయుటకు అలానే గ్రామాలను వ్యర్థాల రహిత గ్రామాలుగా మార్చడానికి ఎంతో తోడ్పాటున అందిస్తుందని ఎమ్మెల్యే పులివర్తి నాని గారు తెలిపారు. అదేవిధంగా చెర్లోపల్లి గ్రామపంచాయతీ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలు వాళ్లు కూడా ఈ గ్రీన్ షాపును వినియోగించవలసిందిగా కోరారు.

వడివడిగా 'పోలవరం'

>> కుమ్మరిలోవ గ్రామంలోని 472 కుటుంబాలకు 30.3 కోట్లు నష్టపరిహారం అందించామన్నారు.అత్యంత ప్రతిష్టాకరమైన, అలాగే ఉత్తరాంధ్ర ఉజ్వల భవిష్యత్తుకు మూలమైన పోలవరం ఎడమ కాలువ పనులు చేపట్టు నిమిత్తం రూ.1460 కోట్లు కేటాయించిన ఘనత తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వానిదే నన్నారు. అన్నవరం సమీపంలోని ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల దగ్గర హైవే క్రాసింగ్ వంతెనల నిర్మాణ పనులను పర్యవేక్షి ంచారు. నేషనల్ హైవేల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పనులు ఆలస్యం చేస్తే, ఉపేక్షి ంచేది లేదని అధికారులు, ఏజెన్సీ లను మరో మారు హెచ్చరిం చారు.ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలక మైనవిగా స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర కు గోదావరి జలాలు తరలించడానికి, పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారం కనుక ఫస్ట్ పేజ్ పూర్తి చేయడం ఎంతో కీలకమని అధికార యంత్రాంగానికి తెలియచెప్పారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు సైతం నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తా మన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజలపై జగన్ కక్ష కట్టిన వైనాన్ని ఎండగట్టారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుండి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు జగన్ నాడు గండికొట్టాడన్నారు. పోలవరం ఎడమ కాలువ పూర్తి చేయడం ద్వారా కాలువ మొదటి నుంచి తుని వరకు ఉన్న 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండి, 28,557 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పిఠాపురం అప్ టేక్ స్లూయిజ్ నిర్మాణం పూర్తయి 67674 ఎకరాల, ఏలేరు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని మంత్రి చెప్పారు. అలాగే ఎడమ ప్రధాన కాలువ ప్రవహించే మార్గమధ్యంలో ఉన్న 143 గ్రామాలకు చెందిన 5.23 లక్షల మంది జనాభాకు తాగు నీరు సౌకర్యం కలుగుతుందన్నారు. పాయకరావుపేటకి ఎగువన ఉన్న 98 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండటం ద్వారా 48,368 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని రామానాయుడు వివరించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వసలహాదారు యం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ, ఛీఫ్ ఇంజనీరు కె.నర్శింహ మూర్తి, ఎల్ఎండి, ఎస్ఈ ఏసుబాబు, తుని ఈఈ గోవింద్, జగ్గంపేట ఈఈ శ్రీనివాసు పాల్గొన్నారు.

13 ప్రత్యేక కోర్టులు

>> దృష్టి పెట్టిందన్నారు. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ మా లక్ష్యం అన్నారు. ఆ దిశగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి కొన్ని ముఠాలు మాదకద్రవ్యాల క్రయ విక్రయాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నాయి, వారిని అదుపులోకి తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. డ్రగ్స్ వినియోగం, సరఫరాపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలి. ఈగల్ సంస్థ ఏడాదిన్నర కాలంలో గంజాయి, డ్రగ్స్ నిరోధించడంలో మంచి పనితీరు కనపరిచిందని ప్రశంసిం చారు.డ్రగ్స్ పరీక్షలకు 10వేల కిట్లు: రాష్ట్రంలో వేల ఎకరాల్లో ఉండే గంజాయి సాగును ప్రస్తుతం జీరో స్థాయికి తెచ్చారని గుర్తు చేశారు.

ఎన్డీపీఎస్ యాక్టు అమలులో రాష్ట్రం ముందు వరుసలో ఉం దన్నారు. గంజాయి వినియోగదారులపై ప్రస్తు తం దృష్టి పెడుతున్నామని, విజయవాడలో డ్రగ్స్ టెస్టింగ్ కిట్స్ ద్వారా అనుమానితులకు పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర మంతటా డ్రగ్స్ పరీక్షలు చేయనున్నామని 10వేల కిట్లను తెప్పిస్తున్నామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ నిరోధానికి సాంకేతికను పకడ్బందీగా అమలు చేస్తున్నామని డీజీపీ చెప్పారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ ఫ్రీ సొసైటీగా మార్చడమే తమ లక్ష్ యమని డీజీపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈగిల్ ఐజి ఆకే రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ కార్యకలాపాలను విస్తరించినట్లు తెలిపారు. 28 జిల్లాల్లో ఈగల్ సెల్స్ ఏర్పాటు పూర్తయ్యాయని, మూడు ప్రాంతాల్లో ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లు పనిచేస్తున్నాయని చెప్పారు.గంజాయి నిర్మూలనకు 'ఆపరేషన్ చైతన్యం' చేపట్టగా, డ్రోన్స్, శాటిలైట్స్‌తో పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. ఒడిశాలోని గంజాయి సాగు రాష్ట్రాలపై నిఘా పెట్టి అక్కడి ఏజెన్సీలతో సమన్వయం కొనసాగిస్తున్నామని తెలిపారు. 21 రైళ్లపై ప్రత్యేక మానిటరింగ్ నిర్వహిస్తూ, జీఆర్పీ, ఆర్పీఎఫ్, డాగ్ స్క్వాడ్‌లతో సంయుక్త కార్యాచరణ చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థులను డ్రగ్స్ నుంచి దూరంగా ఉంచేందుకు ఆపరేషన్ "సేఫ్ క్యాంపస్ జోన్"ను ప్రారంభించినట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల మంది విద్యార్థులకు రక్షణ కవచంగా ఈ కార్యక్రమం పనిచేస్తుందని పేర్కొన్నారు."వజ్ర ప్రహర్"తో 849 హాట్‌స్పాట్స్ గుర్తించగా, "ఆపరేషన్ గరుడ్"తో డ్రగ్స్ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓపియాడ్ దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుం టున్నామని ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ స్థాయిల ఉన్నత పోలీ సు అధికారులు ఆర్.జయలక్ష్ మ్మ,బి.రాజ కుమారి, బి. సత్య ఏసుబాబు, ఆర్.యన్. అమ్మిరెడ్డి, జి. కృష్ణకాంత్, బి.కృష్ణారావు. ప్రకాష్, ,కే.శ్రీనివాస్, కేయమ్ మహేశ్వర రాజు, కే.నగేష్ బాబు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉడుకుతున్న రాష్ట్రం

>> ఉష్ణోగ్రతలు రికార్డైం దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపిలాంటివి ధరించాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలన్నారు. అదేవిధంగా కళ్ళ రక్షణ కోసం నాణ్యమైన సన్ గ్లాసెస్ ఉపయోగించాలన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదన్నారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో 23 మండలాల్లో ఆదివారం (2604 26) వడగాల్పులు వీచే అవకాశం ఉందనిరాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు వడగాలులు, ఎండ తీవ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం వడగాల్పులు 23 మండలాల్లో వీచే అవకాశం ఉందన్నారు.విజయనగరం జిల్లా:లో బాడంగి, బొబ్బిలి, దత్తిరాజేరు, మెంటాడ, రామభద్రాపురం, వంగర మండలాలు.పార్వతీపురంమన్యం జిల్లా:.. బలిజిపేట, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పాలిపెంట, పార్వతీపురం, సాలూరు, సీతానగరం, వీరఘట్టం మండలాలు,అల్లూరి జిల్లా జికే వీధి మండలం పోలవరం జిల్లాలో చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, గుర్తేడు మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని వెల్లడించారు.

ఇరాన్‌తో చర్చలకోసం పాక్‌కు వెళ్లొద్దని చెప్పా: ట్రంప్

వాషింగ్టన్, ఏప్రిల్ 25: ఇరాన్‌తో చర్చలకోసమని పాకిస్తాన్‌కు వెళ్లబోయే అమెరికా ప్రతినిధిబృందానికి ఆదేశం వెళ్లవద్దని ట్రంప్ ఆదేశించారు. ఫలితంలేని చర్చలకోసం అంతదూరం ఎందుకని తానే వద్దన్నట్లు ట్రంప్ ప్రకటించారు. అమెరికాతో నేరుగా చర్చలు ఉండవని చెప్పిన ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ ఆరాగ్చీ బృందం పాకిస్తాన్‌నేతలతో సమావేశం అయి తమ డిమాండ్ల జాబితాను అందచేసి తిరిగి వెళ్లిపోయింది. దీనితో ట్రంప్ ఆగ్రహానికి లోనయ్యారు. అలాగే వైట్‌హౌస్‌నుంచి ఈవ్ విట్కాఫ్, జారెడ్‌కుష్ణర్‌లు కూడా శాంతిచర్చలకోసం ఇస్లామాబాద్‌కు బయలుదేరేందుకు సిద్ధం అయ్యారు. ఉపాధ్యక్షుడు జెడివాన్స్ మాత్రం చర్చలను వైట్‌హౌస్‌నుంచి పర్యవేక్షిస్తారు. ఫలితంలేని చర్చలకోసం ఎందుకని చెప్పానని, అయితే ఇరాన్ తమను ఎప్పుడయినా సంప్రదించవచ్చని అన్నారు. అమెరికా ట్రంప్ వ్యాఖ్యలతో ఇస్లామాబాద్‌లోజరగాల్సిన రెండో విడత చర్చలకు బ్రేక్‌పడింది. ఈ భేటీపై పాక్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్ స్పందిస్తూ ప్రస్తుత పరిస్థితులతోపాటు మరికొన్ని ఇతర అంశాలపైనా సమగ్ర చర్చలు జరిపామని అన్నారు. అమెరికా చర్చల విషయం మాత్రం స్పష్టం చేయలేదు.

మరో ఆరుగురు పోలీసులు ఔట్

>> ఉత్తర్వులు జారీచేశారు. దీంతో ఖాకి వర్గాల్లో రైళ్ల పరిగెత్తుతున్నాయి. ఇలా ఈ హనీ ట్రాప్ కేసు రోజుకో మలుపు తిరగడంతో పోలీసు ఉన్నతాధికారులు రేపు ఎవరిపై చర్యలు తీసుకుంటారోనని ముఠా సభ్యులతో చేతులు కలిపిన పోలీసులు భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనంతపురం జిల్లాలో ఒకేసారి 8 మంది పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవడం హాట్ టాపిక్ గా మారింది. జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా హనీ ట్రాప్ కేసు విషయాలు చర్చకు దారితీస్తున్నాయి. ఈ వలపు వల కేసులో ఇప్పటికే హాని ముఠాలో ఐదు మందిని అరెస్టు చేయడం జరిగింది. ఇందులో ప్రధాన సూత్రధారి పాత్ర పోషించిన అనంత కుమారికి ఆలయ కమిటీ నుండి శాశ్వతంగా తొలగించడం మరింతగా చర్చానీయంశం అయింది. అనంతపురం మొదటి రోడ్డు లో ఉన్న శ్రీ కాశీవిశ్వేశ్వర ఆలయంలో గత ఏడాది నిర్వహించిన ఆలయ కమిటీలో బిజెపిపార్టీకి చెందిన అనంత కుమారిని నియమించారు. అయితే గత కొంతకాలంగా జిల్లాలో మార్మోగుతున్న హానీ ట్రాప్ విషయం గురించి తెలుసుకున్న దేవాలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, పాలకమండలి సభ్యులు ఆమెను పాలకమం డలి కమిటీ సభ్యురాలుగా ఉండకుండా తొలగించారు. ఈమెరకు వారు శనివారం సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని ద్రువీకరించారు. ఇకపోతే హాని ట్రాప్ ముసుగులో నిందితుడుగా ఉన్న అనంతపురం టిడిపి నాయకుడు దబ్బుర రాజేష్ నాయుడుపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడంతో టిడిపి అధిష్టానం ఉద్వాసన పలికింది. టిడిపి నుండి దుబ్బుర రమేష్ నాయుడు ను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడంపై చర్చకు దారి తీసింది. తమ పార్టీ పరువును దిగజార్చి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొన్న రాజేష్ పై టిడిపి వాటినుండి తొలగించేసింది. వలపు వలలో ఇరుక్కున్న మరో 62 ఏళ్ళ బాధితుడు ధైర్యంతో శనివారం ముందడుగు

26-4Pg3exHMNWJQE.qxd:26-4Pg3exHMNWJQE.qxd 1/1/02 5:54 AM Page 1

హెల్మెట్ భారం కాదు - బాధ్యత

- అభయ గ్రామాలకు ప్రత్యేక సహాయం అందిస్తాం - కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

- జిల్లాలో తొలిసారిగా హెల్మెట్ బ్యాంకులు - ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : హెల్మెట్ ధరించడం భారం కాదు, ప్రతి వాహనదారుడి బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి బయట పడాలంటే హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 'అభయం' పేరిట హెల్మెట్ ధారణపై అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించి, స్వయంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ అవగాహన కల్పించారు.ఈ ర్యాలీ రామలక్ష్మణ కూడలి నుండి సూర్యమహల్ జంక్షన్ మీదుగా అరసవెల్లి జంక్షన్ వరకు కొనసాగింది. అనంతరం 'అభయం - హెల్మెట్ బ్యాంక్'ను ప్రారంభించి, పోస్టర్, అభయం యాప్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి హెల్మెట్ ఒక రక్షణ కవచంలా పని చేస్తుందని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో అధిక శాతం ద్విచక్ర వాహనదారులేనని పేర్కొన్నారు. లక్షల రూపాయల విలువైన వాహనాలు కొనుగోలు చేసే వారు తక్కువ ధరలో లభించే హెల్మెట్ కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చూపకూడదని తెలిపారు. హెల్మెట్ ధరించడం అలవాటుగా చేసుకొని, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, శ్రీకాకుళం నగరాన్ని సురక్షిత నగరంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయికి విస్తరించి అవగాహన పెంపొందిస్తామని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించే గ్రామాలను 'అభయ గ్రామాలు'గా గుర్తించి, ఆయా గ్రామాలకు ప్రత్యేక సహాయం అందిస్తామని తెలిపారు.వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే అతివేగం, ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారిలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. తలకు గాయాలు తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తాయని, హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని అన్నారు. శ్రీకాకుళంలో సుమారు రెండు లక్షల వాహనాలు ఉన్నప్పటికీ, వాటిలో సుమారు 5 శాతం మంది హెల్మెట్‌ను వినియోగించడం గుర్తించామని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా చేయాలనే ఉద్దేశంతో హెల్మెట్ బ్యాంక్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.హెల్మెట్ బ్యాంక్ ద్వారా హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి తాత్కాలికంగా హెల్మెట్ అందజేసి, వారి వివరాలు నమోదు చేసి, వారు స్వయంగా హెల్మెట్ కొనుగోలు చేసిన తరువాత నిర్దిష్ట కాలంలో తిరిగి అందజేయించే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

తెలుగుభాషను కాపాడుకుందాం

ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: కన్నతల్లి లాంటి తెలుగుభాషను కాపాడుకుందామని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులోని సాయినగర్‌లో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ పరభాషా వ్యామోహంలో తెలుగు భాషను మరువవద్దని పూర్వవైభవం తీసుకు రావడానికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అన్ని ప్రాంతాల్లోనూ ప్రాంతీయ గ్రంథాలయాలను బలోపేతం చేసుకోవాలని తెలుగుభాషా పరిరక్షణను ఈ తరం యువత కొనసాగించాలని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ సభకు అధ్యక్షత వహించిన అవనిగడ్డ ఎమ్మెల్యే తెలుగుభాషా సంఘం పూర్వ అధ్యక్షుడు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ మాతృభాష మనుడగకు ప్రభుత్వ సహకారం, ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ప్రపంచం గర్వించే రచనలు తెలుగులో ఎన్నో వచ్చాయని తెలుగుబాషా సాహిత్యాలతో పాటు అనువాద సాహిత్యం కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని ప్రాంతాల గ్రంథాలయాలను బలోపేతం చేసుకోవాలని తెలుగుబాషా పరిరక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ రచయిత డా.జి.వి.పూర్ణచంద్ తెలుగు సాహిత్య వికాసానికి తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసినాథం నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వమంచి వికాసానికి మంచి పుస్తకాలు ఉపయోగపడతాయని అందుకే నీతి పుస్తకాలు లక్షలాది సంఖ్యలో ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.

పంచాయతీల్లోనూ 5శాతం ఆస్తి పన్ను రాయితీ..

- మే 1 నుంచి 31లోపు 2026- 27 ఆర్థిక సంవత్సరం పన్ను చెల్లించే వారికి ఈ అవకాశం

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి: పంచాయతీల్లోనూ 5 శాతం ఆస్తి పన్ను రాయితీని ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పుర, నగరపాలక సంస్థల తరహాలో పంచాయతీల్లోనూ 5శాతం ఆస్తి పన్ను రాయితీ మొదటిసారి ప్రకటించారు. మే 1 నుంచి 31లోపు 2026- 27 ఆర్థిక సంవత్సరం పన్ను చెల్లించేవారికి రాయితీ ఇవ్వనున్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం శుక్రవారం ఈ ప్రకటన చేసింది. మే 1 నుంచి స్వర్ణ పంచాయతీ పోర్టల్లో ఆస్తి పన్ను చెల్లించొచ్చు. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ విజ్ఞప్తి చేశారు.

గంజాయి చోరీకి పాల్పడిన కానిస్టేబుల్ రాంబాబు 'డిస్మిస్'

- విజయనగరం ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విజయనగరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తూ, పోలీసు స్టేషన్‌లో సీజ్ చేసిన గంజాయిలో దాదాపు 20 కిలోలను 2022 సంవత్సరంలో చోరీకి పాల్పడిన ఘటనలో శాఖాపరమైన విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో విధుల నుండి 'డిస్మిస్' చేస్తూ జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ ఏప్రిల్ 25న ఉత్తర్వులను జారీ చేసారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ పోలీసు విధులు క్రమశిక్షణ, అంకితభావంతో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అటువంటి విధులను నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శించినా, అసాంఘిక శక్తులతో ఏకమై నేరాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. కావున, పోలీసు సిబ్బంది, అధికారులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, నిర్వర్తించాల్సిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. వివిధ కేసుల్లో సీజ్ చేసి, ఎస్.కోట పోలీసు స్టేషనులో భద్రపర్చిన గంజాయిలో దాదాపు 20కిలోల గంజాయిని అదే పోలీసు స్టేషనులో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బి.రాంబాబు 2022సంవత్సరంలో చోరీ చేయడంతో బి.రాంబాబును విధుల నుండి తాత్కాలికంగా తొలగించారన్నారు. అనంతరం, ఉన్నతాధికారులు ఈ సంఘటనమై శాఖాపరమైన విచారణకు ఆదేశించగా, విచారణలో నేరారోపణలు రుజువు అయ్యాయన్నారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన వ్యక్తులే చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడడం సహించరాని తీవ్రమైన నేరంగా పరిగణించిన జిల్లా ఎస్పీ కానిస్టేబులు బి.రాంబాబును పోలీసు విధుల నుండి ఖిడిస్మిస్ఖి చేసినట్లుగా తెలిపారు. కానిస్టేబులు బి.రాంబాబుపై ఎస్.కోట, ఎల్.కోట పోలీసు స్టేషనుల్లో గంజాయి చోరీలకు పాల్పడినట్లుగా క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యాయన్నారు. ఈ కేసులు ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణలో ఉన్నాయని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.గంజాయి, ఇతర క్రిమినల్ కేసుల్లో నిందితుడై, గతంలో డిస్మిస్ కాబడిన మరో ఎపిఎస్పీ కానిస్టేబులు శివప్రసాద్, మరో కానిస్టేబులు సతీష్‌తో కలిసి బి.రాంబాబు కుమ్మక్కై గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతూ ఇటీవల విశాఖ పట్నం సిటీ పోలీసులకు పట్టుబడి, ప్రస్తుతం ముగ్గురు జైలులో రిమాండు ఖైదీలుగా ఉన్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. కానిస్టేబులు సతీష్ పై కూడా శాఖాపరమైన విచారణకు ఆదేశించామన్నారు. విచారణలో సతీష్ పై నేరారోపణలు రుజువైతే అతనిపై కూడా కఠినమైన క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఇటువంటి నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులను ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

మొక్కజొన్న రైతులకు లోటు భర్తీ నిధి రూ.3 వేల కోట్లు చెల్లించాలి : పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

విజయవాడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో మొక్కజొన్న ధరలో ఏర్పడిన లోటు భర్తీ చేసేందుకు ప్రభుత్వం తక్షణమే రూ.3 వేల కోట్లు చెల్లించాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. ధరలో ఏర్పడిన లోటు చెల్లిస్తామని ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టు కోవాలని ఆమె డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర లేక ఎకరాకు రైతులు రూ.25 వేల వరకు నష్టపోతున్నట్లు షర్మిల తెలిపారు.ఈ మేరకు షర్మిల ఒక ప్రకటన విడుదల చేసారు.ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి చాలా ఆశాజనకంగా ఉంది. 4.83 లక్షల హెక్టార్లలో 37.61 లక్షల మెట్రిక్ టన్నుల పంట చేతికొచ్చింది. మద్దతు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉంటే మార్కెట్‌లో రూ.1500 ధర పెట్టడం ఎంతవరకు న్యాయం? క్వింటాలుకు రూ.900 వరకు రైతులు నష్టపోతుంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా? లేనట్లా? ఇదేనా కూటమి ప్రభుత్వ రైతు సంక్షేమం? ధరలో లోటు మొత్తాన్ని చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఎక్కడ? మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ఆచరణేది? అని షర్మిల ప్రశ్నించారు. రాష్ట్రంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్న మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య లేఖ రాశారు. మొక్కజొన్న రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారు. పంట సాగుకు ఎకరానికి రూ.40 వేల వరకు ఖర్చవుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు మార్కెట్‌లో క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర లభించడం లేదు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో బహిరంగ మార్కెట్‌లో దళారులు క్వింటాలు రూ.1400 నుంచి రూ.1800 వరకు మాత్రమే కొంటున్నారని వ్యాఖ్యానించారు.

వినూత్న పరిశోధనకు జాతీయ స్థాయిలో గుర్తింపు

అన్నమాచార్య విశ్వవిద్యాలయానికి ఎంఎస్ఎంఇ 14 లక్షల గ్రాంట్

గ్రాంట్ మంజూరు పత్రాన్ని చూపుతున్న వైస్ ఛాన్సలర్ సాయిబాబా రెడ్డి

రాజంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త ఎంఎస్ఎంఈ ఐడియా హాకథాన్ 5.0 కింద కడప జిల్లా రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి 14 లక్షల గ్రాంట్ మంజూరు అయింది. అన్నమాచార్య విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. వెంకటేష్ అభివృద్ధి చేసిన వినూత్న పరిశోధనకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది."స్పెషల్‌షేప్డ్ ఎన్‌డీఎఫ్‌ఈబీ మాగ్నెట్‌ల తయారీ కోసం డైరెక్ట్ ఇంక్ రైటింగ్ 3డీ ప్రింటర్ రూపకల్పన, అభివృద్ధి" అనే ప్రాజెక్ట్ ప్రతిష్టాత్మక ఎంఎస్ఎంఈ ఐడియా హాకథాన్ 5.0కు ఎంపికైంది. ఈ ప్రాజెక్ట్‌కు మద్దతుగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ) 14 లక్షల గ్రాంట్‌ను మంజూరు చేసింది.ఈ ప్రతిపాదిత వ్యవస్థ డైరెక్ట్ ఇంక్ రైటింగ్ సాంకేతికతను ఉపయోగించి ఆధునిక 3డీ ప్రింటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. దీని ద్వారా డిజిటల్ డిజైన్‌ల ఆధారంగా నేరుగా సంక్లిష్ట ఆకారపు మాగ్నెట్‌లను తయారు చేయడం సాధ్యమవుతుంది. ఇంజెక్షన్ మోల్డింగ్, కంప్రెషన్ మోల్డింగ్ వంటి సాంప్రదాయ తయారీ పద్ధతులతో పోలిస్తే, ఈ సాంకేతికత ఖరీదైన మోల్డ్‌ల అవసరాన్ని తొలగిస్తుంది. తద్వారా మెరుగైన డిజైన్ స్వేచ్ఛ, తక్కువ ఉత్పత్తి వ్యయం, కనిష్ట పదార్థ వ్యర్థం వంటి ప్రయోజనాలు లభిస్తాయి.ఈ ఆవిష్కరణ ప్రధానంగా గది ఉష్ణోగ్రత వద్ద వేగంగా క్యూర్ అయ్యే హైసాలిడ్ కంటెంట్ మాగ్నెటిక్ స్లర్రీ అభివృద్ధిపై కేంద్రీకృతమై ఉంది. దీని వల్ల తయారు చేసిన మాగ్నెట్‌లు సాంప్రదాయ ఎన్‌డీఎఫ్‌ఈబీ పదార్థాలతో సమానమైన బలమైన అయస్కాంత, యాంత్రిక లక్షణాలను ప్రదర్శిస్తాయి. సంక్లిష్ట మాగ్నెట్ జ్యామితులను సమర్థవంతంగా తయారు చేయగల ఈ సాంకేతికత డిజైన్ స్వేచ్ఛను పెంపొందించడంతో పాటు, పదార్థ వినియోగాన్ని మెరుగుపరచి, భారతదేశంలో స్మార్ట్ తయారీ రంగ అభివృద్ధికి దోహదపడుతుంది.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ యాజమాన్యం, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఇ. సాయి బాబా రెడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి. సురేష్ బాబు, ఐఐసీ డీన్ డాక్టర్ ఎన్.శివరామి రెడ్డి, వి.వెంకటేష్ విశిష్ట సాధనపై హర్షం వ్యక్తం చేశారు.

చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం వద్ద లారీ బోల్తా

తిరుపతి,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి: చిత్తూరుజిల్లాలో శనివారం సాయంత్రం ఓ ప్రమాదం జరిగింది. చిత్తూరు- పుత్తూరు రహదారిలోని ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్టవద్ద ఈ సంఘటన లో లారీ బోల్తాపడింది. మొలకలచెరువు నుండి ఎస్ఆర్ పురం మండలంలోని మెదవాడ కోళ్ల ఫారం కు మొక్కజొన్నల లోడ్ తో వస్తూ లారీ టైరు పేలడంతో అదుపుతప్పి రోడ్డుపక్కన బోల్తా పడింది. స్వల్ప గాయాలతో డ్రైవర్ ,క్లీనర్ బయటపడ్డారు.క్షతగాత్రులను ఎస్ఆర్‌పురం ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రథమ చికిత్స నిమిత్తం తరలించారు.

6 రాష్ట్రాల్లో 38 కొత్త క్యాంపస్‌లతో దేశవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థల భారీ విస్తరణ

హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 25: 6 రాష్ట్రాల్లో 38 కొత్త క్యాంపస్‌లతో దేశవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలు భారీ విస్తరణకు ప్లాన్ చేసింది. ప్రముఖ విద్యాసంస్థ నారాయణ విద్యాసంస్థలు తమ 47 ఏళ్ల విద్యా ప్రస్థానంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నాయి. 2026-27 విద్యా సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 38 కొత్త క్యాంపస్‌లను ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. నాణ్యమైన విద్యను విద్యార్థులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ భారీ విస్తరణ చేపట్టినట్లు సంస్థ వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 15 కొత్త క్యాంపస్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 11 పాఠశాలలు, 4 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, గుంటూరు నగరాల్లో ఇవి ప్రారంభం కానున్నాయి. దీంతో ఏపీలో నారాయణ క్యాంపస్‌ల మొత్తం సంఖ్య 407కు చేరుకుంది. తెలంగాణలో 10 కొత్త క్యాంపస్‌లను వాటిల్లో 5 పాఠశాలలు, 5 జూనియర్ కళాశాలలు ప్రారంభిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్, సంగారెడ్డిలలో వీటినిఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం క్యాంపస్ల సంఖ్య 244కు చేరింది.మహారాష్ట్ర రాష్ట్రంలో ముంబై రీజియన్‌తోపాటు ధారాశిస్లో కలిపి 5 కొత్త క్యాంపస్లను (2 పాఠశాలలు, 3 కోచింగ్ సెంటర్లు) ఏర్పాటు చేశారు.గుజరాత్ రాష్ట్రంలో రాజకోట్, సూరత్, వడోదరలలో 3 కొత్త పాఠశాలలను ప్రారంభించడంతో అక్కడ మొత్తం క్యాంపస్ల సంఖ్య 3కి చేరింది. తమిళనాడు రాష్ట్రంలో ఈరోడ్, మధురై, చెన్నైలలో 3 కొత్త పాఠశాలలను ప్రారంభించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇండోర్, గుణలలో 2 కొత్త పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఈ విస్తరణలో 26 పాఠశాలలు, 9 జూనియర్ కళాశాలలు 3 కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. దీంతో భారతదేశవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థల మొత్తం క్యాంపస్ల సంఖ్య 952కు చేరుకుంది. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల ప్రెసిడెంట్ పునీత్ కొత్తప ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి జిల్లాలో ఒక నారాయణ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని నారాయణ భావిస్తోందన్నారు. నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికి చేరువ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కొత్త క్యాంపస్ ఆ లక్ష్యానికి ఒక అడుగు దగ్గరగా తీసుకెళ్తుందన్నారు. విద్యార్థుల కలలను నిజం చేయడమే నారాయణ లక్ష్యమని పేర్కొన్నారు. అధునాతన డిజిటల్ లెర్నింగ్, పర్సనలైజ్డ్ మెంటరింగ్, సంపూర్ణ వికాసంతో కూడిన విద్యా విధానాన్ని అందించేందుకు నారాయణ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అందుకే ప్రతి ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను చేరువ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల కలలను సాకారం చేయడమే నారాయణ విద్యాసంస్థల ధ్యేయమని పేర్కొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తూ వైసిపి విషప్రచారం : మంత్రి నారా లోకేష్

విజయవాడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఇటీవల తిరుపతి జిల్లాలో జరిగిన టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా ఓ లబ్ధిదారులకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని వక్రీకరిస్తూ వైసిపీ నేతల అసత్య ప్రచారం చేస్తున్నారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ దుయ్యబట్టారు. దీనిపై ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ ద్వారా వివరణ ఇచ్చినా వైసిపి బుద్ధి మారలేదని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. అంబిక అనే లబ్ధిదారు కష్టసుఖాలు తెలుసుకున్న చంద్రబాబు ఆమె భర్త ఆటో డ్రైవర్ కావడంతో ఆటో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలిచ్చారు. సీఎం ఆ లబ్ధిదారు ఇంట్లోంచి బయటకొచ్చాక మరో మహిళ తన కుమారుడికి ఉద్యోగం ఇప్పించాల్సిందిగా కోరారు. అంబికతో సీఎం మాట్లాడిన వ్యాఖ్యల్ని రెండో మహిళతో అన్నట్టు వైసిపి నాయకులు ఎడిటింగ్ చేసి చదువుకున్న వ్యక్తికి ఆటో కొనిపెడతారట అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలా చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం అని లోకేశ్ పేర్కొన్నారు.

తిరుమల సమాచారం

టిటిడి ట్రస్టులకు రూ.30 లక్షల విరాళం

తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఇతోధికంగా సేవలందించేందుకు పలు రకాల ట్రస్ట్‌లు, పథకాలు నిర్వహిస్తోంది. వీటికి దాతలు తమ వంతుగా విరాళాలందిస్తున్నారు. శనివారం ఉదయం టిటిడి శ్రీ వేంక టేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు 10 లక్షలు రూపాయలు, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు 10 లక్షలు, శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాల ట్రస్ట్ కు .10 లక్షలు రూపాయలు మొత్తం 30లక్షలు రూపాయలు అమెరికాలోని టెక్సాస్‌లో నివాసముంటున్న ఐటి సంస్థ యజమాని ససపు శ్రీనివాస్ విరాళాలను అందించారు.డిడిలను టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్రకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన చీఫ్ ఇంజనీర్ డి. శ్రీనివాస్ రావు, రైల్వే అధికారి సురేష్ కుమార్ ఉన్నారు.

అతి తక్కువ ప్రీమియంతో ఎస్‌బిఐ బీమా

తిరుమల,ఏప్రిల్ 25ప్రభాత వార్తప్రతినిధి: తిరుమలలోని ఆర్టీసి ఉద్యోగులకు అతి తక్కువ ప్రీమియంతో ఎస్‌బిఐ బీమా పథకం గురించి అవగాహన కల్పించారు. శనివారం తిరుమల ఆర్టీసి డిపోలో ఎస్‌బిఐ హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు క్యాంపు నిర్వహించారు. కార్పొరేట్ శాలరీ ప్యాకేజీ కింద ఉన్న ఉద్యోగులందరికీ ప్రత్యేక ఆఫర్ కింద ఆరోగ్యబీమాఅతి తక్కువ ప్రీమియం కు 55 లక్షల రూపాయలు వరకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ ,ఎస్‌బిఐ తిరుమల బ్రాంచ్ మేనేజర్, తిరుమల డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్లు , 70 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్వీ బాలమందిరంలో ప్రవేశాలకు ఆహ్వానం

- మే 16 దరఖాస్తులకు చివరి తేదీ

తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుపబడుతున్న అనాథ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న శ్రీ వేంకటేశ్వర (ఎస్వీ) బాలమందిరంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులను టిటిడి ఆహ్వానిస్తోంది.దరఖాస్తుదారులు హిందూ మతానికి చెందినవారై ఉండాలి. ఏప్రిల్ 27కిఐదు సంవత్సరాలు నిండిన, 10 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలి. ఆసక్తి గల వాళ్ళు తిరుపతిలోని ఎస్వీ బాలమందిరంలో లభించే దరఖాస్తు పత్రాలను ,తెల్లకాగితంపై తమ వివరాలు రాసి సమర్పించవచ్చని టిటిడితెలిపింది. దరఖాస్తుతో పాటు తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రాలు, సంరక్షకుల/తల్లిదండ్రుల ఆదాయ ధృవీకరణ ప్రతులను, బాలబాలికలు జనన , కుల ధృవీకరణ పత్రం అందజేయాల్సి ఉంటుంది. దరఖాస్తులను సహాయ కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వర బాలమందిరం, టి.టి.డి, భవానీనగర్, తిరుపతి - 517501 చిరునామాకుదరఖాస్తులను స్వయంగా , పోస్టు ద్వారా పంపవచ్చు.మరిన్ని వివరాలకు 0877 -2264613 నంబర్‌లో సంప్రదించవచ్చు.

రేపు తిరుమలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

- జిల్లా యంత్రాంగం భద్రతలో నిమగ్నం

తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి: భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ రెండు రోజుల తిరుమల,తిరుపతి పర్యటనకు సోమవారం విచ్చేస్తున్నారు. పూర్తిస్థాయిలో అధికారిక పర్యటన కావడంతో తిరుపతి జిల్లా యంత్రంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలపై నిమగ్నమైంది. శనివారం సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) జి. నరసింహులు ,అదనపు ఎస్పీలు రవిమనోహరాచారి, శ్రీనివాసులు, డిఎస్పీలు, సిఐలు,జిల్లా రెవెన్యూ యంత్రాంగం, టిటిడి అధికారులు ఏర్పాట్లపై పర్యవేక్షిస్తున్నారు. సోమ,మంగళవారాలు రెండురోజులు తిరుపతి,తిరుమల పర్యటన నేపథ్య

26-4pg4.qxd:26-4pg4.qxd 1/1/02 5:56 AM Page 1

అడవుల సంరక్షణతో పాటు వన్యప్రాణి సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అడవుల నరికివేత ఒకవైపు జరుగుతుంటే అడవుల్లో ఉండే వన్య ప్రాణాలను వేటగాళ్లు విపరీతంగా వేటాడుతున్నారు. దాంతో అడవుల్లో జింకలు, దుప్పులు,అడవి పందులు ఇతర జంతువుల సంఖ్యతగ్గిపోయి కోతుల సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. అడవుల రక్షణతో పాటు అడవుల్లో ఉండే ప్రతి చిన్నజీవి సంరక్షణకు సంబంధితశాఖతో పాటు ప్రజల్లో కూడా మార్పువచ్చేలా చర్యలు ఉండాలి.ఎవరికివాళ్ళి మనకెందుకులే అనుకుంటే అడవుల్లో వన్యప్రాణాలు అసలు లేకుండాపోతే పులులు వాటి కడుపు నింపుకోవటానికి గ్రామాల్లోకి ప్రవేశించి పెంపుడు జంతు వులను చంపటంతో పాటు మనుషులపై కూడా దాడిచేస్తాయి.ఈ విపత్తును అటవీ ప్రాంతాల్లో ఉండే ప్రజలు కూడా గుర్తించి వన్య ప్రాణులను, అడవుల్లో ఉండే పశుపక్ష దులను వేటాడకుండా వాటి మానాన్నవాటిని వదిలేస్తే వాటి సంతతి పెరిగి పర్యావరణ సమతుల్యత కాస్త మెరుగుపడుతుంది. ఇప్ప టికే రైతులు వ్యవసాయ భూముల్లో చీడ పీడలతో పంటలు నష్టపోతున్నారు.పంట పొలాల్లో ఉండే చిన్నపాటి పురుగూ, కౌజు పిట్టలు,నీటికోళ్ళు, కోంగలను విపరీతంగా చంపటంతో పంటపొలాల్లో పురుగుల శాతం పెరిగింది. పురుగుల నిరోధానికి రైతు రసాయనాలు వాడటం, ఖర్చు భారంగా మారింది. ఇప్పటికైనా పంటపొలాల్లో ఉండే చిన్నపాటి పక్షులను, జంతువులను వేటాడకుండా ప్రతి రైతు చర్యలు చేపట్టాలి. అడవుల్లో ఉండే వన్య ప్రాణుల రక్షణ బాధ్యత అటవిశాఖతో పాటు ప్రజలపై ఉంది అని ప్రతిఒక్కరు గుర్తించాలి. అప్పుడే పర్యావరణ సమతుల్యం,ప్రజా సంక్షే మం పదికాలల పాటు ఉంటుంది.ఎవరి స్వార్థానికి వారు పోతే చివరకు ప్రకృతి తెచ్చి పెట్టే అనర్థాలకు అందరు భాధ్యులు అవ్వాల్సి వస్తుంది.

వేటకోసం జనారణ్యంలోకి వన్యప్రాణులు

యస్.కె.మస్తాన్‌జాని

అభివృద్ధి పేరుతో అడవులను విచ్చలవిడిగా నరికివేయటంతో ఒక వైపు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. అడవుల్లో నివసించే పులులు, చిరుతలు, ఏనుగులు వంటి జంతు జాతులకు ఆహార కొరత ఏర్పడి అవి గ్రామాల వైపు పయనించి పంటలను నాశనం చేయటం, వన్యమృగాలు పెంపుడు జంతువులపై దాడిచేస్తున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.ఇటువంటి ఘటనలు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా సంచలనలం సృష్టిస్తున్నాయి. మైనింగ్ పేరుతో అడవులను ధ్వంసం చేయటం, పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చటం కోసం గ్రామాల్లో అడవులను నరికివేసి పోడువ్యవసాయం చేయటం, రహదారుల నిర్మాణం వంటి కారణాలతో రోజురోజుకు అడవులు తరిగిపోతున్నాయి. అడవుల్లో ఉండే మూగజీవాలైన జింకలు,దుప్పులు,కుందేళ్ళు, అడవి పందులను విద్యుత్ ఉచ్చులు పెట్టి చంపటం లేదా, అవి తినే ఆహారంపై పురుగుల మందులు చల్లి వన్య ప్రాణులను మట్టు బెడుతున్నారు. దాంతో అడవుల్లో ఉండే వన్య ప్రాణుల సంఖ్య తగ్గిపోయి వన్యమృగాలు ఆకలి కేకలతో గ్రామాల వైపు పయనించి పెంపుడు జంతువులపై దాడి చేసి వాటిని చంపి తమ ఆకలిని తీర్చుకుంటున్నాయి. అంటే పరోక్షంగా దీనికి కారణం మనుషులే. పంటల పేరుతో మనుషులు అడవులను నరికివేసి ఆ ప్రాంతాల్లో పంటలను సాగు చేయటంతో ఎనుగులు, దుప్పులు, జింకలు వంటి జంతువులు మనుషులు సాగుచేస్తున్న పంటలను తమకు ఆహారంగా భావించి రాత్రి సమయంలో పంటలపై దాడిచేసి తమ కడుపు నింపుకోవటంతో పాటు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఎనుగుల చేతిలో మనుషులు మృత్యువాత పడితే మనుషుల చేతిలో ఏనుగులు మృతిచెందిన ఘటనలు చాలా ఉన్నాయి. 2013 నుండి 2024-2025 వరకు చిత్తూరు, తిరుపతి, మన్యం జిల్లా జియం వలస, శ్రీకాకుళం, విజయ నగరం జిల్లాల్లో ఏనుగుల సంచారం అధికంగా ఉంటుంది.ప్రాథమిక అంచనాల ప్రకారం 2013 నుండి 2025 వరకు ఏనుగుల దాడిలో దాదాపు 26 మంది మృతిచెందారు.మనుషుల దాడిలో 21 ఏనుగులు మృతిచెందినట్టు లెక్కలు చెపుతున్నారు.

కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో అడవి ఆవులు పంటలను ధ్వంసం చేస్తున్నట్టు ఆ ప్రాంతం రైతులు గగ్గోలు పెడుతున్నారు. కృష్ణ, నల్లగొండల జిల్లాల పరిధిలో ఉన్న అడవుల్లో అడవి ఆవులు విస్తరించాయి.వాస్తవానికి వరదల సమయంలో కొట్టుకొచ్చి దారితప్పిన ఆవులు ఆడవుల్లో వాటి సంతతిని వృద్ధిచేసుకోని ఆలనా, పాలన లేక వాటి సంఖ్య ఆ ప్రాంతంలోని అడవుల్లో విపరీతంగా పెరిగింది.దాంతో పంటలు ధ్వంసం చేస్తున్నాయని ఆ ప్రాంత రైతులు గగ్గోలు పెడుతున్నారు. కృష్ణాజిల్లా నందిగామ, చందర్లపాడు ప్రాంతంలో కృష్ణా నది తీరాన అడవి ఆవులు ఉన్నాయని ఇటీవల అసెంబ్లీలో ఆ ప్రాంత యంయల్ఎ ప్రస్తావనకు తేవటంతో అడవి ఆవులు ఉన్నాయన్న విషయం బాహ్య ప్రపంచానికి తెలియటం గమనార్హం. అమ్రాభాద్ టైగర్ రిజర్వు తెలంగాణాలోనే అతిపెద్ద టైగర్ రిజర్వుగా ఉంది.ఇది నల్లమల అడవులను ఆనుకోని ఉంటుంది. నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాలో విస్తరించి భారతదేశంలో అతిపెద్ద టైగర్ రిజర్వుగా పేరుగాంచింది. 2024-2025 లెక్కల ప్రకారం ఈ రిజర్వులో 36 పులులు ఉన్నట్టు గుర్తించారు. వాటిలో 13మగవి, 20ఆడ పులులు,రెండు కూనలు ఉన్నట్టు అటవీ శాఖ లెక్కలు తేల్చాయి. నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వులు రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలోకి వస్తాయి. 3728 చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించిన ఈ రిజర్వులో నాగర్ కర్నూల్, నల్లగొండ, ప్రకాశం,పల్నాడు,నంద్యాల జిల్లాల పరిధిలో ఉన్న ఈ టైగర్ రిజర్వులో76 పులులు ఉన్నట్టు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. **కవ్వాల్ టైగర్ రిజర్వ్:** తెలంగాణాలోని మంచిర్యాల,ఆదిలాబాద్ జిల్లాలో ఉంది.ఈ రిజర్వులో 48 పులులు ఉన్నట్టు ప్రాథమిక అంచనా. **పాపికొండలు నేషనల్ పార్క్,టైగర్ రిజర్వు:** పాపికొండలు వన్యప్రాణి సంరక్షణ కేంద్రంగా 2008లో దీనిని జాతీయ పార్క్‌గా గుర్తించారు.ఇది టైగర్ రిజర్వు పరిధిలోకి వస్తుంది. ఎపిలోని అల్లూరి, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలో విస్తరించి ఉంది.ఈ ప్రాంతంలో బెంగాల్ టైగర్, చిరుతలు ఉన్నాయి.ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో పట్టుబడిన పెద్దపులిని, చిరుతను పాపికొండల అభయారణ్యంలో వదిలివేశారు. మహారాష్ట్ర తాడోభా టైగర్‌రిజర్వు నుండి దారి తప్పిన పెద్దపులి తెలంగాణా,ఛత్తీస్‌ఘడ్ మీదుగా ఎపిలోకి ప్రవేశించింది. ఈ పెద్దపులి అనేక సార్లు గోదావరి నదిని దాటినట్టు గుర్తించారు. 2025లో తెలంగాణాలోని ఆసీఫాబాద్, ములుగు ప్రాంతాల్లో సంచరించిన పెద్దపులి కొన్ని నెలల క్రితం గోదావరి నదిని దాటిచింతూరు అడవుల్లో సంచరించింది. కూనవరం మండలం బోదునూరులో పశువులపై దాడి చేసి హతమార్చింది. చింతూరు మండల కేంద్రానికి సమీపంలో నర్సింహాపురం గ్రామంలోకి పులి ప్రవేశించిన పాదముద్రలను అటవిశాఖ అధికారులు గుర్తించారు.ఆ తరువాత ఈ పులి శబరి నదిని దాటి పాపికొండల అభయారణ్యంలోకి ప్రవేశించింది.అక్కడి నుండి గోదావరి నదిని దాటి ఏలూరు జిల్లాలోకి అక్కడి నుండితూర్పుగోదావరి జిల్లాలోకి, రాజమండ్రి పట్టణ పరిసరాల్లో హైవేపై ఈ పులి సంచరించి హడలెత్తించింది. చివరకు అటవీ శాఖ అధికారులు పట్టుకొని పాపికొండల రిజర్వు ఫారెస్టులో విడిచిపెట్టారు. అక్కడ నుండి మళ్లీ గ్రామాలవైపు వచ్చిన పెద్దపులి పొలవరం జిల్లాలోని దేవీపట్నం,రంపచోడవరం ప్రాంతాల్లో దాదాపు 8 పశువులను హతమార్చింది.చివరగా ఈనెల 4న రామదుర్గం కొండలపై పులి ఉన్నట్టు గుర్తించారు. **పులులు సంచరించే ప్రాంతం:** పులులు నివసించే ప్రాంతాల్లో వాటిని ఆవాసంగా మార్చుకొని ఒక్కో పులి ఒక్కో రెడియస్(వ్యాసార్ధం) ప్రాంతాన్ని తన ఆవాసంగా భావిస్తుంది. అది ఆహార లభ్యతను బట్టి మారుతూ ఉంటుంది. సాధారణంగా ఆడపులులు 200 నుండి 1000చదరపు కిలోమీటర్ల వరకు తమ పరిధిగా భావిస్తాయి. మగ పులులు ఆడపులి కంటే దాదాపు 15రెట్లు ఎక్కువ పరిధిలో తమ ఆవాసంగా భావిస్తాయి. పెద్దపులి ఒక్క రాత్రిలో 16నుంచి 32కిలో మీటర్లు ప్రయాణిస్తుంది. తెలంగాణాలోని కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం పాఠశాల తండా సమీపంలో కట్టెలు ఏరుకోవటానికి వెళ్ళిన వ్యక్తిపై పెద్దపులి దాడి చేసింది. ఈ ఘటనలో ఆవ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.తాజా లెక్కల ప్రకారం పులుల దాడిలో 2021నుంచి 2025 వరకు 150మందివరకు ప్రాణాలు కోల్పోయారు.

ఒక్క 2022లో 53 మంది మృతి చెందడటం విశేషం.పులుల సంఖ్యను ఎలా లెక్కిస్తారు? పెద్దపులుల సంరక్షణ కోసం భారత్ ప్రాజెక్ట్ టైగర్‌ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.పులుల సంఖ్య లెక్కించటం పెద్ద టాస్క్.ట్రాప్ కెమెరాల సహాయంతో ఫోటోలను తీసి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో ఫోటోలను గుర్తించి పులుల సంఖ్యను లెక్కిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన టైగర్ రిజర్వుగా కాజీరంగా టైగర్‌రిజర్వునుయూనెస్కో గుర్తించింది.ఇది అస్సాం రాష్ట్రంలోఉన్న ఈ రిజర్వులో పెద్దపులులతో పాటు ఖడ్గమృగాలు, బెంగాల్ టైగర్‌లు,ఏనుగులు,అడవి దున్నలు,నీటి ఏనుగులు, చిత్తడి జింకలను ఈ రిజర్వు పెట్టని కోట.100చదరపు కిలో మీటర్ల పరిధిలో 18 పులులు కలిగిన టైగర్ రిజర్వుగా ఇది ప్రసిద్ధి చెందింది.ఈ రిజర్వు గోలాఘాట్,నాగావ్,సోనిత్‌పూర్ జిల్లాలో విస్తరించి ఉంది.ఈ రిజర్వులో 148 పెద్దపులులు ఉన్నట్టు గుర్తించారు. భారతదేశంలో జిమ్‌కార్బెట్ టైగర్ రిజర్వు (ఉత్తరాఖండ్), భాంధవ్‌ఘర్,పెంచ్ (మధ్యప్రదేశ్), కన్హా, రణథంభోర్ (రాజస్థాన్) ప్రసిద్ధిగాంచినవి. జిమ్‌కార్బెట్ నేషనల్ పార్క్‌అత్యంత పులుల సాంద్రత కలిగిన టైగర్ రిజర్వు. ఇది హిమాలయాలకు దిగువన ఉంటుంది.భారతదేశవ్యాప్తంగా 58 టైగర్ రిజర్వులు ఉన్నాయి.ప్రపంచ వ్యాప్తంగా70శాతం పులులు భారతదేశంలోనే ఉన్నాయి.రాయల్ బెంగాల్ టైగర్స్‌కు భారతదేశం ప్రసిద్ధి.పులుల సంరక్షణకు చర్యలు చేపడుతున్న ప్రభుత్వాలు వాటికడువు నిండటానికి అవసరమైన వన్యప్రాణుల పెరుగుదలకు చర్యలు చేపడితే అడవుల్లో ఉండాల్సిన పులులు బాహ్య ప్రపంచం వైపు రాకుండా ఉంటాయి.

పశ్చిమ బెంగాల్

అందలం అందేనా?

ఎ.వి.వి ప్రసాద్

పోటీలో ఎందరు ఉన్నా చివరికి గెలుపు వరించేది ఒక్కరినే. ఆ విషయం పోటీకి దిగిన ప్రతి ఒక్కరికి తెలిసినదే అయినా చివరి క్షణం వరకు విరామం లేని పరుగు పెడుతూనే ఉంటారు. గెలుపు ఎవరిదో ఆఖరి క్షణంలో మాత్రమే తెలుస్తుంది కానీ దాని సూచనలు ఎంతో కొంత ముందుగానే కనిపిస్తూంటాయి. తాజాగా ఎన్నికలు జరిగిన పశ్చిమ బెంగాల్లో కూడా కనిపిస్తున్న దృశ్యం అటువంటిదే. ఐదు అసెంబ్లీలకు ఎన్నిలు జరుగుతున్నా, దేశంలో అందరి దృష్టి ఎక్కువగా పడింది బెంగాల్ పైనే. దానికి ప్రధాన కారణం. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వరుసగా నాలుగోసారి తన జాతకాన్ని పరీక్షి ంచుకొంటూండగా, బెంగాల్ జాతకాన్ని ఈసారి తమ చేతుల్లోకి తీసుకొంటామని బిజెపి ధీమాగా చెబుతోంది.గత గురువారం(23,ఏప్రిల్) బెంగాల్లో జరిగిన తొలి విడత పోలింగ్ కూడా దేశ ప్రజలందరి దృష్టిని ఎక్కువగానే ఆకర్షించిం ది. దానికి కారణం అత్యధిక శాతం (92.72) ఓటింగ్ రికార్డు కావడమే. మరోవంక అదేరోజు తమిళనాడు అసెంబ్లీకి కూడా పోలింగ్ జరిగినా రాజకీయ విశ్లేషకులు ఎక్కువగా బెంగాల్ పైనే దృష్టికేంద్రీకరించారు.16 జిల్లాల్లోని 152 నియోజక వర్గాలలో అనూహ్య రీతిలో నమోదైన ఓటింగ్ వల్ల లాభమెవరికి?అన్నదే ప్రస్తుతంమిలియన్ డాలర్ల ప్రశ్న. ఐదేళ్ల క్రితం ఇదే నియోజక వర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 85శాతం ఓట్లు పోలవగా, ఈసారి మరో 8 శాతం పెరిగాయి. అంటే ఆ మేరకు కొత్తఓటర్లు పెరగడం, మహిళా ఓట్లు ఎక్కువగా నమోదు కావడం జరిగాయన్నమాట. అయితే ఈ పెరిగిన ఓట్ల శాతం ఎవరి ఖాతాలో పడిందనే ప్రశ్నకు రకరకాల సమాధానాలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు జరిగిన 152 సీట్లలో 110 దాకా తమకే వస్తాయని బిజెపి అగ్రనేత అమిత్ షా అంటుండగా, 134సీట్లు తమవేనని మమతా బెనర్జీ అంటున్నారు. ఎన్నికల ముందు 'సర్' ప్రక్రియ ద్వారా దాదాపు 90లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. దానిపైమమతా బెనర్జీ పెద్ద సమరమే చేశారు. ఆ మేరకుతమకు నష్టం వాటిల్లుతుందని ఆమె భావించారు. కానీ అనూహ్యంగా పోలింగ్ శాతం పెరిగింది. తొలి గించిన ఓట్లలో ప్రతి 10మందిలోను 8 మంది తమ ఓటర్లేనని, తనను ఓడించడానికే ఎన్నికల కమిషన్‌తో ఎన్డీయే ప్రభుత్వం కుమ్మక్కయిఓట్లు తొలగించిందని మమత ఆరోపణ. కానీ ఆవాదం నిజమనుకుంటే పోలయిన ఓట్ల శాతం తగ్గాలి. కానీ అనూహ్యరీతిలో పెరిగిందంటే అది బిజెపికి అనుకూలం కావొచ్చనే అభిప్రాయంవినిపిస్తోంది. ఈ అదనపు పోలింగ్ రాష్ట్రంలో మార్పు కోరుకునే ఓటర్ల దైతే అది బిజెపికి భారీ మెజారిటీనే కట్టబెట్టవచ్చునే అభిప్రాయంకూడా ఉంది. ఐదేళ్ల లోనే 3నుంచి 77 సీట్లకు ఎగబాకిన బిజెపి ఈ ఎన్నికల్లో ఆ సంఖ్యను రెట్టింపు చేసు కోవచ్చనీ, 29న జరిగే రెండో విడత పోలింగ్‌లో కూడా ఇలాగే అత్యధిక శాతం ఓట్లు నమోదైతే బిజెపి గెలుపు నల్లేరుపై నడకేఅవుతుం దనీ విశ్లేషకులు అంటున్నారు. సాధారణంగా తక్కువ స్థాయి పోలింగ్ నమోదయ్యే మాల్టా, ఝార్ గ్రామ్, పశ్చిమ మేదినీపూర్‌లో కూడా ఈసారి 90శాతం పైగా పోలింగ్ నమోద వడం అందరిలో కొత్త అంచనాలను సృష్టిస్తోంది. నాలుగైదు నియోజక వర్గాల్లో ఘర్షణలు జరిగినా చివరికిఅక్కడ కూడా దాదాపు 90శాతం ఓట్లు నమోదు కావడం గమనించవలసిన అంశం.దేశం లోని ఇతర ప్రాంతాల్లో ఉన్న బెంగాలీలందరు ఈసారి అధికంగా తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకొన్నారనీ, అది కూడా పోలింగ్ శాతం పెరగడానికి మరో కారణమనీ అంటున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న బెంగాలీల ఓటు హక్కు తొలగించడానికి బిజెపి కుట్ర పన్నుతోం దని మమత చేసిన ఆరోపణల ప్రభావం ఈసారి ఎక్కువగానే కనిపించిందనీ, ఆ ఓట్లు టిఎంసికే పడి ఉంటాయనీ భావిస్తున్నారు.

మమతా బెనర్జీ

కొత్త పార్టీ నెల కొల్పిన హుమాయూన్ కబీర్.ముస్లింలీగ్‌ల ప్రభావం చాలా తక్కువేననీ, ప్రధాన పోటీ టిఎంసి, బిజెపి మధ్య మాత్రమే ననీ, కాంగ్రెస్ కూడా పక్కకు వెళ్లిందనీ అంటున్నారు. పోలింగ్ సరళి ప్రకారం అదనపు ఓట్లు బిజెపికి లభించి ఉంటే ఆ పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరుగుతుంది. 2021 ఎన్నికల్లో టిఎంసికి దాదాపు 48 శాతం ఓట్లురాగా, బిజెపికి 38శాతం వచ్చాయి.ఆ ఎన్ని కల్లో కాంగ్రెస్‌కు నామమాత్రంగా దాదాపు3శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. కొన్నిదశాబ్దాల పాటు రాష్ట్రంలో ఏకచ్ఛత్రాధిపత్యం చేసిన సిపిఎం ఓట్ల శాతం కూడాఖ్వ గత ఎన్నికల నాటికే 4.5కు పడిపోయింది.వాటి ప్రకారం చూస్తే గణనీయంగా లబ్ధి పొందింది బిజెపియే అనే విషయం అర్థమవుతుంది. 2006లో కేవలం 2 శాతం ఉన్న బిజెపి ఓట్లు 2016నాటికి 10 శాతం దాటాయి. తర్వాత 38శాతానికి పెరిగాయి. అదే సమయంలో టిఎంసికి రెండు మూడు శాతం మాత్రమే ఓట్లలో పెరుగుదల కనిపించింది. అంటే ప్రతి ఎన్నికల్లోనూ ఓట్ల శాతం పెంచుకొంటున్నబిజెపి ఈ ఎన్నికల్లో మరో నాలుగైదు శాతం పెంచుకొంటే సీట్ల సంఖ్య కూడా తారుమారై అయితే హంగ్,లేదా బిజెపికి స్వల్ప ఆధిక్యత లభించవచ్చనే అంచనాలు కూడా ఉన్నాయి. బిజెపి ఎంత గట్టి పోటీ ఇస్తున్నా, స్వల్ప మెజారిటీతోనైనా టిఎంసియే విజయం సాధించవచ్చని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ఆ ప్రకారం మమత పార్టీకి స్వల్ప ఆధిక్యత చేకూరినా, బిజెపి గెలుపు అవ కాశాన్ని పూర్తిగా కొట్టివేయలేమని కొందరు విశ్లే షకులు అంటున్నారు. గతంలో వామపక్షాలు బలంగా ఉన్న నియోజక వర్గాల్లో ఇప్పుడుబిజెపి బలం పుంజుకోవడం ఆపార్టీ నేతల్లో కొత్త ఆశలు పెంచుతోంది. లెఫ్ట్‌కు తగ్గిన ఓట్ల శాతం బిజెపికి పెరగడానికి తోడ్పడిందని వారు అంటున్నారు. గతంలో టిఎంసికి ఆధిక్యత ఉన్న చోట్ల ఇప్పుడు బిజెపి గట్టి పోటీ ఇస్తుండ దంతో, పెరిగిన ఓట్ల బిజెపి ఖాతాలోకి చేరవచ్చని అంటున్నారు. అయితే నిజంగా అందలం

చిలీ

ఐరాస రేసులో తొలిసారి మహిళ!

గన్ని మోహన్

ప్రపంచదేశాల్లో శాంతి, సామరస్య వాతావరణం ఏర్పాటుకు సంధానకర్తగాను, అవసరమైతే ప్రత్యక్షంగానే జోక్యంచేసుకుంటూ శాంతిపరిరక్షక దళాలను పంపించే ఐక్యరాజ్య సమితి అత్యున్నతపదవికి ఈసారి పోటీపెరిగింది.గతంలో కూడా 13మంది పోటీలో ఉన్నప్పటికీ పదేళ్లపాటు ఈపదవిలో కొనసాగిన సెక్రటరీ జనరల్‌ఆంటోనియో గ్యుటరైస్ పదవీకాలం ఈ ఏడాది చివరితో ముగుస్తోంది. వచ్చే ఏడాది నుంచే ఐక్యరాజ్యసమితికి కొత్త సెక్రటరీ జనరల్ ఎన్నిక కావాల్సి ఉంటుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, అటు ఉక్రెయిన్ రష్యా యుద్ధం, ఆఫ్రికా దేశాల్లో కొనసాగే నరమేధం వంటి వాటిని చాకచక్యంగా పరిష్కరించాల్సిన నాయకులు ఈ అత్యున్నత పదవికి ఇప్పుడు అవసరం. ప్రస్తుత సెక్రటరీ జనరల్ అటు ఉక్రెయిన్, ఇటు పశ్చిమాసియా ఉద్రిక్తతలను పరిష్కరించడంలో సఫలం కాలేకపోయారన్న భావన ప్రపంచ దేశాల్లో వ్యక్తంఅవుతోంది. గల్ఫ్‌దేశాలపై దాడులు, అమెరికా ఇజ్రాయెల్‌లు ఒక్కటిగా ఏర్పడి ఇరాన్‌పై జరుపుతున్న దాడులు వంటివి ఇపుడు ప్రపంచదేశాధినేతలకు చిక్కు వీడని సమస్యగా మారుతోంది. ఈక్రమంలో ప్రపంచ దేశాలకు పెద్దన్నగా వ్యవహరించే ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్‌పదవికి ఎన్నిక అని వార్యం అయింది. ప్రస్తుతం 193 సభ్యదేశా లున్న ఐక్యరాజ్యసమితి(యూఎన్)లో ఐదుగురు శాశ్వతసభ్యులున్న భద్రతా మండలి, మరో రెండేళ్లకోసారి నామినేట్ అయ్యే పది దేశాలు మొత్తం 15వరకూ ఉన్నాయి. మొదటిసారిగా యూఎన్ అత్యున్నత పదవికి మహిళల పేర్లు బహుళంగా వినిపిస్తున్నాయి. వారిలో చిలీ మాజీ అధ్యక్షురాలు మిచెల్లీ బ్రాచ్‌లెట్, అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ ఛైర్మన్‌రాఫెల్‌గ్రోస్సీ యుఎన్ వాణిజ్యం అభివృద్ధి విభాగం చీఫ్ రెబెకా డ్రిన్ స్టాన్‌లతోపాటు సెనెగల్ మాజీ అధ్యక్షుడు మాకీ సాల్‌లు రేసులో కనిపిస్తున్నారు. వీరందరినీ ఆయా దేశాలు ముందు నామినేట్ చేయాల్సి ఉంటుంది. 800 కోట్లప్రపంచ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు ఈసారి ప్రాతినిధ్యం తప్పనిసరి అన్న వాదన వస్తోంది. ఈసారి ప్రాతినిధ్యం వహించేందుకు సిద్ధం అవుతున్న దేశాల్లో చిలీ, అర్జంటీనా, ఆఫ్రికన్ దేశాలు మాకిసాల్ అభ్యర్థిత్వానికి సుమారు 20 ఆఫ్రికా దేశాల మద్దతులేదు. సెనెగల్ కూడా ఆయన్ను ప్రతిపాదించడంలేదు. చిలీకి బ్రాచ్‌లెట్ గతంలో యుఎన్ మానవ హక్కుల విభాగానికి హైకమిషనర్‌గా కూడా కొనసాగారు. బ్రెజిల్, మెక్సికో దేశాలు ఈమెను నామినేట్ చేసాయి. ఇక రాఫెల్‌గ్రోస్సీ అయితే అణుఇంధన ఏజెన్సీ ఛీఫ్‌గా కొనసాగుతున్నారు. అర్జెంటీనా, యూఎన్ వాణిజ్యం అభివృద్ధి విభాగం చీఫ్‌గా ఉన్న రెబెకా గ్రిన్‌స్పాన్‌ను స్వదేశం కోస్టారికాలు నామినేట్ చేస్తున్నాయి. ప్రస్తుత పోటీ ఇరువురు మహిళల మధ్యనే కొనసాగుతోంది. ప్రధాన కార్యదర్శి పదవిని భద్రతా మండలి సిఫారసులతోపాటు ఐదేళ్లకాలానికి 193 దేశాలతో సమితి సర్వప్రతినిధుల సభ మెజార్టీ ఓటుతో నిర్ణయించేది. గరిష్టంగా రెండుపర్యాయాలు మాత్రమే కొనసాగడానికి అర్హులు. 2016లో జరిగిన పోటీలో 13 మంది పోటీ పడ్డారు. అయితే ఈసారి గణనీయంగా తగ్గింది. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. సమితి ప్రాభవం రానురాను తగ్గిపోవడమే. సభ్యదేశాలు నిధులు అందించడంలో చేస్తున్న జాప్యానికి తోడు, సమితి చేపట్టిన నిర్ణయాల అమలులో తాత్సారం కూడా ఒక ప్రధాన కారణం అని చెప్పాలి. నిధుల లేమితో సతమతం కావడం అగ్రరాజ్యాల నుంచి అందించే వార్షిక నిధుల కేటాయింపులు జాప్యం కావడం వంటి వాటితో సమితి ప్రాభవం తగ్గిపోతోందనే చెప్పాలి. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణ స్థితుల్లో అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు కొత్త సెక్రటరీ జనరల్ ఎంపికలో అత్యంత కీలకం అవుతాయని నిస్సందేహంగా చెప్పాలి. వీటిలో అమెరికాలో ప్రస్తుతం కొనసాగుతున్న పాలక వర్గం అయితే తమ పంతమే నెగ్గి తీరాలన్న మంకుపట్టుతో ఉంటుందన్న సంగతి ప్రపంచానికి తెలిసిందే. ఈ తరుణంలో యుఎన్ సెక్రటరీజనరల్ ఎంపిక ఇప్పుడు ప్రపంచ దేశాలకు ప్రతిష్టాత్మకమనే చెప్పాలి.

మిచెల్లీ బ్రాచ్‌లెట్

యుద్ధం.. ఆధిపత్యాల మధ్య జరిగే నిరంతర పోరాటం

డా. చిట్యాల రవీందర్

ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ యవనికపై అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు ప్రపంచాన్ని ఒక సరికొత్త మలుపు వద్ద నిలబెట్టాయి. యుద్ధాలు, వాణిజ్య ఆంక్షలు, వ్యూహాత్మక ఒప్పందాల చుట్టూ తిరుగుతున్న ఈ పరిణామాలు కేవలం రెండు దేశాల మధ్య ఘర్షణలు మాత్రమే కావు, ఇవి రాబోయే దశాబ్ద కాలపు ప్రపంచ క్రమాన్ని నిర్ణయించే కీలక అంశాలు. ముఖ్యంగా ఉక్రెయిన్ సంక్షోభం, మధ్యప్రాచ్యంలోని ఉద్రిక్తతలు, పసిఫిక్ రీజియన్‌లో పెరుగుతున్న చైనా ప్రాబల్యాన్ని అడ్డుకోవడానికి ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలను వివిధ వర్గాలుగా విభజించాయి.అమెరికా ఫస్ట్ అనే నినాదంతో ముందుకు వెళ్తున్న ట్రంప్, గతంలో ఉన్న అంతర్జాతీయ సంప్రదాయాలను పక్కనపెట్టి కేవలం అమెరికా ప్రయోజనాలే పరమావధిగా అడుగులు వేస్తున్నారు. ఈనేపథ్యంలో ట్రంప్ యుద్ధ తంత్రాన్ని ఏ దేశాలు సమర్థిస్తున్నాయి? చైనా అసలు వైఖరి ఏమిటి? భారత దేశం అనుసరిస్తున్న తటస్థ ధోరణి వెనుక ఉన్న మర్మమేమిటో లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ సంబంధాలలో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్న మాట ట్రంప్ హయాంలో అక్షర సత్యంగా మారుతోంది. అమెరికా తన మిత్ర దేశాలైన యూరోపియన్ యూనియన్, నాటో సభ్యులతో సైతం రక్షణ వ్యయం విషయంలో కఠినంగా వ్యవహరిస్తోంది.అయితే ఇదే సమయంలో ఇజ్రాయెల్ వంటి దేశాలకు అప్రతిహతమైన మద్దతు ఇస్తూ మధ్యప్రాచ్యంలో తన పట్టును నిరూపించుకుంటోంది. ట్రంప్ యుద్ధాన్ని లేదా యుద్ధ సన్నద్ధతను సమర్థించే దేశాల జాబితాను పరిశీలిస్తే, అక్కడ భౌగోళిక రాజకీయ ప్రయోజనాలే ప్రాధాన్యత వహిస్తాయి. ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్ కఠిన వైఖరిని తమ ఉనికికి రక్షణగా భావిస్తుంటే, తూర్పు యూరప్‌లోని కొన్ని చిన్న దేశాలు రష్యా ముప్పు నుంచి తప్పించుకోవడానికి అమెరికా అండ కోరుతున్నాయి.కానీ ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ట్రంప్ యుద్ధం కంటే కూడా 'ఆర్థిక యుద్ధానికి' ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఆయన ప్రత్యక్ష సైనిక చర్యల కంటే తీవ్రమైన వాణిజ్య సుంకాలు, ఆర్థిక దిగ్బంధనాల ద్వారా శత్రు దేశాలను లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలో చైనా పాత్ర అత్యంత కీలకంగా మారింది. చైనా యుద్ధానికి వ్యతిరేకమా లేక అనుకూలమా అన్న ప్రశ్నకు సమాధానం చాలా సంక్లిష్టంగా ఉంటుంది. బాహ్యంగా చైనా శాంతి ప్రవచనాలు పలుకుతున్నప్పటికీ, లోలోపల తన సైనిక సామర్థ్యాన్ని పెంచుకుంటూనే ఉంది. రష్యాతో చైనాకు ఉన్న బంధం ట్రంప్ వ్యూహాలకు సవాలుగా నిలుస్తోంది. ఉక్రెయిన్ విషయంలో రష్యాకు పరోక్షంగా మద్దతు ఇస్తూనే, ప్రపంచ వేదికపై తాను ఒక బాధ్యతాయ

26-4Pg5.qxd:26-4Pg5.qxd 1/1/02 5:59 AM Page 1

కొత్త సిలిండర్ కనెక్షన్లకు బ్రేక్

పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం

గ్యాస్ సరఫరాలో తీవ్రస్థాయికి సమస్యలు

ఈ ఆంక్షలు నెలరోజులు ఉంటాయన్న కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా గ్యాస్‌సరఫరాలో ఉన్న అవాంతరాలను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త గ్యాస్ కనెక్షన్ లను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించింది. ఇప్పుడున్న కస్టమర్లకు నిరంతరం గ్యాస్ సరఫరాను కొనసాగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం అవుతోంది. హర్ముజ్ జల సంధి మూసివేతతో భారత్‌లో పరిస్థితులు తారుమారయ్యాయి. ముడిచమురు సరఫరాలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. అరబ్ దేశాల నుంచే భారత్ అత్యధికంగా చమురు, గ్యాస్‌ను దిగుమతి చేసుకుంటుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభం కాకముందు చమురు, గ్యాస్ ట్యాంకర్లు హర్ముజ్ జలసంధి గుండా సులభంగా భారత్ కు చేరేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అమెరికా, ఇరాన్ సైన్యం హర్ముజ్ నుంచి నౌకలను పంపించడం లేదు. దాంతో చమురు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఆ ప్రభావం భారత్ లోని వంట గ్యాస్ సరఫరాపైనా పడింది. దాంతో ప్రభుత్వ చమురు, గ్యాస్ సంస్థలు కొత్త గ్యాస్ కనెక్షన్లు జారీ చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది.

ఒక నెల రోజుల పాటు కొత్త గ్యాస్ కనెక్షన్స్ జారీ చేయకుండా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇది తాత్కా లిక నిలిపివేత మాత్రమేనని ఒక్కసారి దేశంలో పరిస్థితులు సద్దుమణిగిన తర్వాత ఈ నిబం ధనను తొలగిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇక భారత్ కు ప్రతి ఏటా 3.3 కోట్ల టన్నుల ఎల్పీజీ అవసరం పడుతోంది. ఇందులో దాదాపు 65 శాతం దిగుమతుల నుంచే భారత్ కు చేరు తుంది. అది కూడా అరబ్ దేశాలనుంచే ఈ దిగు మతులకు హర్ముజ్ జలసంధి కీలకంగా మారింది. ఈ జలసంధిని మూసివేసిన కారణంగా ఎల్పీజీ ట్యాంకర్లు భారత్ కు వచ్చేందుకు తీవ్ర అడ్డంకులు ఏర్పడు తున్నాయి. దాంతో భారత్ లోని గ్యాస్ సరఫరాపై ఆందోళన నెలకొంది. సరఫరాలో అంతరాయం కారణంగా దేశంలో గ్యాస్ కొరత ఏర్పడిందని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేస్తు న్నాయి. ఇప్పుడు తమ వద్ద ఉన్న లక్ష్యం ఒకటేనని ప్రస్తుత కస్టమర్లకు ఎలాంటి ఆటంకం లేకుండా గ్యాస్ సరఫరా చేయడమేనని తెలిపాయి. అందువల్ల కొత్త గ్యాస్ కనెక్షన్స్ ను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు స్పష్టం చేశాయి.

అయితే ఇది కొద్దిరో జులు మాత్రమే ఉంటుందని అన్నాయి. ఇక కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ సుజాతా శర్మ తెలిపిన వివరాల ప్రకారం. దేశంలోని 94 శాతం ఎల్పీజీ సిలిండర్లు అథెంటికేషన్ కోడ్ సిస్టమ్ ద్వారా డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఉన్నా దేశంలో ఇప్పటివరకూ ఎల్పీజీ, పీఎన్జీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని అన్నారు.

పాకిస్థాన్‌లో 1.1కోట్ల మంది ఆకలికేకలు

ఇస్లామాబాద్, ఏప్రిల్ 25: పాకిస్థాన్‌లో లక్షలాది మందికి కనీసం ఒక పూట తిండి దొరకడం కూడా గగనమైపోతోంది. తాజాగా విడుదలైన 2026 గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్ నివేదిక వెల్లడించిన వాస్తవాలు చూస్తే యుద్ధం, అంతర్యుద్ధాలతో అల్లాడుతున్న ఆఫ్ఘనిస్తాన్, సుడాన్, యెమెన్ వంటి దేశాల సరసన పాకిస్థాన్ చేరిపోయింది. ప్రపంచంలో అత్యంత తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొంటున్న మొదటి పది దేశాల్లో ఒకటిగా పాకిస్థాన్ నిలవడం ఆ దేశ పతనానికి అద్దం పడుతోంది. కేవలం గణాంకాల పరంగా చూస్తేనే పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో అర్థమవుతుంది. సుమారు 1.1 కోట్ల మంది ప్రజలు నేడు ఆకలితో అలమటిస్తున్నారు. కరువుకు అడుగు దూరంలో లక్షలాది మంది.. పాకిస్థాన్‌లోని సుమారు 93 లక్షల మంది సంక్షోభం అనే ప్రమాదకర స్థితిలో ఉండగా, మరో 17 లక్షల మంది పరిస్థితి అత్యవసర సాయంకోసం ఉన్నట్లుగా ఉంది. అంటే వీరు కరవుకు కేవలం ఒక్క అడుగు దూరంలో మాత్రమే ఉన్నారు. బలూచిస్తాన్, సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వా వంటి ప్రావిన్స్‌ల్లో పసిపిల్లలు పోషకాహార లోపంతో కంటికి రెప్పలా మారుతున్నారు. సరైన వైద్యం అందక, తాగడానికి సురక్షితమైన నీరు లేక, తినడానికి తిండి దొరకక లక్షలాది మంది జీవితాలు అంధకారంలో మగ్గిపోతున్నాయి. పాకిస్థాన్‌ను ఈ దుస్థితికి చేర్చడంలో ప్రకృతి కూడా తన వంతు పాత్ర పోషించింది. గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలు, భీకర వరదలు సుమారు 60 లక్షల మంది జీవితాలను ఛిన్నాభిన్నం చేశాయి. లక్షలాది ఎకరాల్లో పంటలు కొట్టుకుపోయాయి, మౌలిక సదుపాయాలు నాశనమయ్యాయి. అప్పుల ఊబిలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ వరదలు కోలుకోలేని దెబ్బ కొట్టాయి. సొంత దేశ ప్రజలకే అన్నం పెట్టలేని స్థితిలో ఉన్న పాకిస్థాన్, లక్షలాది మంది ఆఫ్ఘన్ శరణార్థులకు ఆతిథ్యం ఇవ్వడం ఆ దేశ వనరులపై పెను భారాన్ని మోపుతోంది. మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే దేశంలో అసలు ఎంతమంది ఆకలితో ఉన్నారో చెప్పడానికి ప్రభుత్వ వద్ద సరైనసమాచారం కూడా లేదు. ఇప్పుడు కేవలం 68 జిల్లాల డేటా ఆధారంగానే ఇంతటి ఘోరమైన వాస్తవాలు బయటపడ్డాయి. ఒకవేళ దేశం మొత్తాన్ని విశ్లేషిస్తే ఆకలి కేకలు ఇంకెంత తీవ్రస్థాయిలో ఉంటాయోనన్న భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

అత్యాధునిక యుద్ధ విమానం తయారీలో పాకిస్థాన్



ఇస్లామాబాద్, ఏప్రిల్ 25: పాకిస్థాన్ తన రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి అతలాకుతలం అవుతున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ లో ప్రస్తుతం లాక్ డౌన్ పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినా కూడా పాకిస్థాన్ తన ఎఫ్17 పిఎక్స్ యుద్ధ విమానం తయారీలో మాత్రం వేగం పెంచుతూనే ఉంది. 2028 నాటికి పాకిస్థాన్ ఈ యుద్ధ విమానాన్ని సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు భారత్ తేజస్ యుద్ధ విమానాల తయారీలో జాప్యం జరుగుతోంది. ఓ వైపు భారత్ ఏటా తన రక్షణ వ్యవస్థను మరింతగా బలోపేతం చేసుకుంటూ వెళ్తోంది. ఆ మేరకు రక్షణ రంగ వ్యయం గత పదేళ్లలో భారీగా పెరిగింది. ఈ క్రమంలో భారత్ నుంచి ప్రమాదం పొంచి ఉన్నదన్న భావనతో పాకిస్థాన్ సైతం అప్పు చేసి మరీ తన ఆయుధ సామాగ్రిని పెంచుకుంటోంది. ఈ మేరకు పాకిస్థాన్ అభివృద్ధి చేస్తున్న ఎఫ్16పిఎఫ్ఎక్స్ యుద్ధ విమానం 2028 నాటికి సిద్ధం కానుంది. ఇది 4.5 జనరేషన్ యుద్ధ విమానం అత్యాధునిక ఏసా రాడార్, ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ వ్యవస్థలు, ఇన్ ఫ్రారెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ వ్యవస్థలను ఈ యుద్ధ విమానం కలిగి ఉంది. అలాగే చైనాకు చెందిన పిఎల్15 క్షిపణులను సైతం ఈ ఫైటర్ జెట్స్ కు అమర్చనున్నారు. ఇది ఏరియల్ ఫైట్ లో పాకిస్థాన్‌కు పై చేయిని ఇవ్వగలదని భావిస్తున్నారు. మరోవైపు భారత్ కు చెందిన తేజస్ యుద్ధ విమానతయారీలో జాప్యం జరుగు తూనే ఉంది. అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ ఎఫ్404 ఇంజిన్ల సరఫరాలో జరుగుతున్న ఆలస్యం కారణంగా భారత్ తేజస్ ప్రోగ్రాంలో ఆలస్యం జరుగుతోంది. భారత్ దాదాపు 180 తేజస్ లీటి యుద్ధ విమానాలను ఆర్డర్ ఇచ్చింది. అయితే వీటి ఉత్పత్తిలో మాత్రం జాప్యం జరుగుతోంది. మరోవైపు తేజస్ ప్రాజెక్ట్ లో భారత్ స్వదేశీ సాంకేతికతను ఉపయోగిస్తోంది. ఇదే సమయంలో పాకిస్థాన్ చైనా టెక్నాలజీని వినియోగించుకుని వేగంగా కొత్త వెర్షన్లను అందుబాటులోకి తెస్తోంది. 2028 నాటికి పాకి స్థాన్ ఎఫ్-17 యుద్ధ విమానం రెడీ అయిపోయి అలాగే భారత్ తేజస్ ఫైటర్ జెట్స్ లో ఆలస్యం అయితే ఇండో పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మకంగా ఆందోళనలు పెరిగే ప్రమాదం ఉంది.

బుజ్జగించాలనుకునేలోగా పార్టీ మారిన ఎంపీలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: అసమ్మతి ఎంపీలను బుజ్జగించేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సిద్ధమవుతుండగానే, ఆయనకు ఊహించని రీతిలో భారీ షాక్ తగిలింది. పార్టీపై గుర్రుగా ఉన్న ఎంపీలతో సమావేశమై, వారిని శాంతింపజేయాలని ఆయన వేసిన ప్రణాళిక కార్యరూపం దాల్చక ముందే, ఏడుగురు కీలక రాజ్యసభ సభ్యులు పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీర్థం పుచ్చుకున్నారు. ఈ నాటకీయ పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం పార్టీలో అసమ్మతి పెరుగుతోందని గ్రహించిన కేజ్రీవాల్ తన నివాసంలో కీలక ఎంపీలతో సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో వారిని బుజ్జగించి, అవసరమైతే ప్రస్తుతానికి రాజీనామా చేయాలని, తదుపరి టర్మ్‌లో మళ్లీ అవకాశమిస్తానని హామీ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. కేజ్రీవాల్ వ్యూహాన్ని పసిగట్టిన అసమ్మతి వర్గం ఆయనకు ఆ అవకాశం ఇవ్వలేదు. గురువారమే పార్టీని వీడాలని రహస్యంగా నిర్ణయించుకుని, శుక్రవారం ఉదయమే బీజేపీ అగ్రనేతలతో మంతనాలు జరిపి, కేజ్రీవాల్ సమావేశానికి కొన్ని గంటల ముందే తమ రాజీనామా నిర్ణయాన్ని బహిరంగపరిచారు. ఈ పరిణామంతో ఆప్ నాయకత్వం పూర్తిగా దిగ్భ్రాంతికి గురైంది. బీజేపీలో చేరిన అనంతరం రాఘవ్ చద్దా మీడియాతో మాట్లాడుతూ ఆప్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకప్పుడు మేమంతా రక్తమాంసాలు ధారపోసి నిర్మించుకున్న పార్టీ ఇది. కానీ, నేడు ఆప్ తన మూల సిద్ధాంతాలను, విలువలను పూర్తిగా విస్మరించింది. అందుకే మేం ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు పడకుండా ఉండేందుకే రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం మూడింట రెండొంతుల మంది సభ్యులుగా (10 మందిలో 7) తాము విలీన నిర్ణయం తీసుకున్నామని, దీనికి సంబంధించిన పత్రాలను రాజ్యసభ ఛైర్మన్‌కు అందజేశామని చద్దా స్పష్టం చేశారు. రాఘవ్ చద్దా, హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్, సందీప్ పాఠక్ వంటి ప్రముఖులు పార్టీ వీడిన వారిలో ఉన్నారు. ఈ అనూహ్య పరిణామంపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది బీజేపీ కుట్రపూరితంగా అమలు చేసిన "ఆపరేషన్ లోటస్" అని ఆ పార్టీ సీనియర్ నేత సంజయ్ సింగ్ ఆరోపించారు. "పంజాబ్‌లో మా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేకే బీజేపీ ఈ నీచ రాజకీయాలకు పాల్పడుతోంది. మా ఎమ్మెల్యేలను, ఎంపీలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది," అని ఆయన మండిపడ్డారు. మొత్తం 10 మంది రాజ్యసభ సభ్యుల్లో ఏకంగా ఏడుగురు పార్టీని వీడటంతో, 14 ఏళ్ల ఆప్ చరిత్రలోనే ఇది అతిపెద్ద సంక్షోభంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

కేదార్‌నాథ్‌కు 90వేల మంది భక్తుల రాక

డెహ్రాడూన్, ఏప్రిల్ 25: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్న తర్వాత భక్తుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఈ యాత్రా సీజన్‌లో ఆలయం తెరిచిన మొదటి మూడు రోజుల్లోనే 90వేల మందికి పైగా యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారని జిల్లా అధికారులు వెల్లడించారు. ఈ నెల 22న బుధవారం హిమాలయాల్లోని ఈ ఆలయ తలుపులు భక్తుల కోసం తెరుచుకున్న విషయం తెలిసిందే. కేదార్‌పురిలోని యాత్రా ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం రుద్రప్రయాగ్ ఎస్పీ నిహారికా తోమర్ ఈ వివరాలను వెల్లడించారు. ప్రారంభ రోజుల్లో భక్తుల్లో భారీ ఉత్సాహం కనిపించింది. ఇప్పటివరకు 90 వేల మందికి పైగా యాత్రికులు దర్శనం పూర్తి చేసుకున్నారని ఆమె తెలిపారు. అధికారిక గణాంకాల ప్రకారం తొలి రోజైన 22వ తేదీ అత్యధికంగా 38వేల మందిభక్తులు స్వామిని దర్శించుకున్నారు. రెండో రోజు 25వేల మందికి పైగా, మూడో రోజైన శుక్రవారం మరో 30వేల మందికి పైగా యాత్రికులు కేదార్‌నాథ్ చేరుకున్నారు. భక్తుల భారీ తాకిడి నేపథ్యంలో ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వివరించారు. జనసందోహాన్ని నియంత్రించేందుకు స్థానిక పోలీసులతో పాటు కేంద్ర పారామిలిటరీ బలగాలను కూడా మోహరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఫైర్ సర్వీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను కూడా సిద్ధంగా ఉంచారు.అంతకుముందు జిల్లా మేజిస్ట్రేట్ విశాల్ మిశ్రా, ఎస్పీ నిహారికా తోమర్‌తో కలిసి ఆలయ ప్రాంగణాన్ని తనిఖీ చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తీసుకుంటున్న చర్యలను వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా యాత్రికులకు వారు కీలక సూచనలు చేశారు. ప్రయాణానికి సంబంధించిన కచ్చితమైన సమాచారం కోసం కేవలం పోలీసులు, జిల్లా యంత్రాంగం తాలూకు అధికారిక సోషల్ మీడియా ఖాతాలను మాత్రమే అనుసరించాలని వారు విజ్ఞప్తి చేశారు. తప్పుడు సమాచారాన్ని నమ్మి ఇబ్బందులు పడొద్దని సూచించారు.

హోంమంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకుంటాం..

బెంగాల్ ఎన్నికల ర్యాలీలో మమతా బెనర్జీ

కోల్‌కత్తా ఏప్రిల్ 25: పశ్చిమబెంగాల్ లో హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పై తాము చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జి అన్నారు. కేంద్ర హోంమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అలాంటి వ్యాఖ్యలు చేయడం సహేతుకం కాదని ఆమె అన్నారు. హోం మంత్రి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయని విమర్శించారు. అలాంటి వ్యాఖ్యలతో బెంగాల్‌లో గెలువాలనుకుంటే ఎప్పటికీ గెలు వలేరని స్పష్టంచేశారు. బెంగాల్ ప్రజలు అలాంటి వ్యాఖ్యలను ఏమాత్రం అంగీకరించరని చెప్పారు. హుగ్లీలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో మమతా బెనర్జి ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోంమంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బెంగాల్‌లోని టీఎంసీ గూండాలను తలకిందులుగా వేలాడదీస్తామని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను మమత తీవ్రంగా తప్పుపట్టారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాగా పశ్చిమబెంగాల్‌లోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈనెల 29న రెండో విడత పోలింగ్ జరుగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. బెం గాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ వంటివారు పలుసార్లు బెంగాల్‌లో పర్యటనలు చేసారు. అలాగేప్రధానిమోడీసైతం బెంగాల్‌పై పట్టుకోసం మరిన్ని ర్యాలీల్లో ప్రసంగిస్తూ మమతా బెనర్జీ టార్గెట్‌గా తన ప్రసంగాలు కొనసాగించారు.

సిఇసి జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలని విపక్షాల నోటీసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని విపక్ష పార్టీలు శుక్రవారం రాజ్యసభలో నోటీస్ అందజేశాయి. ఈ నోటీస్‌పై 27 మంది కాంగ్రెస్ ఎంపీలు సహా 73 మంది ఎంపీలు సంతకం చేశారు. తన పక్షపాత ధోరణిని సీఈసీ ఇంకా కొనసాగిస్తున్నందున ఆయనను అభిశంసించాలని విపక్షాలు నిర్ణయించాయని ఒక నేత తెలిపారు. అత్యంత వివరంగా నమోదు చేసిన, తిరస్కరించడానికో, కప్పిపుచ్చడానికో వీలులేని విధంగా సీఈసీపై తొమ్మిది నిర్దిష్ట ఆరోపణలతో ఈ నోటీస్ అందజేసినట్టు కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్‌తెలిపారు. అయితే ఆ ఆరోపణలు ఏమిటో ఆయన వివరించ లేదు. గతంలో కూడా ఒకపర్యాయం ఇండియా కూటమి నేతలు అంతా సంతకాలుచేసి జ్ఞానేష్‌కుమార్‌ను తొలగించాలని నోటీసులు ఇచ్చారు. తర్వాత మళ్లీ తాజాగా మరోసారి 73 మంది ఎంపిలు సంతకాలుచేసి రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌లకు అందచేసినట్లు సమాచారం.

మంటల్లో పశ్చిమాసియా

అమెరికాతో ప్రత్యక్ష చర్చల్లేవు: ఇరాన్

టెహ్రాన్, ఏప్రిల్ 25: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించే దిశగా అమెరికా-ఇరాన్ మధ్య పాకిస్థాన్ వేదికగా మలివిడత చర్చలు నేడు జరగనున్నాయి. ఇందుకోసం ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ నేతృత్వంలోని బృందం ఇస్లామాబాద్ చేరుకుంది. అయితే, తొలిదశ చర్చల మాదిరిగా ఈసారి రెండు దేశాల ప్రతినిధుల మధ్య నేరుగా చర్చలు జగరబోవట. ఈ విషయాన్ని టెహ్రాన్ తాజాగా వెల్లడించింది. 'ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య సందేశాలను పాక్ అధికారులు బదలీ చేస్తారు. అరాగ్చీ బృం దం పాక్ ఉన్నతాధికారులతోనే సమావేశమవు తుంది. అగ్రరాజ్యానికి మేం చెప్పాలనుకున్న విషయాలను వీరికే వివరిస్తాం' అని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. అరాగ్చీతో అమెరికా ప్రతినిధులు నేరుగా చర్చలు జరుపుతారని అంతకుముందు వైట్‌హౌస్ ఓప్రకటనలో వెల్లడించింది. ఈ క్రమంలోనే టెహ్రాన్ తాజాగా దీనిపై స్పష్టతనిచ్చింది. ఈ చర్చల్లో అమెరికా తరఫున ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్కాఫ్, జేర్డ్ కుష్నర్ పాల్గొననున్నారు. వీరి చర్చల్లో పురోగతి కనిపిస్తే.. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కూడా పాక్‌కు వచ్చి సంద్రింపుల్లో భాగమవుతారని శ్వేతసౌధం తెలిపింది. మరోవైపు, మలివిడత చర్చలకు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ దూరంగా ఉండటం గమనార్హం. అంతర్గత విభేదాల కారణంగా చర్చల బృందం నుంచి ఆయన వైదొలిగినట్లు తెలుస్తోంది. కాగా తాజా పరిణామాలపై ట్రంప్ స్పందించారు. ఈసారి చర్చల్లో అమెరికా డిమాండ్లకు అనుగుణంగా ఇరాన్ ప్రతిపాదనలు చేయనుందని, వాటిని తాము పరిశీలిస్తామని తెలిపారు. అమెరికా షరతులకు అంగీకరిస్తేనే ఏ ఒప్పందమైనా జరుగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. టెహ్రాన్ తమ వద్ద నిల్వ ఉంచిన శుద్ధి చేసిన యురేనియాన్ని వదులుకోవాలని, హర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను పునరుద్ధరించాలని ట్రంప్ మరోసారి డిమాండ్ చేశారు.

సహకరించని వారికి శిక్ష తప్పదు: ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్, ఏప్రిల్ 25: పశ్చిమాసియాలో గతంలో అమెరికా చేసిన యుద్ధాలకు సహకరించిన నాటో దేశాలు.. ఇరాన్ యుద్ధంలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కొన్ని సభ్య దేశాలైతే అమెరికా దాడిని బహిరంగంగానే తప్పుబడుతున్నాయి. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో తమకు మద్దతివ్వని నాటో దేశాలపై చర్యలు ఉపక్రమించేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తమకు అనుకూల, వ్యతిరేక దేశాలతో రెండు జాబితాలను తయారుచేసింది.

ఏవి అనుకూలం: ఐరోపాలో అగ్రరాజ్యానికి అత్యంత విధేయంగా వ్యవహరిస్తున్న దేశాల్లో పోలండ్ ఒకటి. దాదాపు 10 వేల మంది అమెరికా సైనికులకు ఆ దేశం ఆశ్రయమిస్తోంది. వీరికయ్యే ఖర్చులో సింహభాగం కూడా భరిస్తోంది. అంతే కాదు, పశ్చిమాసియాలో అమెరికా నిర్వహిస్తున్న సైనిక ఆపరేషన్లకు అవసరమైన లాజిస్టిక్ మద్దతునూ అందిస్తోంది. రుమేనియా కూడా అమెరికాకు పూర్తిగా సహకరిస్తోంది. తమ వైమానిక స్థావరాల్లో అగ్రరాజ్య విమానాలకు దిగేందుకు అనుమతులిచ్చింది. బాల్టిక్ దేశాలైన ఎస్తోనియా, లాత్వియా, లిథువేనియాలు కూడా అగ్రరాజ్యానికి సంపూర్ణ మద్దతు తెలిపాయి.

వ్యతిరేక దేశాలేంటంటే.. నాటోలో కొన్ని దేశాలు మాత్రం ఇరాన్‌పై యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. స్పెయిన్ అయితే బహిరంగంగానే వాషింగ్టన్ వైఖరిని తప్పుబట్టింది. తమ సైనిక స్థావరాల నుంచి ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేయడానికి అంగీకరించలేదు. తర్వాత రక్షణాత్మక చర్యల కెసం వాడుకోవడానికి అనుమతించినా.. హర్ముజ్ జలసంధి తెరవడానికి సహకరించాలన్న ట్రంప్ పిలుపునకు మద్దతివ్వలేదు. దీంతో బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌కు ధైర్యం లేదంటూ ట్రంప్ విమర్శలు చేశారు. అంతటితో ఆగలేదు. బ్రిటన్ విమాన వాహక నౌకలను బొమ్మలతో పోలుస్తూ అవహేళన చేశారు.

పార్టీని సవ్యదిశలో నడిపిస్తే ఎంపిలు వెళ్లే వారుకాదు: అన్నా హజారే

అహల్యానగర్, మహారాష్ట్ర, ఏప్రిల్ 25: ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాఘవ్ చద్దాతో పాటు మరో ఆరు మంది రాజ్యసభ ఎంపీలు ఆ పార్టీని వీడిన విషయం తెలిసిందే. ఆప్‌కు గుడ్‌బై చెప్పిన ఆ ఎంపీలు బీజేపీలో చేరారు. అయితే ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త హన్నా హజారే మాట్లాడారు. ఒకవేళ ఆమ్ ఆద్మీ పార్టీ సరైన మార్గంలో పయనిస్తే, బహుశా రాఘవ్ చద్దాతో పాటు ఇతర ఎంపీలు కూడా పార్టీని వీడేవారు కాదు అని అన్నాహజారే అన్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రతి ఒక్కరికీ హక్కు ఉంటుందని, బహుశా ఆ ఎంపీలు ఏదైనా సమస్యను ఎదుర్కొని ఉంటారని, అందుకే వాళ్లు పార్టీ వీడినట్లు తెలుస్తోందన్నారు. మహారాష్ట్రలోని అహల్యానగర్ జిల్లాలో రిపోర్టర్లతో అన్నాహజారే మాట్లారు. అన్నాహజారేతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యనేత కేజ్రీవాల్ అవినీతి ఉద్యమం సాగించిన విషయం తెలిసిందే.

మణిపూర్‌లో మళ్లీ పెరిగిన ఉద్రిక్తతలు

ఇంఫాల్, ఏప్రిల్ 25: మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సీఎం నివాసం వద్దకు ర్యాలీగా వెళ్లేందుకు నిరసకారులు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులతో ఘర్షణ జరగడంతో బాష్పవాయు ప్రయోగించారు. ఈనెల 7న బిష్ణుపూర్ జిల్లాలో ఒక వ్యక్తి ఇంటిపై మోర్టార్ దాడి జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ దాడిలో ఇద్దరు చిన్న పిల్లలు మరణించగా, వారి తల్లి తీవ్రంగా గాయపడింది. దీంతో మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తాయి. శనివారం ఇంఫాల్‌లో మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆరు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడానికి సీఎం యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ నివాసం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో నిరసనకారులను చెదరగొట్టడానికి భద్రతా దళాలు బాష్పవాయువును ప్రయోగిం చారు. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించారు.

అనవసరంగా వివాదంలోకి లాగారు: మాజీ ఆర్మీచీఫ్ నరవణే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: పార్లమెంట్ వ

26-4Pg6exHMNWJQE.qxd:26-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1

గత ప్రభుత్వంలోని 11 మందికి ఎబివి నోటీసులు

ఎబి వెంకటేశ్వరరావు

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాత వార్తప్రతినిధి: ఏపీ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు గత ప్రభుత్వ హయాంలో తనపై జరిగిన చర్యలపై న్యాయపోరాటం ముమ్మరం చేశారు. పలువురు ఐపీఎస్ అధికారులు, కీలక వ్యక్తులకు ఈరోజు ఆయన పంపిన లీగల్ నోటీసులు ఐపీఎస్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తన పరువుకు భంగం కలిచారంటూ ఏకంగా 11 మందికి ఆయన పరువునష్టం నోటీసులు పంపారు. అక్రమ కేసులు బనాయించడం, తప్పుడు సమాచారాన్ని మీడియాకు లీక్ చేయడం ద్వారా తనను మానసిక వేదనకు గురిచేశారని ఆయన నోటీసుల్లో పేర్కొన్నారు. తన పరువుకు భంగం కలిగించినందుకు గాను రూ. కోటి నష్టపరిహారం చెల్లించాలని ఏబీవీ డిమాండ్ చేశారు. అప్పట్లో తప్పుడు ఆరోపణలతో తనను సస్పెండ్ చేయడమే కాకుండా, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన అధికారులే లక్ష్యంగా ఈ నోటీసులు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. నోటీసులు అందుకున్న వారిలో... గౌతమ్ సవాంగ్ (అప్పటి డీజీపీ), పీఎస్ఆర్ ఆంజనేయులు (అప్పటి ఇంటెలిజెన్స్ బాస్), రవిశంకర్ అయ్యన్నార్ (అప్పటి ఏడీజీ), పూడి శ్రీహరి (అప్పటి సీఎం జగన్ సీపీఆర్వో) తదితరులు.

చెట్టును ఢీకొట్టిన టాటా ఎసి వాహనం
ఇద్దరు వ్యక్తులు మృతి

మద్దిరాల ఏప్రిల్ 25 ప్రభాత వార్త: పండగ చేసుకుందామని కుటుంబ సభ్యులతో హైదరాబాద్ నుండి స్వంత గ్రామానికి ప్రైవేట్ వాహనం లో బయలుదేరి కొద్ది నిమిషాల్లో ఇంటికి చేరుతామనుకుంటున్న సమయంలో మృత్యువు వెంటాడి వాహనంచెట్టుకు డీ కొని టాటా ఏసీ వాహనం బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన విషాదకర సంఘటన మండలంలోని చెనేనేమిల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై వీరన్న తెలిపిన వివరాల ప్రకారం చిననేమిల గ్రామానికి చెందిన సూరారపు శంకర్ హైదరాబాద్ లో కూలీ పని చేసుకుంటూ తన కుటుంబం తో జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఇంటి దగ్గర దేవుడి పండగ చేసుకుందామని తన గ్రామానికి చెందిన దబ్బేటి రామ్మూర్తి కి చెందిన ట్రాలీ వాహనం నెంబర్ టి ఎస్ 29 టి ఎ 0221 గల వాహనం లో కుటుంబ సభ్యులతో బయలుదేరి శనివారం తెల్లవారు జామున సుమారు రెండు గంటల సమయంలో చిననేమిల గ్రా శివారులోని వేగంగా వచ్చి చెట్టుకు బలంగా డీ కొట్టి బోల్తా పడి శంకర్ బంధువైన కొమ్ము బాబా(18) కు బలంగా గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడని శంకర్ భార్య సూరారపు రాధ(30)కు తీవ్ర గాయాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినదని శంకర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు

పుత్తూరువద్ద ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుపతి,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి జిల్లా పుత్తూరు శివార్లలోని శిరుగు రాజపాలెం వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలయ్యాయి. పుత్తూరు మండలం శిరుగు రాజుపాలెం సమీపంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో చెన్నై జాతీయ రహదారిపై

తిరుపతి నుండి పుత్తూరు వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం రోడ్డుదాటుతున్న సమయంలో నాదముని తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రికి తరలించే లోపు అతను ప్రాణాలు కోల్పోయాడు. ద్విచక్ర వాహనదారులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని పుత్తూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదపు సంఘటనపై ఎస్ఐ బి.వెంకటలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి అనిత ఆన్‌లైన్ వేదికగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష!

అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసిన హోం మంత్రి

(నక్కపల్లి)రెడ్డు రోడ్డు, ప్రభాతవార్త)ఏప్రిల్ 25: వేసవికాలం నేపథ్యంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మార్చి నెలలో హోం మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్న హోం మంత్రి అనిత, అక్కడి నుంచే పాయకరావుపేట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. సింగపూర్‌లో అధ్యయన పర్యటనలో ఉన్నప్పటికీ, మంత్రి ఆన్లైన్ వేదికగా మరోసారి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా త్రాగునీటి సమస్య రాకూడదని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఎంపీడీవోలు బాధ్యత తీసుకుని పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. ఎక్కడైనా నీటి కొరత సమస్య తలెత్తిన వెంటనే ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. నాయకులు, అధికారులు పరస్పర సమన్వయంతో సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి అనిత పేర్కొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

తిరుపతి అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఆకస్మిక తనిఖీ: మంత్రి డోలా వీరాంజనేయస్వామి

తిరుపతి విద్య, ఏప్రిల్ 25 ప్రభాతవార్త పేద విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదిగి, సమాజంలో మంచి స్థానం సంపాదించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. శనివారం తిరుపతిలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సౌకర్యాలను సమీక్షించారు.ఈ సందర్భంగా సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మంత్రి నేరుగా మాట్లాడారు. హాస్టల్ వసతి, భోజన నాణ్యత, బోధన విధానం, లైబ్రరీ, స్టడీ మెటీరియల్ వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందిస్తున్న సదుపాయాలు సంతృప్తికరంగా ఉన్నాయని, కోచింగ్ బాగా ఉపయోగపడుతోందని అభ్యర్థులు వెల్లడించారు. కొంతమంది విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వం ఇస్తున్న సహాయం ఎంతో ప్రోత్సాహకరంగా ఉందని తెలిపారు.మంత్రి మాట్లాడుతూ, పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రత్యేక శిక్షణను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలోని అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ప్రస్తుతం 340 మందికి సివిల్స్ పరీక్షలకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తున్నామని వివరించారు. అదనంగా, మరిన్ని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్యాబ్‌ల సహాయంతో ఆన్‌లైన్ శిక్షణను కూడా అందిస్తున్నామని చెప్పారు.ఇక నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జర్మన్ భాషలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ శిక్షణ ద్వారా జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందే మార్గాన్ని ప్రభుత్వం సులభతరం చేస్తోందన్నారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ యువతను గ్లోబల్ స్థాయిలో పోటీకి సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.పేద విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చడం మాత్రమే కాకుండా, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. యువత అభ్యున్నతి రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన బలమని ఆయన పేర్కొన్నారు.ఈ తనిఖీ సందర్భంగా అధికారులు, సిబ్బంది మరియు అధ్యాపకులతో కూడా మంత్రి చర్చించి, సౌకర్యాల మెరుగుదల కోసం అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలని ఆదేశించారు.

శ్రీహరికోట తీరప్రాంత భద్రతపై ఐజీపి గోపినాథ్ జెట్టి సమీక్ష

- రాయదరువులో జెట్టి నిర్మాణానికి అడుగులు

శ్రీహరికోట, ఏఫ్రిల్ 25, ప్రభాతవార్త: మెరైన్ పోలీస్ ఐజీపి గోపినాథ్ జెట్టి శనివారం శ్రీహరికోట ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. దేశ రక్షణ రంగంలో అత్యంత కీలకమైన షార్ కేంద్రానికి సమీపంలో ఉన్న తీరప్రాంత భద్రతను మరింత పటిష్టం చేసే లక్ష్యంతో ఈ పర్యటన సాగింది. తొలుత ఆయన శ్రీహరికోట మెరైన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పరిధిలోని సిబ్బంది పనితీరును, పెట్రోలింగ్ విధానాలను అడిగి తెలుసుకున్నారు. తీర ప్రాంతంలో అపరిచిత వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, మత్స్యకారులతో సమన్వయం చేసుకుంటూ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన రాయదరువు ప్రాంతానికి చేరుకుని, అక్కడ నూతనంగా నిర్మించ తలపెట్టిన మెరైన్ జెట్టి నిర్మాణ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజీపి మాట్లాడుతూ.. మెరైన్ పోలీసుల బోట్లు నిలపడానికి, అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించడానికి సొంత జెట్టి సౌకర్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ స్థల పరిశీలనలో మత్స్యశాఖ అధికారులతో కలిసి సాంకేతిక అంశాలను చర్చించారు. జెట్టి నిర్మాణం వల్ల అటు పోలీసులకు, ఇటు స్థానిక మత్స్యకారులకు చేకూరే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక పంపి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, సూళ్లూరుపేట సీఐ ఎం.మురళీకృష్ణ, శ్రీహరికోట ఎస్ఐ భాను, మెరైన్ ఎస్ఐ, భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. శ్రీహరికోట భద్రత దృష్ట్యా సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు కూడా ఈ పర్యటనలో పాల్గొని, సముద్ర మార్గం ద్వారా ఎదురయ్యే సవాళ్ల మరియు అంతర్గత భద్రతా అంశాలపై ఐజీపితో చర్చించారు. తీరప్రాంత గ్రామాల్లోని ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించాలని ఐజీపి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

కోవూరు సిహెచ్‌సిలో అందుబాటులోకి అత్యాధునిక వైద్య పరికరాలు

కోవూరు, (నెల్లూరు), ఏప్రిల్ 25ప్రభాతవార్త : కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, కోవూరు ప్రజానీకం వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేద రోగుల పట్ల ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది మానవతా దృక్పథంతో సేవలు అందించాలన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు పాలనలో వైద్య ఆరోగ్య శాఖలో కూడా ఊహించని విధంగా మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. సీహెచ్‌సీలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు ఆమె లేబొరేటరీ, ఫార్మాసిస్ట్ స్టోర్, వార్డుల్లో స్వయంగా పరిశీలించి బాలింతలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి పండ్లు పంపిణీ చేశారు. ఈ పరిశీలనలో జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ పరిమళ, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, వీరేంద్రనాయుడు, సాయిరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, సురేష్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, వైద్యులు డాక్టర్ ఎస్‌కే సలావుద్దీన్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ జ్యోతిప్రభ, డాక్టర్ సురేష్ ,డాక్టర్ పద్మావతి, డాక్టర్ సరోజ, డాక్టర్ సంధ్య, స్టాఫ్ నర్సు ప్రసూనలత, తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో పట్టణాల్లో 106 చెరువులకు జలధార పరిధిలో మహార్దశ

విజయవాడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త ప్రతినిధి: దుర్భర స్థితిలో ఉన్న వివిధ పట్టణాల్లోని 106 చెరువులకు మహార్దశ పట్టనున్నది. అమృత్ 2.0 తో రూ.300 కోట్లతో చెరువుల మరమ్మతులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పనులను నాలుగు నెలల్లో పూర్తి చేయనున్నారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన జలధార-జలహారతి కార్యక్రమానికి వీటిని అనుసంధానించనున్నారు. పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అమృత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తోంది. . అమృత్ పథకంలో ఈ ఏడాది చెరువుల మరమ్మతు పనులను పురపాలక ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగానికి అప్పగించారు. చెరువుల్లో పూడికలు, పిచ్చిమొక్కల తొలగింపు, చెరువుగట్లను పటిష్టం చేయడం వంటి పనులు చేపట్టనున్నారు. అవకాశం ఉన్న చోట్ల చెరువు గట్లను కాలిబాటలుగా అభివృద్ధి చేయనున్నారు. చెరువుల చుట్టూ మొక్కలు పెంచి పార్కులుగానూ తీర్చిదిద్దనున్నారు. చెరువులో మురుగు నీటిని శుద్ధి చేసేందుకు అన్ని చోట్లా నీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో చెరువు పని కోసం రూ.280 కోట్లకుపైగా ఖర్చు చేస్తారు. పట్టణాల్లో 2500 కిలోమీటర్ల పొడవునా పచ్చదనం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. 123 నగరాలు, పట్టణాల్లో రోడ్లకు ఇరువైపులా 10 లక్షల వేప, తురాయి, రావి, వంటి మొక్కలు నాటనున్నారు. నగరాలు పట్టణాల్లో కొత్తగా 204 ఉద్యానాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. స్వచ్ఛాంధ్ర సంస్థ ఆధ్వర్యంలో 100, పుర, నగరపాలక సంస్థల తరపున 184 ఉద్యానాలను అభివృద్ధి చేయనున్నారు. డంపింగ్ యార్డులను పార్కులుగా అభివృద్ధి చేయాలన్న సీఎం ఆదేశాలతో మరో 20 ఉద్యానాలు ఏర్పాటు చేస్తారు

రైల్వేస్టేషన్‌లను పరిశీలించిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం (మన్యం జిల్లా), ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ఈ ఏడాది డిసెంబర్ నెలలోపు పార్వతీపురం, బెలగాం రైల్వే స్టేషన్లను అత్యాధునికంగా తీర్చి దిద్దడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం ఎమ్మెల్యే విజయచంద్ర రైల్వే డిఆర్ఎం లలిత్ బోహ్రాతో కలిసి పార్వతీపురం టౌన్, బెలగాం, నర్సిపురం రైల్వే స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్వతీపురం రైల్వే స్టేషన్లలో ఉన్న సమస్యలపై డిఆర్ఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పార్వతీపురంలో గల రెండు రైల్వే స్టేషన్లను యధావిధిగా ఉంచాలని డిఆర్ఎంను కోరడం జరిగిందని అన్నారు. అలాగే త్వరలోనే 60 కోట్ల నిధులతో ఆర్ఓబి బ్రిడ్జిని బెలగాం నుంచి మిగతా గ్రామాలకు కనెక్టింగ్ జరిగే విధంగా నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందని, దీనికి డిఆర్ఎం స్పందించారని అన్నారు. పార్వతీపురం రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే కొత్తవలస రైల్వే స్టేషన్ నుంచి గేటు దాటి వెళ్లడానికి ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దీనికి సంబంధించి ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డీఆర్ఎంను ఎమ్మెల్యే కోరారు. తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని డిఆర్ఎం హామీ ఇచ్చారు. మన ప్రాంతంలో రైల్వే స్టేషన్‌ను పరిశీలించడానికి రావాలని కోరిన వెంటనే వచ్చిన డిఆర్ఎం కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నర్సిపురం గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి డిఆర్ఎం స్పందించారని, జూన్ నెలకు ఈ సమస్య పరిష్కరించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం చినబోగిలి రైల్వే గేటును పరిశీలించారు. నూతనంగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిలో లైట్లు లేకపోవడం వల్ల ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, దీనికి లైట్లు ఏర్పాటు చేయడానికి డిఆర్ఎం హామీ ఇచ్చారు. అలాగే రైల్వేపరమైన కొన్ని సమస్యలపై, అలాగే రైల్వే స్టేషన్ల అభివృద్ధిపై ఎమ్మెల్యే డిఆర్ఎం కు తెలియజేయగా, ఆయన సానుకూలంగా స్పందించారు. దీంతో ఎమ్మెల్యేతో పాటు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఎస్టి కమిషన్ చైర్మన్

చెంచులకు పరికరాలు అందజేస్తున్న చైర్మన్

శ్రీశైలంప్రాజెకు ,ఏప్రిల్25,ప్రభాతవార్త శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను శనివారం నాడు ఏపి రాష్ట్ర ఎస్టి కమీషన్ చైర్మన్ సోలా బోజ్జిరెడ్డి శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై శ్రీశైల ంకు చేరుకున్నారు. ఆలయ రాజగో పురం వద్ద ఈఒ ఎం. శ్రీనివాసరావు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థ ప్రసాదములు అందజేసారు.తదుపరి శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు,శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను ఈఒ శ్రీనివాసరావు అందజేసారు. చెంచుల సమస్యలపై ఐటిడిఏలో సమావేశం:ఏపి ఎస్టి కమీషన్ చైర్మన్ సోలా బోజ్జిరెడ్డి శ్రీశైలం ఐటిడిఏ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మూడు జిల్లాలో ఉన్న చెంచుల సమస్యలను అడిగితెలుసుకున్నారు.తదుపరి చెంచులకు అవసరమైన పరికరాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కాకి లక్ష్మి,మల్లేశ్వరరావు,శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెకు ట అదికారి పి.వి.ఎస్.నాయుడు,ఏపిఓ సురేష్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

27న అన్ని జిల్లాల కేంద్రాల్లో నిరసన

వైఎస్సార్సీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి పిలుపు

విజయవాడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త ప్రతినిధి: పంచాయతీ రాజ్ శాఖలో పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలంటూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగంరాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు 18 కోట్ల 57 లక్షల పనిదినాలకి సంబంధించి రూ.1059 కోట్లు డిసెంబర్ నుంచి చెల్లించలేదని దీనితో ఉపాధి హామీ కూలీలు పూట గడవక తీవ్రంగా అల్లాడిపోతున్నారని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా పంచాయతీ రాజ్ పనులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని విమర్శించారు. వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

పద్మావతిశ్రీనివాసుల పరిణయ వేడుకలు ఆరంభం

తిరుమల,ఏప్రిల్ 25పభాతవార్తప్రతినిధి: కలియుగంలో వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన తొలిరోజుల్లో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన ఘట్టం నేటికీ తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు నిర్వహిస్తున్నారు. మూడురోజులుపాటుజరిగే ఈ పరిణయోత్సవాలు శనివారం సాయంత్రం కన్నులపండువగా మొదలయ్యాయి. తొలిరోజు సాయంత్రం మలయప్పస్వామి గజవాహనంపై ఆలయం నుండి ఊరేగింపుగా నారాయణగిరి ఉద్యానవనాలు చేరుకోగా శ్రీదేవిభూదేవులు పల్లకీపై మంగళవాయిద్యాల నడుమ చేరుకున్నారు. ఉద్యానవనంలోని కల్యాణవేదికపైకి మంగళవాయిద్యాలనడుమ వేంచేపుచేశారు. కల్యాణవేదిక వద్ద ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల,పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. కొలువు,ఎదురుకోలు, పూలబంతులాట ,నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపించడంతో భక్తులు కన్నులపండువగా వీక్షించి ముగ్దులయ్యారు. అక్కడ నుండి మంగళవాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, అర్చకులు, అధికారులు,భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇంధన కొరత లేకుండా అన్ని చర్యలు : సిఎం చంద్రబాబు



విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఇంధన కొరత లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.వ్యవసాయరంగంలో వినియోగించే యంత్రాలకు అవసరాలకు అనుగుణంగా డీజిల్ అందుబాటులో ఉంచుతామన్నారు. రాష్ట్రంలో ఇంధన కొరత అన్నివర్గాలను ఇబ్బందులకు గురిచేస్తోంది.కీలకంగా వ్యవసాయరంగంపై డీజిల్ కొరత ప్రభావం కన్పిస్తుంది. ఉమ్మడి గోదావరి,కృష్ణా జిల్లాల్లో డీజిల్ కొరత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తోంది. రబీ కోతలు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో డీజిల్ లభించక వరికోత యంత్రాలకు ఇబ్బంది ఏర్పడిందిజ అటు ఆక్వా రైతులు, ఇటు వాహనదారులు చమురు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 10 ఎకరాల వరి కోయాలంటే యంత్రం కనీసం 10 నుంచి 15 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. దీనికోసం రోజుకు 100 నుంచి 160 లీటర్ల డీజిల్ అవసరం అవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని బంకుల్లో స్టాక్ లేకపోవడంతో యంత్రాలు షెడ్లకే పరిమితమయ్యాయి. ఉన్నచోట కూడా ఒక్కొక్కరికి 50 లీటర్లకు మించి ఇవ్వడం లేదు. పలు జిల్లాల్లో పెట్రోల్ బంకులు మూతపడటంతో వాహనదారులు, రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో రాష్ట్రంలో తలెత్తిన ఇంధన కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యవరసర సమీక్షను నిర్వహించారు.సమస్యను తక్షణమే పరిష్కరించాల ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాలన్నారు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. సీఎం ఆదేశాలతో అధికారులు అప్రమత్తమయ్యారు. పౌరసరఫరాల శాఖ అధికారులు పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో చర్చించారు. స్టాక్ లేని బంకుల వివరాలను వెంటనే అందించాలని ఆదేశించారు. దీంతో రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ జిల్లాల అధ్యక్షులకు సమాచారం పంపింది. స్టాక్ సమస్య ఉన్న డీలర్లు టోల్‌ఫ్రీ నంబర్ 1967కు ఫోన్‌చేసి వివరాలు నమోదు చేయాలని పౌరసరఫరాల కమిషనర్ కోరారు. కాగా, గత ఏప్రిల్ కంటే 10 శాతం అదనపు ఇంధనాన్ని సరఫరా చేసేందుకు ఆయిల్ కంపెనీలు అంగీకరించాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి పేరం రవికుమార్ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదికను కమిషనర్‌కు సమర్పించేందుకు అసోసియేషన్ ప్రయత్నాలు చేస్తోంది.

మంత్రి అనిత ఆన్‌లైన్ వేదికగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష

అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసిన హోం మంత్రి అనిత

నక్కపల్లి/ అడ్డురోడ్డు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

వేసవికాలం నేపథ్యంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మార్చి నెలలో హోం మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్న హోం మంత్రి అనిత, అక్కడి నుంచే పాయకరావుపేట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. సింగపూర్‌లో అధ్యయన పర్యటనలో ఉన్నప్పటికీ, మంత్రి ఆన్లైన్ వేదికగా మరోసారి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా త్రాగునీటి సమస్య రాకూడదని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు 8వ పేజీలో

విశాఖలో ఏపీ గవర్నర్ పర్యటన

నేటి నుంచి 28 వరకు కార్యక్రమాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆదివారం నుంచి ఈ నెల 28 వరకు విశాఖపట్నం పర్యటనకు రానున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్ విభాగం షెడ్యూల్ విడుదల చేసింది. పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం విజయవాడ నుంచి విమానంలో బయలుదేరి విశాఖ చేరుకుంటారు. అక్కడి నుంచి నోవోటెల్ వరుణ్ బీచ్‌కు వెళ్లి రాత్రి బస చేయనున్నారు. ఏప్రిల్ 27న ఉదయం ఐఎన్ఎస్ డేగా ఎయిర్‌పోర్టుకు చేరుకుని భారత ఉపరాష్ట్రపతిని స్వాగతించనున్నారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో నిర్వహించే శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన తర్వాత 8వ పేజీలో

కూటమి పార్టీలో సఖ్యత ఉందా..!

ఎలమంచిలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని కూటమి ఏర్పడిన తర్వాత ఎలమంచిలి నుండి జనసేన పార్టీకి చెందిన సుందరపు విజయ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందారని అందరికీ తెలిసిన విషయమే. కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలవుతున్నా.. నియోజకవర్గంలో మాత్రం జనసేన, టీడీపీ ద్వితీయశ్రేణి నాయకుల మధ్య సర్దుబాటు జరగడం లేదన్న దానికి మైనింగ్ వ్యవహారమే ప్రధాన కారణంగా తెలుస్తుంది. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగుతూ వెళ్తున్నారు. అభివృద్ధి విషయంలో నియోజకవర్గం.. రాష్ట్రంలోనే అందరు దృష్టి పడే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ నిరుద్యోగ సమస్య తీర్చే విధంగా కంపెనీలు ఏర్పాటు చేసే దిశగా శంకుస్థాపన కూడా జరుగుతున్నాయి. కానీ మైనింగ్ ప్రధానంగా గ్రావెల్ సంబంధించి వ్యవహారంలో మాత్రం మేమంటే మేము అన్న వ్యవహారం జరుగుతుంది. నియోజకవర్గంలోని అక్రమ మైనింగ్ మైనింగ్ కార్యకలాపాలు తీవ్రస్థాయిలో జరుగుతున్నాయని మైనింగ్ మాఫియాతో కొంతమంది అధికారులు కుమ్మక్కయి భారీ స్థాయిలో అక్రమ డబ్బులు వసూలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తూ ఈ నేపథ్యంలో నియోజకవర్గ 'పెద్ద తమ్ముడు' వాట్సాప్ గ్రూపులో వైరల్ అవుతున్న సందేశాలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయంగా 8వ పేజీలో

జనసేన, టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య యుద్ధం -వాట్సాప్‌లో మైనింగ్ మాఫియాపై వైరల్ అవుతున్న 'పెద్ద తమ్ముడు' వ్యాఖ్యలు..

ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉప రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ పరిశీలించారు. వైస్ ప్రెసిడెంట్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, ప్రోటోకాల్ ఆఫీసర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఇతర అధికారులతో కలిసి ఆయన ఐఎన్ఎస్ డేగా వద్ద పర్యటించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించి అధికారు లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఉప రాష్ట్రపతి, గవర్నర్ వేచి ఉండేందుకు అనువుగా ఉన్న రూములను, ఇతర భద్రతాపరమైన అంశాలను సమీక్షించారు. అనంతరం ఏయూ శతాబ్ది వేడుకల వేదిక వద్దకు చేరుకొని అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. అక్కడ ముగ్గురు ప్రధాన ప్రముఖులతో పాటు, ఇతర ప్రముఖులు ఉంటారని దానికి తగ్గట్లు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రధాన 8వ పేజీలో

27న ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది వేడుకల ముగింపు సభ

విశాఖ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు, పార్కింగ్ సూచనలు

అందరికీ న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ అభిమతం

తర్లువాడ రైతులతో ఎమ్మెల్యే గంటా, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాఖలో టీడీపీలోకి యువ వ్యాపారవేత్త రాజ్ కిరణ్ చేరిక

భారీ బైక్ ర్యాలీతో హంగామా

మున్సిపల్ వార్డుల పునర్విభజనకు గడువు పెంపు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మున్సిపల్ వార్డుల పునర్విభజన (డిలిమిటేషన్) ప్రక్రియకు సంబంధించిన గడువును ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ సర్క్యులర్ జారీ చేసింది. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న ఫీల్డ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది ప్రస్తుతం 2027 జనగణన పనుల్లో నిమగ్నమై ఉండటంతో పునర్విభజన పనులు ఆలస్యమవుతున్నాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఏప్రిల్ 16 నుంచి 30 వరకు స్వీయ లెక్కింపుతో పాటు మే 1 నుంచి 30 వరకు ఇంటింటి సర్వే కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో వార్డుల పునర్విభజన గడువు షెడ్యూల్‌ను ప్రభుత్వం సవరించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం మే 17లోపు డ్రాఫ్ట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. మే 18 నుంచి 24 వరకు ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించనున్నారు. అనంతరం మే 25 నుంచి జూన్ 5 వరకు జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది. జూన్ 6 నుంచి 11 వరకు కలెక్టర్ నివేదిక సమర్పణ, జూన్ 12 నుంచి 23 వరకు తుది ఆమోద ప్రక్రియ కొనసాగుతుంది. చివరిగా జూన్ 24 నుంచి 26 వరకు గెజిట్‌లో తుది నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ప్రభుత్వం అధికారులు గడువులను కచ్చితంగా పాటిస్తూ, పనులను ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని ఆదేశించింది. ఏవైనా ఆలస్యం లేదా నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది.

సాగరతీరంలో హనుమాన్ శోభాయాత్ర

-ముగిసిన విజయోత్సవ వేడుకలు

ఏయూ చరిత్రలో వెంకట కృష్ణారావు

విశాఖపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాహిత సేవలో జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, విద్యా-ఆరోగ్య రంగాలలో విశిష్ట కృషి చేసిన దూరదృష్టి గల నాయకుడు డాక్టర్ మల్లవరపు వెంకట కృష్ణారావు సేవలు ఆంధ్రప్రదేశ్‌చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. కృష్ణారావు 1934 నుండి 1969 వరకు ఆంధ్రా యూనివర్శిటీ అకాడమిక్ సెనేట్ సభ్యుడిగా ఎన్నికై, దాదాపు మూడు దశాబ్దాల కు పైగా విశ్వవిద్యాలయ అభివృద్ధికి కీలక పాత్ర పోషించారు. ఈ కాలంలో ఆయన విద్యా విధానాలు, అకాడమిక్ ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారు. స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొన్న 8వ పేజీలో

సింహగిరికి పోటెత్తిన భక్తులు

విధి నిర్వహణకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో

పరవాడ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మృతి

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దిగ్భ్రాంతి

అనకాపల్లి, ఏప్రిల్ 25,ప్రభాతవార్త

అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పనిచేస్తూ, పరవాడ పి.ఎస్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కె.పి.ఆర్.వి.ఎన్.ప్రసాద్ శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రతి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది వారాంతపు రిపోర్టులు ఇచ్చేందుకు ప్రసాద్ సుజాతనగర్ నుండి అనకాపల్లికి తన బైక్‌పై బయలుదేరారు. సబ్బవరం మండలం ఇరువాడ వద్ద జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా, వెనుక నుండి వచ్చిన ఒక కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 2000 బ్యాచ్‌కు చెందిన ప్రసాద్ విశాఖపట్నం సిటీలో కానిస్టేబుల్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తన సుదీర్ఘ సర్వీసులో 2వ టౌన్, 4వ టౌన్ శాంతిభద్రతల విభాగం, హార్బర్, స్టీల్ ప్లాంట్, పెందుర్తి ట్రాఫిక్ విభాగాల్లో, ఎం.వి.పి.కాలనీ క్రైమ్, విశాఖపట్నం సిటీ స్పెషల్ బ్రాంచ్‌లో సమర్థవంతంగా పనిచేశారు. 2022 జిల్లాల విభజన అనంతరం అనకాపల్లి జిల్లాకు కేటాయించబడిన ఆయన, పరవాడ పీ.ఎస్ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించారు. క్షేత్రస్థాయిలో ముందస్తు సమాచారాన్ని సేకరించడంలో , విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవ జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణం. ఇటీవల ప్రసాద్ కుమారుడు చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా నగదు పురస్కారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆ ఆనందం మరువకముందే ఈ విషాదం చోటుచేసుకోవడం పట్ల తోటి ఉద్యోగులు, మిత్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఒక మంచి వ్యక్తిని, నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు భరోసా ఇచ్చారు.

దేశంలోని పరిశోధకులకు అండగా గీతం ప్రయోగశాలలు

జాతీయ స్థాయిలో ఐ-స్టెమ్‌తో అనుసంధానం

విశాఖపట్నం-ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఉన్న పరిశోధకులకు, స్టార్టప్‌లకు, పరిశ్రమలలోని నిపుణులకు గీతం విశ్వవిద్యాలయంలోని అత్యాధునిక పరిశోధనా సౌకర్యాలను అందుబాటులోకి తెస్తూ అండగా నిలిచేలా జాతీయ స్థాయిలో భాతర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం నెలకొల్పిన ఐ-స్టెమ్‌తో అనుసంధానం చేశారు. సాధారణంగా ఖరీదైన శాస్త్రీయ పరికరాల లభ్యత లేకపోవడం లేదా సుదీర్ఘ నిరీక్షణ వంటి సమస్యల వల్ల వివిధ విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు కుంటుపడుతుంటాయి. పరిశోధనలు చేసే సమయంలో ఖరీదైన పరికరాలు అందుబాటులో లేకపోవడం లేదా వాటి కోసం నెలల తరబడి వేచి ఉండటం అనేది శాస్త్రవేత్తలకు మరియు స్టార్టప్‌లకు పెద్ద అడ్డంకిగా మారుతోంది. ఈ సమస్యను పరిష్కరించి, అత్యాధునిక సాంకేతికతను అందరితో పంచుకోవడానికి దేశంలోని ప్రముఖ విద్యాలయాలలో ఆధునిక శాస్త్ర పరికరాల జాబితాను ఐ-స్టెమ్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉంచుతున్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పరిశోధనలను ప్రోత్సహించడానికి కోట్లాది రూపాయల వ్యయంతో మూర్తి ల్యాబ్స్‌ను నెలకొల్పింది. ఈ ప్రయోగశాలలో లేజర్‌స్కానింగ్ మైక్రోస్కోప్, ఫిజికల్ ప్రాపర్టీ మెజర్మెంట్ సిస్టమ్, ఎఫ్.ఈ.ఎస్.ఈ.ఎం, 500 ఎమ్‌హెచ్-జెడ్, ఎస్.ఎమ్.ఆర్, ఎల్.సి.హెచ్.ఆర్.ఎమ్.ఎస్ ఎక్సరే డిఫ్రాక్షన్, అడ్వాన్స్‌డ్ 8వ పేజీలో

మంత్రి అనిత ఆన్‌లైన్ వేదికగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష

7వ పేజీ తరువాయి ..

అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఎంపీడీవోలు బాధ్యత తీసుకుని పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. ఎక్కడైనా నీటి కొరత సమస్య తలెత్తిన వెంటనే ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. నాయకులు, అధికారులు పరస్పర సమన్వయంతో సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి అనిత పేర్కొన్నారు.

దేశంలోని పరిశోధకులకు అండగా గీతం ప్రయోగశాలలు

7వ పేజీ తరువాయి ..

3డి ప్రింటర్లు వంటి అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిని ఇకపై ఐ-స్టెమ్ పోర్టల్ ద్వారా దేశంలోని ఇతర విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, పరిశ్రమల నిపుణులు ఎవరైన ఆన్‌లైన్‌లో తమకు కావాల్సిన పరికరాల లభ్యతను ఐ-స్టెమ్ వెబ్‌సైట్ లో తనిఖీ చేసి నేరుగా స్లాట్‌లను రిజర్వ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. నిపుణులైన సాంకేతిక సిబ్బంది పర్యవేక్షణలో ఈ సేవలు అందించబడతాయి. తద్వారా నాణ్యమైన ఫలితాలను పొందవచ్చు. శాస్త్రీయ వనరుల వినియోగాన్ని పారదర్శకం చేయడం ద్వారా దేశంలో సాంకేతిక విప్లవాన్ని వేగవంతం చేయడమే తమ లక్ష్యమని గీతం ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గీతంలో ఉన్న నిపుణులైన సాంకేతిక సిబ్బంది ఈ పరికరాలను నిర్వహించడంలో మరియు డేటా సేకరణలో బయట పరిశోధకులకు పూర్తి సహకారం అందిస్తారు. ఖచ్చితమైన విశ్లేషణాత్మక డేటా అవసమైన వారు, స్వంతంగా ఖరీదైన ప్రయోగశాలలు ఏర్పాటు చేసుకోలేని నవతరం వ్యాపార వేత్తలకు గీతం ప్రయోగ శాలలలు అండగా నిలువనున్నాయి. ఇప్పటికే ఆన్‌లైన్ ఐ-స్టెమ్ పోర్టల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సహ ఇతర రాష్ట్రాలకు చెందిన వందలాది మంది పరిశోధకులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటూ ఉండటం విశేషం.

సింహగిరికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం శనివారం నాడు ఆధ్యాత్మిక ఉత్సాహంతో పరవశించింది. అప్పన్న కొండపై భక్తుల రద్దీ నెలకొన్నప్పటికీ, దేవస్థానం పకడ్బందీ ఏర్పాట్లతో భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే భక్తులు సింహగిరికి పోటెత్తారు. "జై వరాహ నృసింహ! జై సింహాద్రి అప్పన్నా!" అనే నామస్మరణతో గిరిశిఖరం మారుమోగింది. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో అలరారుతూ, విశేషమైన చందనోత్సవ వాతావరణాన్ని తలపించింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. డిప్యూటీ ఈఈ హరి, శానిటరీ ఏఈఓ పంతం శ్రీనివాస్, ఏఈ తిరుపతిరావులతో కూడిన బృందంతో కలిసి ఆయన ఆలయ పరిసరాలను నిరంతరం తనిఖీ చేశారు. ఫిజికల్లీ ఛాలెంజ్ పీపుల్స్‌కి, వృద్ధుల కోసం బ్యాటరీ కార్లను బస్టాండ్ వద్దే అందుబాటులో ఉంచారు. ఈఓ స్వయంగా భక్తులతో మాట్లాడి దర్శనం, నిత్య అన్నప్రసాదం, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడంతో అధికారుల బృందం హర్షం వ్యక్తం చేసింది. క్యూలైన్లలో వాలంటీర్ల ద్వారా తాగునీరు, పాలు, మజ్జిగ పంపిణీ చేశారు.

ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

7వ పేజీ తరువాయి ..

వేదిక, అనుసంధాన వేదికలు, గ్రీన్ రూమ్లు, పెవిలియన్ వద్ద జరుగుతున్న పనులను చూశారు. ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

సాయంత్రం తర్లువాడ వద్ద ఏర్పాట్ల పరిశీలన

శనివారం సాయంత్రం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ వద్ద జరుగుతున్న శంకుస్థాపన ఏర్పాట్ల పనులను పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి అక్కడ జరుగుతున్న పనులను చూశారు. తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇతర అధికారులు వారితో పాటు పాల్గొన్నారు.

ఏయూ చరిత్రలో వెంకట కృష్ణారావు

7వ పేజీ తరువాయి ..

ఆయన, స్వాతంత్ర్యం అనంతరం కూడా ప్రజా సేవను కొనసాగించారు. సంయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య, ఆరోగ్యం, హరిజన సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి, సామాజిక సమానత్వం, విద్యా విస్తరణకు విశేష కృషి చేశారు. ముఖ్యంగా పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమైనవి. ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఆయన చేసిన మరో ముఖ్య సేవగా, ప్రముఖ విద్యావేత్త సర్ సీఆర్ రెడ్డి గారిని 1935- 36 సంవత్సరాలలో రెండోసారి వైస్- చాన్సలర్గా తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇది విశ్వవిద్యాలయం విద్యా ప్రగతికి మైలురాయిగా నిలిచింది. డాక్టర్ మల్లవరపు వెంకట కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ విద్యా, వైద్య రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహనీయులు. ఆయన ఆంధ్రా మెడికల్ కాలేజీ తొలి బ్యాచ్ విద్యార్థి లలో ఒకరిగా నిలిచారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా దేశభక్తితో పోరాడుతూ రాజకీయ ఖైదీగా జైలులో ఉండగానే తన పరీక్షలను రాయడం ఆయన అచంచల సంకల్పానికి నిదర్శనం.ఆయన కుటుంబం కూడా విద్యా, సేవా రంగాల్లో ప్రముఖ పాత్ర పోషించింది. ఆయన కుమారుడు డా. శ్రీరాం కేజీహెచ్ సూపరింటెండెంట్గా సేవలందించారు. మరో కుమారుడు డా.ఆనంద మోహన్ విద్యుత్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్గా విశిష్ట సేవలు అందించారు. డా.మధుసూదన్ రాజకీయ శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్గా ఉన్నారు. అదేవిధంగా ఆయన మేనల్లుడు చల్లా రామకృష్ణ ఆంధ్రా యూనివర్శిటలో జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ప్రొఫెసర్గా సేవలందిస్తున్నారు. డాక్టర్ కృష్ణారావు గారి కుటుంబం విద్య, సేవా భావం, దేశభక్తి వంటి విలువలను తరతరా లకు అందిస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. వైద్య రంగంలో కూడా ఆయన విశేష సేవలు అందించారు. ఆయన స్థాపించిన రంగరాయ మెడికల్ కాలేజీ ఆంధ్రప్రదేశ్లో ప్రముఖ వైద్య విద్యాసంస్థగా నిలిచి, అనేక మంది వైద్యులను తయారు చేస్తోంది. అదేవిధంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్కు గౌరవ ప్రధాన వైద్య అధికారిగా సేవలందించి, విద్యార్థులు, సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణలో సహకరించారు. మొత్తానికి, డాక్టర్ మల్లవరపు వెంకట కృష్ణారావు స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాసేవకుడిగా, విద్యాఆరోగ్య రంగాల అభివృద్ధి దిశగా కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా గుర్తింపుపొందారు. ఆయన సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి.

సాగరతీరంలో హనుమాన్ శోభాయాత్ర

గాజువాక, ఏప్రిల్ 25,ప్రభాతవార్త :

విశాఖ సాగర తీరం హనుమాన్ నామస్మరణతో మారుమోగింది. శ్రీ హనుమాన్ విజయోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శోభాయాత్ర కనులపండువగా సాగింది. బీచ్ రోడ్డులో జరిగిన ఈ ఊరేగింపులో భక్తులు భారీగా పాల్గొని 'జై శ్రీరామ్.. జై హనుమాన్' అంటూ నినాదాలు చేశారు. డీజే పాటలు, కళాకారుల విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలు యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి బీజేపీ రాష్ట్ర నాయకులు పి.వి.ఎన్.మాధవ్, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీశ్రీ శ్రీనివాసానందస్వామి, ఇరవై సూత్రాల అమలు కమిటీ చైర్మన్ దినకర్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాజువాక బీజేపీ కన్వీనర్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు తదితరులు అతిథులను మర్యాద పూర్వకంగా కలిసి యాత్ర విశేషాలను వివరించారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

అందరికీ న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ అభిమతం

ఆనందపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

గూగుల్ డేటా సెంటర్ కోసం భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం చెప్పినట్టుగా పరిహారం అందజేశామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తో కలిసి శనివారం ఆనందపురం మండల కార్యాలయంలో తర్లువాడ రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు విన్నవించిన ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్నెల్లుగా భూసేకరణకు ఎంతగానో సహకరించారని, ఇచ్చిన అన్ని హామీలూ నెరవేర్చాలన్నదే ప్రభుత్వ అభిమతమన్నారు. పరిశ్రమలు స్థాపించే వారితో పాటు భూములిచ్చిన రైతులు కూడా ఆనందంగా ఉండేలా పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్దేశించారని.. దాని ప్రకారం మెరుగైన ప్యాకేజీ ఇచ్చామని పేర్కొన్నారు. సబ్ రిజిస్ట్రార్ ధరను పెంచడమే కాకుండా, ఎక్కడా లేని విధంగా ఎకరాకు 20 సెంట్లు భూమిని కూడా ఇస్తున్నామన్నారు. అలాగే ఆక్రమణదారులకు పరిహారం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. సి.ఎల్.డి.పి. కింద 3 సెంట్ల ఇళ్ల స్థలాలు.. ఆలయ అభివృద్ధికి నిధులు.. వంటి అంశాలను ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ నివేదిస్తారని చెప్పారు. గ్రామసభలు నిర్వహించి, అర్హులందరికీ న్యాయం చేసే విధంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన గంటా

తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తో కలిసి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఇంకా రెండు రోజుల సమయమే ఉన్నందున త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే హైవే నుంచి సభా వేదిక వరకు వాహనాలు వెళ్లడానికి చేపట్టిన రోడ్డు నిర్మాణం దాదాపు పూర్తయ్యింది. పెద్దసంఖ్యలో కార్లు పార్క్ చేసుకోవడానికి పార్కింగ్ స్థలాన్ని కూడా సిద్ధం చేశారు. మరోవైపు తాత్కాలిక టెంట్ లలో చురుకుగా పనులు జరుగుతున్నాయి. టీవీ స్క్రీన్లు.. వెయ్యి మంది ప్రతినిధులు కూర్చోవడానికి తగ్గట్టు సభా స్థలిలో ఏర్పాట్లు చేశారు. జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, ఏసీపీ అప్పలరాజు పాల్గొన్నారు.

విశాఖలో ఏపీ గవర్నర్ పర్యటన

7వ పేజీ తరువాయి ..

ఉపరాష్ట్రపతికి వీడ్కోలు పలికి తిరిగి హోటల్‌కు చేరుకుంటారు. ఏప్రిల్ 28న సాయంత్రం విశాఖపట్నం నుంచి విజయవాడకు తిరుగు ప్రయాణం చేసి, లోక్ భవన్‌కు చేరుకుంటారు. గవర్నర్ 'జెడ్ ప్లస్' భద్రత కేటగిరీలో ఉన్నందున పర్యటన సందర్భంగా విశాఖపట్నంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు.

ఎన్.బి.ఎం లా కాలేజ్ విద్యార్థి జయధ్వజం

హిమబిందుకు అనుబంధ కళాశాలలలో ఉత్తమ ప్రతిభా విద్యార్థి అవార్డు

విశాఖపట్నం - ఏప్రిల్ 25, ప్రభాతవార్త

న్యాయ విద్యలో అగ్రగామిగా నిలుస్తున్న ఎన్బీఎం లా కాలేజ్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థిని గుమ్మల హిమ బిందు అన్ని అనుబంధ కళాశాలలలో ఉత్తమ ప్రతిభా విద్యార్థిగా (బెస్ట్ మెడిటోరియస్ స్టూడెంట్) అవార్డు అందుకుంది.ఈ అవార్డు కళాశాలకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా సీతమ్మధారలోని కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘన సత్కార సభ నిర్వహించారు. కళాశాల డీన్ డి.వి.రమణ, ప్రిన్సిపాల్ డా.బి.గాయత్రిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థి హిమబిందును ఘనంగా సత్కరించారు.కళాశాల సాధించిన విజయాల్లో విద్యార్థుల కృషి కీలకమని నిర్వాహకులు పేర్కొన్నారు.

కూటమి పార్టీలో ..

7వ పేజీ తరువాయి ..

మారాయి. ఈ సందేశాల్లో మైనింగ్ మాఫియా వ్యవహారంపై అవసరమైతే ఎంతవరకైనా వెళ్లి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొనడం విశేషం. ఈ పరిణామం కూటమి పార్టీలో అంతర్గత చర్చలకు దారితీస్తుంది. రాష్ట్రంలోని పవన్ కళ్యాణ్ నారా చంద్రబాబు నాయుడు నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించింది. ఎలమంచిలి నియోజకవర్గానికి సంబంధించి కూటమి పార్టీలో సఖ్యత లేదనేది స్పష్టంగా కనిపిస్తుంది. కానీ రెండు రోజుల నుండి వాట్సాప్‌లో నియోజవర్గ 'పెద్ద తమ్ముడు' ఒక సందేశాన్ని వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసిన సందేశం పెట్రేగిపోతున్న మైనింగ్ మాఫియా సందేశం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. మరి అగ్ర నేతలు ఈ వ్యవహారంపై జోక్యం చేసుకొని వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్లతో కూటమి పార్టీ ఇమేజ్ దెబ్బ తినే విధంగా ఉండటానికి గ్రహించి వాట్సాప్ గ్రూపులో కాకుండా అంతర్గతంగా చర్చించుకునే విధంగా చర్యలు చేపడతారని పలువురు చర్చించుకుంటున్నారు.

విశాఖలో టీడీపీలోకి యువ వ్యాపారవేత్త రాజ్ కిరణ్ చేరిక

విశాఖపట్నం - ఏప్రిల్ 25, ప్రభాతవార్త

విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ సమక్షంలో యువ వ్యాపారవేత్త సత్యాడ రాజ్ కిరణ్ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయనకు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సత్యం జంక్షన్ నుంచి పోర్ట్ సాలిగ్రామపురం వరకు సుమారు 550 మంది యువకులతో నిర్వహించిన ఈ ర్యాలీకి ఎంపీ శ్రీభరత్ ప్రారంభం పలికారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాజ్ కిరణ్ ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో, పార్టీ పట్ల విధేయతతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. యువ నాయకత్వానికి టిడిపి ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని, రాజకీయాల్లో ఓర్పు, పట్టుదల కీలకమని సూచించారు. టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్ మాట్లాడుతూ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు త్వరలో శంకుస్థాపన జరగనుందని, భోగాపురం విమానాశ్రయం పనులు కూడా వేగంగా సాగుతున్నాయని తెలిపారు. పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు నచ్చే పాలన టిడిపి అందిస్తోందని, కూటమి ప్రభుత్వ నిర్ణయాలకు యువత ఆకర్షితులవుతున్నారని అన్నారు. విజయనగరం డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించగలిగేది కూటమి ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

27న ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది వేడుకల ముగింపు సభ

విశాఖపట్నం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న యూనివర్సిటీ శతాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి, ఏపీ ముఖ్యమంత్రి, గవర్నర్, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌తోపాటు ఇతర వీవీఐపీలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో భారీ జనసమీకరణ ప్రముఖుల భద్రత దృష్ట్యా నగర పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

ముఖ్యమైన ఆంక్షలు, మార్గ మార్పులు

నిరోధిత ప్రాంతం.. మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ జంక్షన్ నుండి మద్దిలపాలెం ఆర్చ్ వరకు ఇరువైపులా సాధారణ వాహనాలకు ఏప్రిల్ 26వ తేదీ ఉదయం 9 గంటల నుండి 27వ తేదీ రాత్రి 10 గంటల వరకు అనుమతి లేదు.

ట్రాఫిక్ నిలుపుదల..

వీవీఐపీల రాకపోకల సమయంలో సిరిపురం జంక్షన్, పార్క్ హోటల్, జోడుగుళ్ళపాలెం వంటి ప్రధాన కూడళ్లలో కొద్ది సమయం ట్రాఫిక్ నిలిపివేయబడుతుంది. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు.

భారీ వాహనాల మళ్లింపు

శ్రీకాకుళం, విజయనగరం వైపు నుండి వచ్చే భారీ గూడ్స్ వాహనాలు ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా మళ్లించబడతాయి.

పార్కింగ్ కేటాయింపులు.. వి.వి.ఐ.పి ప్రముఖులు:

సిరిపురం జంక్షన్, రూరల్ ఎస్పీ బంగ్లా రోడ్డు ద్వారా వెనుక గేటు వద్ద దిగి, కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద పార్కింగ్ చేయాలి.

వీఐపీ పాస్ ఉన్నవారు..

భాస్కర్ హాస్టల్ (పి 1) గ్రౌండ్ ఇంజనీరింగ్ కాలేజీ న్యూ గ్రౌండ్ (పి 3) వద్ద పార్కింగ్ చేయాలి.

మీడియా..

భాస్కర్ హాస్టల్ గ్రౌండ్ పైన గల నిర్ణీత ప్రదేశం (పి 2)లో పార్కింగ్ చేయాలి.

విద్యార్థులు ఇతరులు

అనకాపల్లి, గాజువాక నుండి వచ్చే బస్సులు పిఠాపురం కాలనీ రోడ్డు (పి 9) వద్ద, శ్రీకాకుళం/ విజయనగరం నుండి వచ్చే బస్సులు ఏయూ న్యూ గ్రౌండ్ (పి 4, పి 5), సమత హాస్టల్ (పి 6) మెటా హాస్టల్ (పి 7) ఆవరణలో పార్కింగ్ చేయాలి.

ముఖ్య గమనిక

వేదుకలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డులు (ఐడి కార్డ్) ధరించాలి. సభా ప్రాంగణంలోకి మొబైల్ ఫోన్లు మినహా ఎటువంటి ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు. నగరవాసులు, విద్యార్థులు పోలీసుల సూచనలను పాటించి, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

మే 9న రాష్ట్రవ్యాప్తంగా మెగా లీగల్ అవగాహన కార్యక్రమాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు న్యాయంపై అవగాహన పెంపొందించేందుకు మే 9న రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో లీగల్ అవగాహన సదస్సులు నిర్వహించ నున్నారు. జిల్లా న్యాయసేవా సంస్థలు (డిఎల్ఎస్ఎ) ఆధ్వర్యంలో గ్రామాల నుంచి పట్టణాల వరకు ఈ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణ యించారు. రాష్ట్ర స్థాయిలో న్యాయాధికారులు, జిల్లా న్యాయమూర్తులు పాల్గొనే వర్చువల్ సమావేశం కూడా నిర్వహించనున్నారు. న్యాయ సేవలను ప్రజలకు చేరువ చేయడం, సులభంగా న్యాయం అందించే మార్గాలపై చర్చించ నున్నారు. పారా లీగల్ వాలంటీర్లు (పిఎల్వి), లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ (ఎల్ఎడీసీ) సభ్యుల ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు న్యాయ సహాయం, అవగాహన కల్పించనున్నారు. ముఖ్యంగా మహిళలు, బలహీన వర్గాల హక్కులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక భద్రత సంహిత (బిఎన్ ఎస్ఎస్) వంటి చట్టాలపై ప్రజలకు అవగా హన కల్పించడంతో పాటు, గృహహింస నిరోధక చట్టం, సెక్షన్ 498ూ వంటి అంశాలపై కూడా వివరాలు తెలియజేయనున్నారు. చిన్నపాటి వివాదాలను కోర్టులకు వెళ్లకుండా 'మధ్యవర్తిత్వం' (మెడియేషన్) ద్వారా పరిష్కరించుకోవాలనే అంశంపై కూడా ప్రజలకు సూచనలు ఇవ్వను న్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఆదివాసి పవిత్ర ప్రదేశాలను కాపాడుకోవాలి

200 ఏళ్ల వయసున్న చింతమానుకు పూజలు - పి.మల్లిఖార్జునరావు, ఎపి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఆదివాసీ పవిత్ర ప్రదేశాలను కాపాడుకోవాలి అని ఎపి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి మల్లిఖార్జునరావు కోరారు. శుక్రవారం ఆయన సిఫా ట్రస్ట్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒల నేతృత్వంలో అల్లరి సీతారామరాజు జిల్లా లో చింతపల్లి మండలం లంబసింగి పంచాయతీ నూతిబంద, రావి మాను పాకల, కొయ్యూరు మండలం డొనూరు వద్ద ఉన్న పవిత్ర ప్రదేశాలను సుందర్సించారు. నూతిబంద వద్ద ఉన్న అరవై ఏళ్ల నాటి నేరేడు వృక్షాలను సందర్శించి ఆదివాసీలు తమ సంస్కృతిక విధానంలో పూజలు నిర్వహించారు. అదే విధంగా రావి మాను పాకల గ్రామం వద్ద ఉన్న 60 సంవత్సరాల నాటి మామిడి వృక్షం దగ్గర, డొనూరు వద్ద ఉన్న 200 సంవత్సరాల చింత మాను దగ్గర ఆయా ఆదివాసీల ఆచారం ప్రకారం పవిత్ర పూజలు నిర్వహించారు. మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఆదివాసీల పవిత్ర ప్రదేశాలను భవిష్యత్తు తరాల కోసం పదిలంగా ఉంచాలని కోరారు. మూడు గ్రామాల్లోనే కాదు ప్రతి ఆదివాసీ గ్రామాల వద్ద ఉన్న పవిత్ర ప్రదేశాలను పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజు, చింతపల్లి డిఎఫ్ఒ వైవి నరసింహారావు, ఎఫ్ ఆర్ ఒ బి అప్పారావు, డొనూరు ఎస్ఒ జి అనీల్ కుమార్, సిఫా ట్రస్ట్ సిఇఒ డా.శశిప్రభ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, అటవీ శాఖ సిబ్బంది, సిఫా ట్రస్ట్, అటవీ శాఖల సిబ్బంది, ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పాలీసెట్--2026

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పాలిసెట్ -2026 ప్రవేశ పరీక్ష విజయవంతంగా నిర్వహించబడింది. డా. కె.వి. రమణ, ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, కంచరపాలెం, విశాఖపట్నం మరియు జిల్లా సమన్వయకర్త,ూూజుు--2026 మాట్లాడుతూ, విశాఖపట్నం జిల్లాలో 95.66% హాజరు నమోదైందని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక మంది విద్యార్థులు పరీక్షకు హాజరైన జిల్లాగా విశాఖపట్నం నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 44 పరీక్షా కేంద్రాలలో 14,759 మంది అభ్యర్థులు కేటాయించగా, 14,118 మంది హాజరయ్యారు. కేవలం 641 మంది గైర్హాజరు అయ్యారు. అదేవిధంగా, బాలుర హాజరు శాతం 95.69% కాగా, బాలికల హాజరు శాతం 95.61%గా నమోదైంది.

విశాఖ-పార్వతీపురం రైల్వే మార్గంపై డీఆర్ఎం సమగ్ర తనిఖీలు

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా విశాఖ పట్నం- పార్వతీపురం రైల్వే సెక్షన్‌లో శనివారం సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సీనియర్ డివిజనల్ ఇంజినీర్ ఎం.వి.రమణ, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ ఎ.అవినాష్ తదితర అధికారులు పాల్గొన్నారు. బొబ్బిలి, పార్వతీపురం, పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాలు, మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, వెయిటింగ్ హాల్స్, రిజైరింగ్ రూమ్స్, బుకింగ్, పార్సెల్ కార్యాలయాలు, ఫుడ్ కోర్ట్ ప్రాంతాలను సమీక్షించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలిస్తూ, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు, పార్కింగ్ ప్రాంతాలు, స్టేషన్ భవనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. సీతానగరం వద్ద నిర్మాణంలో ఉన్న లిమిటెడ్ హైట్ సబ్‌వే పనులను పరిశీలించడంతో పాటు, ఆర్‌వీ-285 లెవల్ క్రాసింగ్ వద్ద భద్రతా ఆడిట్ నిర్వహించారు. గేట్‌మన్‌తో మాట్లాడి భద్రతా నియమాల అమలు గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్వతీపురం ఎమ్మెల్యే బోనేలా విజయ చంద్రతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు డీఆర్ఎంను కలిసి పలు రైల్వే సమస్యలను వివరించారు. రైల్వే సిబ్బందితో కూడా సమావేశమై పనితీరు, నిర్వహణ విధానాలు, సమస్యలను తెలుసుకుని భద్రతా

చంద్రపాలెం హైస్కూల్ మైదానం పనులు పరిశీలించిన గంటా

3 నెలల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి తేవాలని ఆదేశం

మధురవాడ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి చంద్రంపాలెం హైస్కూల్ క్రీడా మైదానం పనులు పూర్తి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. శనివారం ఆయన చంద్రంపాలెం హైస్కూల్‌ను సందర్శించారు. మైదానం చుట్టూ నిర్మించిన డ్రెయిన్లు పరిశీలించి, వాటిలో చేరే నీరు హైస్కూల్ వెనుక ఉన్న గెడ్డలోకి మళ్లిస్తామని కాంట్రాక్టరు చెప్పారు. అయితే జీవీఎంసీ ప్రధాన డ్రెయిన్ లోకి మళ్లిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని..సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే గంటా సూచించారు. వర్షమొస్తే హైస్కూల్ మైదానమంతా జలమయమై విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పరిష్కారానికి గంటా శ్రీనివాసరావు, ఆయన తనయుడు గంటా రవితేజ ప్రత్యేక దృష్టి సారించిన విషయం విదితమే. హైస్కూల్ ను సందర్శించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కూడా దీన్ని మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో సీఎస్ఆర్ కింద మైదానం పనులను దివీస్ యాజమాన్యం చేపట్టేలా ఏర్పాటు చేసి 3 నెలల క్రితం ఈ పనులు ప్రారంభించారు. మైదానం చదును, డ్రెయిన్ల నిర్మాణం, తదితర పనులు వేగంగా జరుగుతున్నాయి. మైదానంలో సెంట్రల్ స్టేజి ప్రతిపాదన, హైస్కూల్ లో సౌకర్యాల గురించి చర్చించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణపు పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. 3 నెలల్లో పూర్తయ్యేలా బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని గంటా చెప్పారు. 2026 – 2027 విద్యా సంవత్సరం నుంచి క్రీడా మైదానం, ఫుట్ ఓవర్ బ్రిడ్జి రెండూ విద్యార్థులకు అందుబాటులోకి రావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, మాన్యాల సోంబాబు, గరే గుర్నాథ్, దాసరి శ్రీనివాస్, మామిడి దుర్గారావు, నాగోతి సూర్య ప్రకాష్, పిల్లా రాము, పోలిశెట్టి నాగేశ్వరరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి శివాజీ, లొడగల అప్పారావు, ఈగల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే సుస్థిర భవిష్యత్తు

విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో అవగాహన సదస్సు

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

ప్రస్తుత కాలంలో పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టి, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా. వై. శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'భారత్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ 2026'ను పురస్కరించుకుని శనివారం కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో 'సస్టైనబిలిటీ' (సుస్థిరత్వం)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణాన్ని రక్షించే మూడు ముఖ్య సూత్రాలైన తగ్గించడం,పునర్వినియోగం, రిసైక్లింగ్ ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 170 మంది విద్యార్థులు మూడు బాణాల ఆకారంలో (సస్టైనబిలిటీ చిహ్నం) నిలబడి వినూత్నంగా సందేశాన్ని అందించారు. సమాజం స్థిరత్వ చర్యలను అనుసరించడం ద్వారానే కాలుష్యరహిత వాతావరణం సాధ్యమని చాటిచెప్పారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎస్.సత్యలక్ష్మి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 10 మంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

తుంగ్లం గ్రామంలో పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ సంతోషి మాత ఆలయానికి భక్తులు తమవంతు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం మింది ప్రాంతానికి చెందిన వైద చంద్రశేఖర్, లక్ష్మీ ప్రసన్న దంపతులు శనివారం భారీ విరాళాన్ని అందజేశారు. రూ.1,00,000 (లక్ష రూపాయలు) నగదును తుంగ్లం గ్రామ అభివృద్ధి యువజన సేవా సంఘం కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామమన్నారు. అనంతరం దాతలను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

హెచ్ఎస్ఎల్‌కు 'డిజిటల్ పరివర్తన' పురస్కారం

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

నౌక నిర్మాణ రంగంలో అత్యాధునిక డిజిటల్ సంస్కరణలను అమలు చేస్తున్న విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) ప్రతిష్ఠాత్మక పుర స్కారాన్ని దక్కించుకుంది. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'పీఎస్ఈ ఎక్సలెన్స్ అవార్డ్స్-2026' వేదుకలో హెచ్ఎస్ఎల్‌కు ఈ గౌరవం లభించింది. షిప్‌యార్డ్‌లో 'శాప్ ఎస్/4 హానా' వంటి అత్యాధునిక సాఫ్ట్‌వేర్లను విజయవంతంగా ప్రవేశ పెట్టడంతో పాటు, కీలకమైన డిజిటల్ సంస్కరణలు చేపట్టినందుకు గాను 'ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్' విభాగంలో ఈ అవార్డు లభించింది. హెచ్ఎస్ఎల్ తరపున ఐటీ ఈఆర్‌పీ విభాగం డీజీఎం టీవీవీఎన్‌బీ సూర్యనారాయణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఇంటిగ్రేటెడ్ డిజిటల్ విధానాల ద్వారా పనితీరులో పారదర్శకత, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం వంటి మార్పులు సంస్థను మరింత బలోపేతం చేశాయని అధికారులు పేర్కొన్నారు. 'డిజిటల్ ఇండియా' లక్ష్యాలకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ నౌక నిర్మాణ రంగంలో హెచ్ఎస్ఎల్ అగ్రగామిగా నిలుస్తోందని కొనియాడారు. దేశవ్యాప్తంగా వివిధ విభాగాల్లో గుర్తింపు పొందిన 30 ప్రభుత్వ రంగ సంస్థల్లో హెచ్ఎస్ఎల్ ఒకటిగా నిలవడం విశేషం.

ఆధ్యాత్మిక చైతన్యం.. హనుమాన్ శోభాయాత్ర

గాజువాక, ఏప్రిల్ 25,ప్రభాతవార్త

గాజువాకలో నిర్వహించిన హనుమాన్ బైక్ ర్యాలీ ఆధ్యాత్మిక శోభను నింపింది. భాజపా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ శోభాయాత్రను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరాముని చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయక మని, అయోధ్య మందిర నిర్మాణం తర్వాత దేశవ్యాప్తంగా భక్తిభావం వెల్లివిరుస్తోందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడంలో నరసింగరావు కృషిని అభినందించారు. కాషాయ జెండాలు, జై శ్రీరామ్ నినాదాల మధ్య సాగిన ఈ యాత్రలో జనసేన రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, భాజపా నాయకులు సిరసపల్లి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

భాజపాలోకి ప్రముఖుల చేరిక

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు శనివారం భాజపాలో చేరారు. గాజువాక ఇన్‌ఛార్జి కరణం రెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీవీఎన్ మాధవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో సీనియర్ రిపోర్టర్ మడక రమేష్ నాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ గంటా నారాయణమూర్తి, రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖులు ఈశ్వరరావు, కేవీ రమణ తదితరులు ఉన్నారు. దేశాభివృద్ధి, మహిళా సాధికారతకు భాజపా పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, నాయకులు దిలీప్ కుమార్, తాడి గోవింద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా చొరవతో యారాడ రహదారి సమస్య పరిష్కారం

గాజువాక, ఏప్రిల్ 25,ప్రభాతవార్త

సింధియా...యారాడ ప్రధాన రహదారిపై రాకపోకలకు ఎదురైన అడ్డంకులు తొలగిపోయాయి. శుక్రవారం రాత్రి నేవీ అధికారులు రహదారికి అడ్డంగా గేట్లు ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, యారాడ గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అడ్డుకున్నారు. సమస్య తీవ్రతను గమనించిన గ్రామస్తులు గాజువాక శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి విన్నవించారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్, స్థానిక తహసీల్దార్ తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజల రాకపోకలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే చొరవతో అధికారులు రంగంలోకి దిగి సమస్యను పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వేగంగా స్పందించి రహదారి కష్టాలను తీర్చిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావుకు యారాడ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో టీజేఆర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన 'దళిత గళం సమ్మేళనం'లో గాజువాక శ్రేణులు పాల్గొన్నాయి. గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ ఆదేశాల మేరకు హాజరైన రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్డుపూడి పరదేశి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న అక్రమాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. దళిత వర్గాలను చైతన్య పరిచి, 2029లో జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. శివరామకృష్ణ, ములకలపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

విజయ రాఘవస్వామి కుంభమేళా కరపత్రం ఆవిష్కరణ

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు పరిధిలో వెలసిన శ్రీ విజయ రాఘవస్వామి వారి పుష్కర పట్టాభిషేక కుంభమేళా మహోత్సవాల కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. వార్డు మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిర్వహించ నున్న ఈ పుష్కర పట్టాభిషేక వేడుకలను భక్తులందరూ కలిసికట్టుగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భక్తిభావం పెంపొందించే ఇటువంటి మహోత్సవాలు గ్రామానికి శుభం చేకూరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, వార్డు ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

రెండో విడత చందనం చెక్కలు సిద్ధం

సింహాచలం, ఏప్రిల్ 25,ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక నిజరూప దర్శన మహోత్సవం (చందనోత్సవం) నేపథ్యంలో స్వామివారికి సమర్పించే అత్యంత పవిత్రమైన చందనాన్ని సిద్ధం చేసే ప్రక్రియలో భాగంగా, రెండో విడత చందనం సేకరణను ఈ ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి జల్లేపల్లి వెంకట్రావు వెల్లడించారు. రెండో విడత చందన సమర్పణ కోసం అవసరమైన చందనపు చెక్కలను సేకరించడం, వాటిని అరగదీసి ప్రక్రియకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు.

వైభవంగా శిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ఆరిలోవ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు బాలాజీ నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం 18వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. వేకుజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని సాయిబాబాను దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు కాకి గంగరాజు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు పాల్గొని శ్రీ శిరిడి సాయిబాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించి బాబా ఆశీస్సు లు పొందారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరూ మీద ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ శిరిడి సాయి బాబాని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రంగాల మంగరాజు, కొల్లి ఎర్రాజీరావు, లింగబోతు అప్పారావు, చందక లలిత, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ఎంపి వైద్యులు పేదల పాలిట దైవాలు

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

ప్రాథమిక వైద్యం అందిస్తున్న ఆర్ఎంపిలు పేదల పాలిట దైవాలని మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు పూడి శివాజీ కొనియాడారు. కమ్యూనిటీ పారా మెడిక్స్ వెల్ఫేర్ రాష్ట్ర ఫెడరేషన్ (ఫెంపా) ఆధ్వర్యంలో శనివారం ఆటోనగర్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. క్యాన్సర్ లక్షణాలను ప్రాథమిక దశలో గుర్తించడంపై వైద్యులకు అవగాహన కల్పించారు. ఫెంపా గౌరవాధ్యక్షులు టి.డి. జనార్దన్ కృషి ఫలితంగా ఆర్ఎంపిల సమస్యలపై ప్రభుత్వం అధ్యయన కమిటీని వేయడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ ప్రతినిధులు రాజా సిద్ధార్థ్, జి.ఎస్.ప్రసాద్, ప్రభాకర్, రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

శంకుస్థాపన చేసిన పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి -రూ. 250 కోట్లతో మౌలిక వసతుల కల్పన-సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

నియోజకవర్గంలో శంకుస్థాపన చేసిన ప్రతి పనిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శనివారం గాజువాక జోనల్ కార్యాలయంలో జీవీఎంసీ అధికారులతో కలిసి ఆయన అభివృద్ధి పనుల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాజువాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో సుమారు రూ. 250 కోట్ల భారీ వ్యయంతో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశామన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, సేవల అందించడంలో జాప్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గంలో జరుగుతున్న సివిల్, పబ్లిక్ హెల్త్ పనులను పల్లా సమీక్షించారు. పనుల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. ప్రజా ప్రయోజనాలే పరమావధిగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. సమీక్షలో జోనల్ కమిషనర్ శేషాద్రి, ఎస్.ఈ రాయల్ బాబు, పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ శ్రీనివాస ప్రసాద్, అగనంపూడి జోనల్ నారాయణ, డీఈ రవికుమార్, ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, నమ్మి వెంకటేశ్వరరావు, డీఈ పి. తులసి తదితరులు పాల్గొన్నారు.

అబ్బారెడ్డి నాగేశ్వరరావుకు సత్కారం

విశాఖపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏయూ బోటనీ ప్రముఖ పూర్వ విద్యార్థులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ అబ్బారెడ్డి నాగేశ్వరరావును సత్కరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, వృక్షశాస్త్ర విభాగం మరియు 1976-1978 పూర్వ విద్యార్థుల బృందం, 2026 ఏప్రిల్ 25న, వృక్షశాస్త్ర విభాగానికి చెందిన ప్రముఖ పూర్వ విద్యార్థులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. అబ్బారెడ్డి నాగేశ్వరరావుని వృక్షశాస్త్ర విభాగం నుండి విరమించుకున్న అధ్యాపకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ప్రొఫెసర్ డి.సంధ్యా దీపిక, 1976-78 బ్యాచ్ పూర్వ విద్యార్థి అయిన ప్రొఫెసర్ హరశ్రీరాములు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

సంకీర్తనలతో దైవదర్శనం కలుగుతుంది

విశాఖపట్నం ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వి ప్రభాకర్ సారధ్యంలో అన్నమాచార్యుని జయంతి సందర్భంగా అన్నమాచార్య సంకీర్తనా పోటీలు ఘనంగా నిర్వహించారు. జి శేషాచార్య స్వామి వారు పి రంగనాథ చార్య స్వామివారు జ్యోతిని వెలిగించి అన్నమాచార్య సంకీర్తనా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి శేషాచార్య స్వామి ప్రసంగిస్తూ అన్నమాచార్య సంకీర్తనలు ఎవరైతే గానం చేస్తారో వారికి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి యొక్క పరిపూర్ణ కటాక్షం లభిస్తుందని తెలిపారు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సంకీర్తనలతో సేవించిన ఘనత అన్నమాచార్యుల వారికి దక్కుతుందన్నారు. పి రంగనాథ చార్య స్వామి వారు మాట్లాడుతూ అన్నమాచార్య సంకీర్తనా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అదృష్టవంతులని వారందరూ విజేతలతో సమానమని తెలిపారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అకొండి వెంకటరావు, వంకాయల సన్యాసిరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, సిహెచ్వి సత్యనారాయణ, ఎమ్మెస్ మాధవ్, కొణతాల రాజు, మస్తాన్ రెడ్డి, ఎస్ నారాయణస్వామి మంజుల, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు . నాలుగు విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీలకు 200 మందికి పైన పోటీదారులు పాల్గొనగా విశేష స్పందన లభించింది.

తండ్రి జ్ఞాపకార్థం.. సామాజిక సేవా యజ్ఞం

అనాథ విద్యార్థులకు ఎన్నారై సుధీర్ రెడ్డి భరోసా -ఆలయాల నిర్మాణానికి భారీ విరాళం

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

తండ్రి ఆశయ సాధనే లక్ష్యంగా అక్కిరెడ్డిపాలెం (తుంగ్లాం) గ్రామానికి చెందిన ఎన్నారై గొండేశి సుధీర్ రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల్లో తన ఉదారతను చాటుకుంటున్నారు. తన తండ్రి దివంగత రామిరెడ్డి స్మారకార్థం శనివారం పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తన నివాసంలో గాజువాకకు చెందిన స్ఫూర్తి అనాథాశ్రమం, జనరేషన్ యువ, డిజైర్ సొసైటీ సంస్థల్లోని పేద విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి, ఆయా సంస్థల నిర్వాహకులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బీహెచ్‌పీవీలో కార్మిక నేతగా పనిచేసిన తన తండ్రి రామిరెడ్డి కరోనా సమయంలో అకాల మరణం చెందారని, ఆయన స్ఫూర్తితోనే పట్టణ, పల్లె ప్రాంతాల్లో సేవలను విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో తోకాడ సీతారామాలయ నిర్మాణానికి రూ.51 వేలు, మింది వినాయక వెంకటేశ్వర ఆలయానికి రూ.21 వేల విరాళాలను చెక్కుల రూపంలో అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న విద్యార్థులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి తమ వంతు చేయూతనిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు కేటాయించడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు.

గంట వ్యవధిలో ఆటోలో మర్చిపోయిన బ్యాగును తిరిగి అప్పగించిన వెస్ట్ క్రైమ్ పోలీసులు

మాధవధార,ఏప్రిల్ 25, ప్రభాతవార్త

విశాఖలో రాజ్యలక్ష్మి అనే మహిళ శనివారం కేజీహెచ్ వద్ద ఆటో ఎక్కి మాధవధార ఉడా లేఅవుట్ వద్ద దిగారు.అయితే మహిళ ఇంటికి వెళ్లి చూసుకోగా ఆవిడ హ్యాండ్ బ్యాగ్‌ను ఆటో మర్చిపోయినట్టు గ్రహించి ఆ హ్యాండ్ బ్యాగ్ లో ఏటీఎం కార్డ్,పాన్ కార్డ్,ఆధార్ కార్డ్, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్స్ ఉన్న బ్యాగ్ మిస్ అయిందని సీపీ శంఖబ్రత బాగ్చి, కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు.సీపీ ఆదేశాలు మేరకు ఎయిర్పోర్ట్ సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో క్రైమ్ ఎస్ఐ రవి కిషోర్ గంట వ్యవధిలో పోగొట్టుకున్న బ్యాగ్ ని బాధిత మహిళకు అప్పగించారు.అయితే ఈ ఘటనలో మర్చిపోయిన బ్యాగ్ ని గుర్తించి నిజాయితీగా బ్యాగ్ ను పోలీసులకు తిరిగి అప్పగించిన ఆటో డ్రైవర్ ను పోలీసులు అభినందించారు.

విద్య అభ్యసించడంలో విద్యార్థులు పోటీ పడాలి

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

విద్యాభ్యాసించడంలో ప్రపంచంతోనే పోటీ పడాలని దాంతోనే ఉన్నత స్థానాలకు విద్యార్థులు చేర కలుగుతారని అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మా తనుజ తెలిపారు. ఆమె బీజేపీ విశాఖపట్నం అధ్యక్షుడు పరశురామ్ రాజుతో కలిసి ప్రఖ్యాత ఐహెచ్ఎస్ఎంకు అధికార అడ్మిషన్ అధికారిగా ఉన్న ఐఎస్ఎం కార్యాలయాన్ని ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రచారం చేసి అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రోటరీ ఇంటర్నేషనల్ కు చెందిన పలువురు ప్రముఖులు, అర్మా హాస్పిటల్, అక్షయ హాస్పిటల్ నుండి అనేక మంది వైద్యులు కార్యక్రమానికి హాజరై తమ అభినందనలు తెలిపారు. ఐఎస్ఎం ద్వారా విదేశాల్లో చదివిన పలువురు వైద్యులు ప్రస్తుతం ఈ ఆసుపత్రుల్లో సేవలందించడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ సునీత లావణ్యని అభినందించారు. విద్యార్థులకు నమ్మకమైన, పారదర్శకమైన అడ్మిషన్ మార్గదర్శకత్వం అందిస్తున్నందుకు ప్రశంసించారు. తల్లిదండ్రులు ఐఎస్ఎంపై నమ్మకం ఉంచి తమ పిల్లలను పంపవచ్చని, ఇది నేరుగా ప్రతిష్టాత్మక యూనివర్సిటీతో అనుసంధానమై ఉండటం వల్ల విద్యార్థులు సరైన దారిలో ముందుకు వెళ్లగలరని పేర్కొన్నారు. దేశానికి మరిన్ని నైపుణ్యంతో కూడిన వైద్యులను అందించడంలో ఈ సంస్థ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. డైరెక్టర్లు సునీత లావణ్య శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎమ్మెల్యే పల్లా చొరవతో యారాడ రహదారి సమస్య పరిష్కారం

గాజువాక, ఏప్రిల్ 25,ప్రభాతవార్త

సింధియా...యారాడ ప్రధాన రహదారిపై రాకపోకలకు ఎదురైన అడ్డంకులు తొలగిపోయాయి. శుక్రవారం రాత్రి నేవీ అధికారులు రహదారికి అడ్డంగా గేట్లు ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, యారాడ గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అడ్డుకున్నారు. సమస్య తీవ్రతను గమనించిన గ్రామస్తులు గాజువాక శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి విన్నవించారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్, స్థానిక తహసీల్దార్ తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజల రాకపోకలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే చొరవతో అధికారులు రంగంలోకి దిగి సమస్యను పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వేగంగా స్పందించి రహదారి కష్టాలను తీర్చిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివా

vsp10:vsp10.qxd 25-04-2026 21:25 Page 1

టాప్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమం

ఎలమంచిలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ఎలమంచిలి జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత డ్రైవర్లకు స్టాఫ్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ నిర్వహించారు. జాతీయ రహదారి మీద వచ్చి పోయే వాహనాలను ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో ఆపి డ్రైవర్లతో ముఖాన్ని నీళ్లతో కడిగించి క్షేమంగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా అర్ధరాత్రి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చునని ట్రాఫిక్ ఎస్సై అభిప్రాయపడ్డారు. ఎక్కువ గా ప్రమాదాలు రాత్రి వేళల్లో జరుగుతున్నాయని డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఇలాంటి స్టాప్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమాలు ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునన్నారు. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలమంచిలిలో తరచూ నీటి సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలో మంచినీటి ప్రభావం తీవ్రంగా ఉన్నది. మున్సిపాలిటీ అవతరించిన తర్వాత మంచినీటి సమస్య రోడ్డు సమస్య డ్రైనేజీ సమస్యలు ఎటువంటివి ఉండవని అప్పటి రాజకీయ నాయకులు మున్సిపాలిటీగా ప్రకటించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కానీ ఏళ్లు గడుస్తున్న ఎలమంచిలి మునిసి పాలిటీ అవతరించిన తర్వాత సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాకుండా రేపు మా పో అంటూ ప్రజలు ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. ఏదేమైనా ప్రతి ఒక్కరికి అత్యవసరంగా ఉండేది మంచినీటి అలాంటిది మంచినీటి సరఫరా తరచూ అంతరాయం ఏర్పడుతూనే ఉంది. ఒకరోజు మంచినీరు సరఫరా జరిగితే మరొక రోజు మంచినీరు లేకుండా పోతుంది. మంచినీటి కుళాయిలు వద్ద ఉదయం నుంచి ప్రజలు మంచినీరు ఎప్పుడు వస్తుందని ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొంది. ఒక పక్కన ప్రభుత్వం ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి మంచి నీటిని సరఫరా చేస్తామని తెలుపుతున్న ఎలమంచిలి మున్సిపాలిటీలో మాత్రం అలాంటి చర్యలు ఇప్పటికీ తీసుకోలేదు. గత వైసిపి ప్రభుత్వం హడావిడిగా రోడ్లు తవ్వేసి పైపులు వేశారే తప్ప ఇప్పటికీ ఆ రోడ్లను పూర్తిస్థాయిలో పునర్నిర్మాణం చేయలేదు. ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ఈ ఎండాకాలంలో మంచినీటి సమస్య లేకుండా చూస్తారని మున్సిపాలిటీ ప్రజలు వాపోతున్నారు.

వీధికో పాన్‌షాప్ మాదిరిగా ... వెలస్తున్న బెల్టుషాపులు

ఎలమంచిలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో మండలంలోని బెల్టుషాపులను అరికట్టే విధంగా ఎక్సైజ్‌శాఖ సరియైన చర్యలు చేపట్టలేదు అంటూ పలువురు తీరస్థాయిలో విమర్శిస్తున్నారు. వీధికో పాన్‌షాప్ ఉండే విధంగా వీధికో బెల్ట్‌షాపును కూడా ఏర్పాటు చేస్తున్నారు. బెల్ట్ షాపులు ఉంటే కఠినచర్యలు తీసుకోమంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్న ఎలమంచిలి మున్సిపాలిటీ లోనూ మండలంలోనూ అలాంటి ఆదేశాలను అధికారులు పాటించడం లేదు. ప్రధాన జంక్షన్లో రాత్రి పగలు అని తేడా లేకుండా బెల్టు షాపుల్లోని మద్యం యదేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్న అధికా రులు మాత్రం చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోనే ప్రధాన జంక్షన్లో ప్రాంతాలలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారు. అధికారులకు పోలీస్ శాఖకు వారికి ఎప్పుడైనా కేసులు కావలిస్తే ఒకటో ఆరో కేసు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు బెల్ట్ షాపులను నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే బెల్ట్ షాపులు ఎవరు ముందుకు రారని పలువురు సూచిస్తున్నారు.

చిన్న ప్రయత్నాలతో మలేరియాను నివారించొచ్చు : కొణతాల

అనకాపల్లి , ఏప్రిల్ 25, (ప్రభాతవార్త): చిన్న ప్రయత్నాలతో పెద్ద ఫలితాలు సాధించి మలేరియాను నివారించవచ్చని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవంలో భాగంగా శనివారం ఆయన అనకాపల్లి నియోజకవర్గం ప్రజలకు పూర్తి మలేరియా నిర్మూలన చెయ్యాలని సంకల్పంతో స్థానిక గాంధీనగర్‌లో గల మీటింగ్ హాలు వద్ద జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ వారిచే మలేరియా నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామకృష్ణ మాట్లాడుతూ అవగాహన ఈరోజు రక్షణ రేపు మలేరియాకు నో చెప్పండి, మలేరియా డెంగ్యూ, చికెన్ గునియా కారణమైన దోమలపై దండయాత్ర చేయాలని, కాలువల్లో చెత్త వెయ్యి రాదని, చిన్న చిన్న ప్రయత్నాలతో దోమలను అంతం చేయొచ్చన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి డిఈ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నీటి భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత : కొణతాల

అనకాపల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత వార్త): జల వనరులు కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరు సంకల్పంతో కృషి చేయాలని మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం సాగునీటి వినియోగదారుల సంఘం రైతులు, సాగునీటి సంఘాల చైర్మన్లు, ప్రభుత్వ అధికారులతో గుండాల జంక్షన్‌లో గల ఎస్ ఆర్ శంకరన్ మీటింగ్ హాల్లో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి చాలా దూరదృష్టితో ఈ రాష్ట్రానికి జలధార కార్యక్రమం చాలా ప్రతిష్టాకరంగా గత నెలలో 4వ తారీఖున మొదలైంది. నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమంతో ప్రతి గ్రామంలో ఉన్న చెరువులు గాని, ఆ గ్రామంలో నీటి వనరులు ఏ రకంగా కాపాడుకోగలు గుతాం, ముఖ్యంగా ఈ ఏడాది ఎల్లిన్ వాతావరణ ప్రభావం వల్ల ఎండలు ఎక్కువ, వర్షాలు తక్కువ ఉంటాయన్నారు. ఇటువంటి పరిస్థితిని అధిగమించాలంటే మనం ఇక్కడ ఉన్నటువంటి నీటిని స్టోర్ చేసుకోగలిగితే గ్రౌండ్ వాటర్ పెరుగుతుందన్నారు. దానివల్ల వేసవిలో, భవిష్యత్తులో ఇబ్బంది రాకుండా ఉంటుందన్నారు. ఇప్పటికి 256 చెరువులు మన నియోజకవర్గంలో ఉన్నాయని గుర్తించారు. అందులో 140 చెరువుల వరకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేయడానికి అవకాశం ఉంటదని , మిగత 116 ఇరిగేషన్ ద్వారా జరిగే కార్యక్రమాలు ఉన్నాయని తెలియజేశారు. గత సంవత్సరంలోనే మనం ఒక మంచి కార్యక్రమం మీ అందరి సహకారంతో చేయడం జరిగింది. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె చక్రవర్తి, ఎంపీడీవో, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, ఎన్ఆర్ఈజీఎస్ డిపార్ట్‌మెంట్, జీవీఎంసీ అధికారులు,డిఇ, ఏఇ, ఇతర అధికారులు, నీటి సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, సాగునీటి వినియోగ సంఘాల రైతులు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళా గోడపత్రిక ఆవిష్కరణ

అనకాపల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత వార్త): మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఆర్ ఈ సి ఎస్ పాలిటెక్నిక్ కళాశాల, కశింకోట నందు వచ్చేనెల 5 సుమారు 15 కంపెనీలతో నిర్వహించబోయే మెగా జాబ్‌మేళా గోడ పత్రికను శనివారం కొణతాలఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, పిజి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల వయస్సు గల యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు అని తెలియజేసారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. గోవిందరావు, ప్లేసెమెంట్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా ఎక్కువ రెస్యూమేలు, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్‌తో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశానికి హాజరు కాగలరు. మరిన్ని వివరములకు 70133 42667 నంబర్లను సంప్రదించగలరు. తెలియజేశారు.

వినతులు స్వీకరించిన కొణతాల

అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 25 (ప్రభాతవార్త): ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన మాట్లాడుతూ సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

గొలుగొండ ఏప్రిల్ 25, ప్రభాతవార్త : కొమిర పంచాయతీలో నిర్మాణం జరుగుతున్న సిసి రోడ్లు డ్రైనేజ్ పనులను ఎంపీడీవో ఉలపాల శ్రీనివాసరావు పరిశీలించారు. ఎంజిఎన్ఆర్ జిఎస్ విధులుగా మంజూరైన 15 లక్షలతో గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం జరుగుతున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు.. అలాగే చెత్త నుండి సంపద కేంద్రాన్ని కూడా సందర్శించి గ్రామం నుండి సేకరిస్తున్న తడి పొడి చెత్త వేరు చేయు విధానాన్ని పరిశీలించారు. పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూరేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సిబ్బందికి సూచించారు. వేసవిలో పశువుల ఆసరాగా ఉండే విధంగా నిర్మించిన నీటి తొట్టెలను పరిశీలిం చి నీటిని సమృద్ధిగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. మాజీ సర్పంచులు కర్రి నాయుడు, రాజు, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ కొల్లు అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పాలనా సంస్కర్త సీఎం చంద్రబాబు : మాజీ ఎమ్మెల్సీ బుద్ధ

అనకాపల్లి, ఏప్రిల్ 25, (ప్రభాత వార్త): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ఇయర్ 2025 అవార్డును అందుకోవడం తెలుగు ప్రజలకు గర్వకారణమని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ అప్ డెలివరీ గవర్నెన్స్ ఇలాంటి విప్లవాత్మక విధానాలను అమలు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ అవార్డు దక్కిందని, ఇది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి భారతదేశంలోనే మంచి పరిణామని నాగ జగదీష్ అన్నారు. ఈ అవార్డు చంద్రబాబు నాయుడు కృషి, పట్టుదల, అంకితభావం, రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, పారిశ్రామిక విధానాల్లో విప్లవాత్మక మార్పులు, పారిశ్రామిక అనుకూల పాలసీలు తీసుకురావడంలో చంద్రబాబు పోషించిన పాత్రను ఎకనమిక్ టైమ్స్ జ్యూరీ కొనియాడిందని నాగ జగదీష్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన అతి తక్కువ సమయంలో 20 లక్షల కోట్లకు పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామిక పెట్టుబడుల అనుమతుల ప్రక్రియను సరళతరం చేస్తూ అమలు చేస్తున్న సంస్కరణలు, టెక్నాలజీ, ఆవిష్కరణలు, ఐ.టీ, ఎలక్ట్రానిక్స్,గ్రీన్ ఎనర్జీ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి ఈ ప్రతిష్టాత్మక అవార్డు దక్కిందని నాగ జగదీష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందని, భూములు ఇచ్చిన వారికి అండగా నిలుస్తుందని, కాలుష్య రహిత వాతావరణం, సెక్యులర్ ఎకానమీ దిశగా చర్యలు తీసుకుంటుందని, పెట్టుబడులు, పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, గత 22 నెలల్లో 802 ఎంఒయులు కుదుర్చుకుందని, పెట్టుబడులపై నిరంతరం సంప్రదింపులు ఐటీ విద్యాశాఖ మంత్రి కొనసాగిస్తున్నారని, స్పీడ్ అప్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుమతులు ఇస్తూ సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. 201924 మధ్య పెట్టుబడిదారులు రాష్ట్రానికి రావాలంటే భయపడే వారిని, ఆ పరిస్థితి నుంచి ఎన్డీఏ బ్రాండ్ తో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని తిరిగి తీసుకు రాగలిగరని, భవిష్యత్తులో రాష్ట్రంలో 40 లక్షల ఇళ్లకు సోలార్ గ్రూప్ టాప్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని, ఇది రాష్ట్రానికి శుభపరిణామని నాగ జగదీష్ అన్నారు. సమావేశంలో భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, మాజీ నూకాంబిక దేవస్థానం డైరెక్టర్ మల్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం భాస్కరరావుకు శ్రద్ధాంజలి

(అచ్చుతాపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త) : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నాదెండ్ల భాస్కర్ రావు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నేడు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో, ఆయన కుమారుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ను ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ కుమార్తో కలిసి వారు భాస్కర్‌రావు మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల జనసేన పార్టీ ఇంచార్జ్ రాయపురెడ్డి కృష్ణ, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీ వేణి, జగన్నాధపురం మాజీ సర్పంచ్ రెడ్ల ప్రకాశ్, జనసేన పార్టీ వీర మహిళలు కర్రి ఝాన్సీ, సుందరపు ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. భాస్కర్‌రావు సేవలను స్మరించుకుంటూ, ఆయన రాజకీయ ప్రస్థానం రాష్ట్ర రాజకీయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుందని నాయకులు పేర్కొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఘన సత్కారం

గొలుగొండ ఏప్రిల్ 25, ప్రభాతవార్త: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా లింగంపేట పంచాయతీలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీలో 1995 నుండి రెండు పర్యాయాలు సర్పంచ్‌గా సేవలందించిన శీరంరెడ్డి మాణిక్యం ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు నిస్వార్థ రాజకీయాలకు అతీతంగా సర్పంచిగా ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. అనంతరం జనసేన నాయకులు దొరబాబు మాట్లాడుతూ ప్రజా సేవలో నిమగ్నమై రెండుసార్లు పంచాయితీలో సర్పంచ్‌గా ఎన్నికై ప్రజలకు చిరస్థాయిగా సేవలు అందించాలని కొనియాడారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ జనసేన అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల జనసేన ఉపాధ్యక్షులు లంక సత్యనారాయణ, పాత క్రుష్ణదేవి పేట ఉపసర్పంచ్ దుంపల పూడి సహా దేవుడు, అనపర్తి నానాజీ, పోతల గణేష్, పాతాళ శివ, ఈర్ని చిన్ని, చెల్లూరి గుణశేఖర్, గణాసుల చిన్నీ, శేనాపతి శంకర్, కోణా నారాయణ, ఎలిశెట్టి జగన్, శేగు మణి కుమార్, పాసిబెల్లి శివ రామక్రుష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పయనీర్ కంపెనీ వద్ద ఆందోళనకు మద్దతు : సీఐటీయూ

(అచ్చుతాపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త): మాకవరపాలెం మండల పరిధిలోని పయనీర్ ప్రైవేట్ లిమిటెడ్ (అనాక్) సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఆందోళన ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ సందర్భంగా కార్మికులకు మద్దతుగా నిలిచిన సిఐటియు నాయకులు, కార్మికులను పోలీసులు అరెస్టు చేసి గొలుగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. శనివారం ఉదయం జరిగిన ఈ ఘటనను ఖండిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. కోటేశ్వరరావు, కార్యదర్శి ఏ.రాజు, తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం అన్యాయమని సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు, జిల్లా కమిటీ సభ్యులు రాజన్న సత్తిబాబు విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పయనీర్ సంస్థకు భూములు ఇచ్చిన నిర్వాసితులు గత 15 సంవత్సరాలుగా అదే కంపెనీలో కార్మికులుగా పనిచేస్తున్నప్పటికీ, కనీస వేతనాలు కూడా అందడం లేదని ఆరోపించారు. సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించడం లేదని, ఎనిమిది గంటలకు మించి పని చేసినప్పటికీ డబుల్ వేతనం ఇవ్వడం లేదని తెలిపారు. కార్మికుల ప్రధాన డిమాండ్లలో భాగంగా రెండున్నర సంవత్సరాలు పూర్తయిన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయడం అనుభవం ఉన్న కార్మికులను అన్‌స్కిల్ నుంచి సెమి స్కిల్, హై స్కిల్‌గా ప్రమోట్ చేయడం ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం చెల్లించడం ప్రతి నెల రూ.3000 డస్ట్ అలవెన్స్ ఇవ్వడం క్యాంటీన్, బస్సు సౌకర్యాలు కల్పించడం ప్రతి సంవత్సరం బోనస్, ఈఎస్ఐ కార్డులు, పేస్లిప్‌లు అందించడం వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ధర్మరెడ్డి, అప్పలనాయుడు, దొడ్డు నాగేష్, రెడ్డి ఒనుముల నాయుడు, ఆర్. అప్పలకొండ, సత్యం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

కశింకోట, ఏప్రిల్ 25, ప్రభాత వార్త; ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా చింతలపాలెం గ్రామంలో మలేరియాకు చెక్ అంటూ ఆరోగ్య సిబ్బందితో కలిపి కూటమి నాయకులు గ్రామంలో ప్రతి వీధికి తిరిగి ప్రజలకు అవగాహన వచ్చే లా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకు నాయుడు క్లస్టర్ ఇంచార్జ్ ఆనాల తాతీలు నాయుడు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మజ్జి శ్రీకర్, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ మరపురెడ్డి గిరిబాబు గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిమంతుల గణేష్ ,సియాద్రి చిట్టిబాబు, మజ్జి బాల, బుదిరెడ్డి సీత, తిరి సంతోష్ ,పోతిన అప్పలస్వామి నాయుడు, అహ్మద్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

అనకాపల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత వార్త): అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పనిచేస్తూ, పరవాడ పి.ఎస్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కె.పి.ఆర్. వి.ఎన్.ప్రసాద్ శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. ప్రతి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది వారాంతపు రిపోర్టులు ఇచ్చేందుకు ప్రసాద్ సుజాతనగర్ నుండి అనకాపల్లికి తన బైక్‌పై బయలుదేరారు. సబ్బవరం మండలం ఇరువాడ వద్ద జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా, వెనుక నుండి వచ్చిన ఒక కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 2000 బ్యాచ్‌కు చెందిన ప్రసాద్ విశాఖపట్నం సిటీలో కానిస్టేబుల్‌గా తన వృత్తి జీవితా న్ని ప్రారంభించారు. తన సుదీర్ఘ సర్వీసులో 2వ టౌన్, 4వ టౌన్ శాంతిభద్రతల విభాగం, హార్బర్, స్టీల్‌ప్లాంట్, పెందుర్తి ట్రాఫిక్ విభాగాల్లో, ఎం.వి.పి.కాలనీ క్రైమ్ , విశాఖపట్నం సిటీ స్పెషల్ బ్రాంచ్ లో సమర్థవంతంగా పనిచేశారు. 2022 జిల్లాల విభజన అనంతరం అనకాపల్లి జిల్లాకు కేటాయించ బడిన ఆయన, పరవాడ పీ.ఎస్ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించారు. క్షేత్రస్థాయిలో ముందస్తు సమాచారాన్ని సేకరించడంలో, విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవ జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణం. ఇటీవల ప్రసాద్ కుమారుడు చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను, జిల్లా ఎస్పీ చేతులమీదుగా నగదు పురస్కారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఆ ఆనందం మరువక ముందే ఈ విషాదం చోటుచేసుకోవడం పట్ల తోటి ఉద్యోగులు, మిత్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఒక మంచి వ్యక్తిని, నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు భరోసా ఇచ్చారు.

జాతీయ నేతలతో ఎంవీఆర్ భేటీ

అనకాపల్లి ఏప్రిల్ 25 (ప్రభాత వార్త): ఎం.వి.ఆర్ ట్రస్ట్ అధినేత, భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు ముత్యాల వెంకటేశ్వర రావు (ఎం.వి.ఆర్) తన ఢిల్లీ పర్యటనలో భాగంగా జాతీయ స్థాయి రాజకీయాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. దేశ రాజధానిలో కీలక నేతలను కలుస్తూ, వారి మధ్య సన్నిహిత సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నారు.ఈ పర్య టనలో భాగంగా ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యా రు. ఈ మేరకు తన ట్రస్ట్ ద్వారా సాగిస్తున్న విశేష సేవా కార్యక్రమాలను గుర్తించి, జాతీయ స్థాయి పెద్ద నాయకులు ఆయనను ఆహ్వానించడం విశేషం. ఎం.వి.ఆర్ ట్రస్ట్ ద్వారా ముత్యాల వెంకటేశ్వరరావు చేస్తున్న సామాజిక సేవలకు జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కుతున్నాయి.దీనిలో భాగంగా గోవా సీఎం ప్రమోద్ సావంత్‌తో భేటీ అయ్యి పలు కీలక అంశాలపై ఎం.వి.ఆర్ చర్చించారు. ఈ సందర్భంగా గోవా ముఖ్యమంత్రికి శాలువా కప్పి సత్కరించారు. స్థానిక నాయకుడిగా ఉంటూ జాతీయ స్థాయి అగ్రనేతల పిలుపు మేరకు ఢిల్లీలో పర్యటించడం పట్ల అటు పార్టీ శ్రేణులు, ఇటు ట్రస్ట్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం

గొలుగొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ఆరోగ్య కేంద్రం వద్ద నుండి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మలేరియా నిర్మూలన మనం సాధించగలం అని ప్

vsp12:vsp12.qxd 25-04-2026 21:48 Page 1

పయనీర్ కంపెనీ వద్ద కొనసాగుతున్న నిరసన

మాకవరపాలెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : మాకవరపాలెం మండలం పయినీర్ అల్యూమినియం కంపెనీలో తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం కార్మికులు చేస్తున్న దీక్ష ఐదు రోజులుగా కొనసాగుతుంది. ఈమేరకు శనివారం 5వ రోజు నిరసన కార్యక్రమం చేపట్టిన కార్మికులకు సరియైన సమాధానం దొరకలేదు. దీంతో కంపెనీ కార్మికులు ఉద్యమాన్ని మ రింత ఉధృతం చేసి సిఐటి కార్మిక సంఘ నాయకుల మద్దతుతో ఉద్యమాన్ని ఉధృతం చేశారు. దీన్ని గమనించిన పోలీసులు శనివారం తెల్లవారుజామునే కార్మికులకు బాసటగా నిలిచిన సిఐటియు నాయకులు అరెస్టు చేసి గొలిగొండ మండలం పోలీస్ స్టేషన్ తరలించారు.ఉద్యమాన్ని నీరుగార్చాలని స్థానిక ప్రజాప్రతినిధులు,పోలీసులు సర్వశక్తులు కొడుతున్నారు.కంపెనీలో పని చేస్తే కార్మిక న్యాయమైన కోర్కెలు కొన్ని రోజులు తీర్చాలని మన డిమాండ్ చేస్తున్నారు. ఐదు నుంచి పది సంవత్సరాలు కంపెనీలో పని చేస్తున్న వేతనాలకు పెంచకపోవడం పట్ల కార్మికుల్లో ఆందోళన నెలకొంది.దీనిలో భాగంగానే వేతనాల కొతతో పాటు 12గంటలు పనిచేయిస్తూ వెట్టిచాక చేస్తారంటూ కార్మికుల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కార్మికుల ఉద్యమం నిరంతరాయంగా కొనసాగుతూ ఉండటంతో కార్మికశాఖ కమిషనర్ రాజు శనివారం కంపెనీ ప్రాంగణ సందర్శించారు. కార్మికులు తమ సమస్యలను వెల్లివేస్తున్న సమయంలో పూర్తిస్థాయిలో వినిపించుకోకుండా మధ్యలోనే కమీషనర్ పైనీర్ కంపెనీలోనికి వెళ్లిపోవడంతో కార్మికుల్లో మరింత నిరుత్సాహం పెళ్లి బుక్కు ఉంది. కార్మిక శాఖ కమిషనర్ సైతం మాసమస్యలు కనీసం వినిపించుకోలేనిస్థితిలో ఉన్నారని కార్మికుల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కార్మికులకు అవసరమైన,కంపెనీలో మంచినీటి సదుపాయం కూడా లేదని తమ గోడు ఎవరో పట్టించుకోలేదంటూ కార్మికుల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఐదవ రోజు నిరసన కార్యక్రమాన్ని నిలువరించేందుకుగాను నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడుతో పాటు నాతవరం గోలిగొండ కేడీపేట ఎస్సైలు కార్మికుల నివారించే పనులు నిమగ్నమయ్యారు.కార్మికులకు మద్దతు ఇస్తున్న సిఐటియు మరికొంతమంది, కార్మిక నాయకులను పోలీసులు అదుపులో తీసుకొని ఉద్యమాన్ని నీరు గారిచేందుకు ప్రయత్నిస్తారాంటూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు బొంతు రమణ తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.కార్మికుల న్యాయమైన కోరికలేను తీర్చలేని కంపెనీ, వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నారంటూ బొంతు రమణ తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్మికుల న్యాయమైన కోర్కులకు మద్దతు ఇవ్వవలసిన స్థానిక నాయకులు, అధికారులు కంపెనీ యాజమాన్యానికి వంత పడకడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. ఐదు రోజులుగా కొనసాగుతున్న కార్మికుల నిరసన కార్యక్రమం స్థానిక నాయకులు అధికార యంత్రాంగం దశలవారీగా తగ్గిస్తూ వస్తున్నట్లు కనిపించింది. కార్మికులు తాము న్యాయమైన కోరికల కోసం చేసే పోరాటం సన్న గిల్లడంతో ఒకంత వారిలో నిరుత్సాహం కనిపించింది. ఏది ఏమైనా పైయినిర్ కంపెనీ కార్మికులు చేస్తున్న న్యాయమైన కోర్కెలు తీర్చడంలో కంపెనీ యాజమాన్యం విఫలమైందంటూ సర్వత్ర విమర్శలు కుప్పిస్తున్నాయి. పోలీసు యంత్రాంగం మాత్రం తనవంతుగా నిరసన కార్యక్రమాన్ని తగ్గించేందుకు పూర్తిస్థాయిలో పనిచేస్తుంది. కంపెనీలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పట్ల స్పందించాల్సిన స్థానిక నాయకులు అధికారులు, కార్మికులకు సహకరించలేదు కదా కంపెనీ యాజమాన్యాలకి మద్దతుగా నిలుస్తున్నారు అంటూ కార్మికుల ఆవేదన వ్యక్తపరిస్తున్నారు.

వెంకయ్యపాలెంలో వెంకన్న స్వామి పంచమ వార్షికోత్సవం

(రాంబిల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త): రాంబిల్లి మండలం వెంకయ్యపాలెం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి పంచమ వార్షిక ఉత్సవం మరియు స్వామివారి దివ్య కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా శనివారం జరిగిన ఈ వేడుకలకు గ్రామస్తులు భక్తులు భారీగా తరలి వచ్చారు, ఈ ఉత్సవ కార్యక్రమాలు అర్చకులు పేరేపా సీతారామచంద్రమూర్తి ఆధ్వర్యంలో మంగిపూడి గోపాలకృష్ణ శర్మ, జయంతి వేణుగోపాల్ శర్మ చేతుల మీదుగా అత్యంత వైభవంగా నిర్వహించారు, తెల్లవారి నాలుగు గంటల నుండి స్వామివారిని గ్రామాలలో ఊరేగింపు జరిపారు, అనంతరం అభిషేకాలు పూజలు నిర్వహించి పుష్పాలతో తులసి దళాలతో ప్రత్యేక అర్చనలు జరిపించారు, తదుపరి స్వామి వారి కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ కళ్యాణ కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందన్నారు మహిళలు సంప్రదాయ దుస్తులలో కోలాటం ఆడి ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు ఉత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో ప్రసాదాన్ని స్వీకరించారు, ఈ ఉత్సవం గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యుల కృషితో విజయవంతంగా ముగించారు.

బంకుల్లో డీజిల్ కొరత .. బారులు తీరిన వాహనాలు

(నక్కపల్లి, ప్రభాతవార్త): హఠాత్తుగా బంకుల్లో డీజిల్ కొరత ఏర్పడడంతో ఒక్కసా రిగా వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని అన్ని బంకుల్లో ఇదే పరిస్థితి కొనసాగింది. డీజిల్ లేదని చెప్పడం తో అటు వాహనదారులు బంకు నిర్వాహకులను హఠాత్తుగా ఎందుకు ఇబ్బంది ఏర్పడిందని ప్రశ్నించారు. సాయంత్రానికి డీజిల్ వస్తుందని చెప్పడంతో అప్పటివరకు ఏ విధంగా ప్రయాణాలు చేయాలని లబోదిబోమన్నారు. ఇప్పటివరకు గ్యాస్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఒకసారి డీజిల్ పెట్రోల్ కొరత ఏర్పడడంతో భవిష్యత్తు ఎలా ఉంటుందని ఆందోళన చెవుతున్నారు. ఏదో సమయానికి డీజిల్ వస్తుందని తెలియడంతో వాహనాలు ఒకసారిగా బంకులు వద్ద బార్లు తీరాయి. సాయంత్రంకి డీజిల్ రావడంతో కొంత ఊపిరి పీల్చుకున్నారు.

గొడిచర్లలో డయేరియా... ఆసుపత్రిలో 40 మంది చేరిక

(నక్కపల్లి రూరల్,ప్రభాతవార్త): మండలంలోని గొడిచర్ల గ్రామంలో వాంతులు ,విరోచనాలతో సుమారు 40 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో మూడు రోజుల నుంచి కుళాయిలు నుంచి వచ్చిన నీరు త్రాగడం వల్ల ఈ విధంగా ఇబ్బంది ఎదుర్కొన్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దగ్గర్లో ఉన్న ఆర్ఎంపి వైద్యుల వద్దకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నామని డయేరియా తో బాధపడుతున్న పలువురు తెలిపారు. స్థానిక పిహెచ్సికి డయేరియా తో బాధపడుతున్న రోగులు వైద్యం కోసం వెళ్లడంతో అప్రమత్తమైన వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతోపాటు గ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటిలో ఇద్దరు ముగ్గురు చొప్పున వాంతులు ,విరోచనాలతో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. పీహెచ్సీలో వైద్యం అందిస్తున్నామని ఇంటింటికి సర్వే చేయడం వల్ల 16 మంది వరకు డయేరియా తో బాధపడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. డయేరియా ఎందుకు వచ్చింది.. తెలుసుకోవడానికి రెండు రోజులుగా వాడిన త్రాగునీటిని పరిశీలించడం జరుగుతుందని ,ఇప్పటికే శాంపిల్స్ తీస్తామని డాక్టర్ శ్రావణి తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన వారికి ఆసుపత్రులు చేర్చి వైద్యం అందిస్తున్నామని చెప్పారు. నాలుగు రోజుల క్రితం కులాయిల నుంచి వచ్చిన నీరు ఆకుపచ్చ రంగులో ఉందని దాన్ని త్రాగినప్పటి నుంచి ఈ విధంగా వాంతులు ,విరోచనాలు మొదలయ్యాయని వైద్యులకు బారిన పడిన రోగులు తెలిపారు. ప్రస్తుతం డయేరియా బారిన పడినవారు అప్పలనర్స, కోట చిన్ని, ఎం. వరలక్ష్మి, ఒడిసిల లక్ష్మి ,నల్లల తేజ ,వారాడి కుమారి,ఎన్ .గంగాధర్ ,అప్పలరాజు ,గొర్ల చైతన్య, వి. అమ్మాజీ ఎం. వివేక్, గంగ రాజు, నాగమణి తదితరులు చికిత్స పొందారు. తక్షణమే గ్రామంలో శానిటేషన్ పూర్తి చేయాలని మంచి నీటి శాంపిల్స్ పరిశీలించడం జరుగుతుందని ఎంపీడీవో కే. చలపతిరావు పంచాయతీ అధికారులకు ఆదేశించారు.

గాయాలపాలైన సంఘ సభ్యుడు దుర్గాప్రసాద్‌కు ఆర్థిక సహాయం

పాడేరు,ఏప్రిల్25,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శ్రీ మోద ఉమా నీలకాంటేశ్వర ప్రయివేట్ ఎలక్ట్రీషియన్, ప్లాంబర్స్ అసోసియేషన్ సభ్యుడైనా ముగొండ దుర్గ ప్రసాద్ కు రోడ్డు ప్రమాదంలో కుడి చెయ్యకు బలమైన గాయలతో హాస్పిటల్ రావసర చికిత్సలు పొందు తున్నారు. అసోసియేషన్ సభ్యులు దుర్గ ప్రసాద్‌కి అండగా ఉండాలని పిలుపునిచ్చి మెసేజ్ రూపంలో ఆర్థికం గా అతనిని ఆదుకో వాలని సభ్యులకు తెలియజేయ్యగా ప్రతి సభ్యుడు స్పందించి బాధితుడు త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. అలాగే అసోసియేషన్ అరకువ్యాలీ, జి.మాడుగుల, హుకుంపేట, ముంచంగిపుట్టు, సాలూరు సభ్యుల తరుపున రూ.40,000, పెయింటర్ అసోసియేషన్ తరుపున ఐదువేల రూపాయలు మొత్తం 45 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కొట్టగుళ్ళి రామారావు మాట్లాడుతూ తోటి సంఘ సభ్యులు దుర్గా ప్రసాద్‌కు ఆర్థికంగా ఆదుకుంటూ మేమున్నామంటూ ముందుకు వచ్చిన ప్రతి ఒక్క సభ్యులకు పేరు పేరున ధన్యవాదములు తెలుపుతూ, ఈ కార్యక్రమనికి ముందుండి నడిపిన పాడేరు మండలం అధ్యక్షులు కొమ్ము సురేష్ బాబు, జిల్లా కోశాధికారి సందడి దామోదర్, మండల ఉపాధ్యకులు బేరా శ్రీనివాసరావు, కార్యదర్శి సింగరపు వినోద్ కుమార్, ఉపకోశాధికారి సరమండ వరప్రసాద్, మాజీ అధ్యక్షులు పొట్నూరి బబ్లు, పట్నాయక్ శేఖర్, గండిపల్లి శివ శంకర్ ప్రత్యేకంగా అభినందనాలు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు తీయజేశారు.

స్వయం గణనపై అవగాహన కోసం పాడేరులో 5కెరన్

జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,ఏప్రిల్25, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ జనగణనలో భాగంగా ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈరోజు పాడేరులో పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి నుండి మెడికల్ కాలేజ్ వరకు, మెడికల్ కాలేజ్ నుండి తిరిగి పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి వరకు ఈ 5కె రన్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంతి మాట్లాడుతూ జిల్లాలో కలలో ప్రజలు అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ ఎన్యుమరేషన్ స్వయం గణన చేసుకోవాలని వెల్లడించారు. ప్రజా భాగస్వామ్యంతో పాటు ఈ 5కె రన్‌లో జిల్లా అధికారులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, మెడికల్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పరుగులో విజేతలుగా నిలిచిన వారికి, మొదటి బహుమతి వి రాజు, మెడికల్ అండ్ హెల్త్, హుకుంపేట, ద్వితీయ బహుమతి వి.రిషి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, తృతీయ బహుమతి వెంకట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నాలుగో బహుమతి కె.ప్రణీత్, ఐదవ బహుమతి యోగిలకు బహుమతులు, మెడల్స్ వేసి సన్మానం చేసిన జిల్లా కలెక్టర్ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రాధాన్యత జిల్లాలో ప్రజలు ప్రతి ఒక్కరూ తమ వివరాలను ఎవరి సహాయం లేకుండానే, తమ మొబైల్ ఫోన్ ద్వారా చాలా సులభంగా స్వయంగా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి ఆదిత్య వర్మ, డిఆర్ఓ (ఎఫ్ఏసి) ఎంవీఎస్ లోకేశ్వరరావు, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలకంఠరావు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్, ఎస్ఎస్ఎస్ డిస్టిక్ నోడల్ అధికారి జి.గౌరీ శంకర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలిసెట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ

పాడేరు,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:

స్థానిక పాలిసెట్ పరీక్షా కేంద్రాలైన ప్రభుత్వం జూనియర్ కళా శాల, శ్రీ కృష్ణాపురం పాఠశాల, ప్రభుత్వ గిరిజన బాలుల ఆశ్రమ పాఠశాల తలారిసింగిను శనివారం జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న తీరును ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రంలో పరీక్షా నిర్వహణ ఏర్పాట్లు, నిబంధనల అమలు గురించి ఆరా తీశారు. మొత్తం ఎంతమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు, ఎంతమంది గైర్హాజరయ్యారు అనే వివరాలను ఆమె అడిగి తెలుసుకు న్నారు. అనంతరం పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. పరీక్షలు అత్యంత పారదర్శకంగా, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అభ్య ర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

సహకార సంఘాల సిబ్బందికి "కామన్ అకౌంటింగ్ సిస్టమ్‌పై శిక్షణ



పాడేరు,ఏప్రిల్25,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ సారధ్యం లో రామదాసు సహకార శిక్షణ కేంద్రం పరిధిలోని అల్లూ రి జిల్లా డిసిసిబి సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిఇఓలకు సోమవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం సహాయక రిజిస్టర్ సిహెచ్ మరిదయ్య నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కామన్ అకౌంటింగ్ సిస్టమ్" పై సిబ్బందికి అవగాహన కల్పిస్తూ, అకౌంటింగ్ విధానాల్లో పాటించాల్సిన మెళకువలు మరియు పార దర్శకతపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల నిర్వహణలో అకౌంటింగ్ విధానం కీలకమని, నూతన పద్ధతులను అవలంబించడం ద్వారా పనితీరు మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ వీరబాబు, జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.రామ కృష్ణంరాజు, సహకార శాఖకు చెందిన ఇతర సిబ్బంది, జిల్లాలోని వివిధ పీఏసిఎస్ సిఇఓ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

మలేరియా రహిత సమాజం కోసం అవగాహన ర్యాలీ :జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు, ఏప్రిల్25, ప్రభాతవార్త

ప్రపంచ మలేరియా దినోత్సవం-2026, సందర్భంగా నగరంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ మలేరియా వ్యాధిల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ఈ ర్యాలీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నా ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ టి.నిశాంతి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియా నివారణపై తీసుకోవాల్సిన విషయాలను ఆమె వెల్లడించారు. ర్యాలీలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిటి ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, జిల్లా మలేరియా అధికారి తులసి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రతాప్, వైద్యారోగ్య శాఖ సిబ్బంది సింహాచలం, ఏఎన్ఏంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాంబిల్లిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

(రాంబిల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త): రాంబిల్లి మండలం పెద్ద కలవలపల్లి ప్రధాన రహదారి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది, దిమిలి వీఆర్వో ఇచ్చిన సమాచారం ప్రకారం రాంబిల్లి నుండి పెద్ద కలవలపల్లి ప్రధాన రహదారి ప్రాంతంలో ఉన్న ఇటుకలు బట్టి సమీపంలో వ్యవసాయ పొలం దగ్గర సుమారు 40 సంవత్సరాల వయసు కలిగిన ఒక వ్యక్తి మృతి చెంది పడి ఉన్నాడనీ సమాచారం అందడంతో వీఆర్వో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు, మృతదేహం పడి ఉన్న సదరు స్థలం గ్రామానికి చెందిన దాట్ల భూపతి రాజు తండ్రి సత్యనారాయణ రాజు కి చెందిన వ్యవసాయ భూమిగా నిర్ధారించారు, స్థానికులను పరిసర ప్రాంతాల వారిని విచారించగా మృతి చెందిన వ్యక్తి గత మూడు వారాలుగా ఈ ప్రాంతంలోనే సంచరిస్తున్నట్లు చెప్పారు, సదరు వ్యక్తి మతిస్థిమితం లేనివాడని గ్రామంలో భిక్షాటన చేస్తూ తిరిగేవాడని స్థానికులు తెలిపారు, గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత విపరీతంగా ఉండడంతో సరైన ఆహారం లభించక ఆరోగ్య సౌకర్యాలు లేకపోవడంతో తీవ్రమైన వడదెబ్బకు గురై మరణించి ఉండవచ్చునని ప్రాథమికంగా భావిస్తున్నామన్నారు, ఈ ఘటనపై విఆర్ఓ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సీహెచ్ నరసింగరావు తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి : సీఐ

(నక్కపల్లి ,ప్రభాతవార్త) : పిల్లలు యువకులు భద్రత చాలా ముఖ్యమని వారిని సైబర్ నేరాలకు దూరంగా ఉంచడంతో పాటు మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సీఐ జూరెడ్డి మురళి పిలుపునిచ్చారు. శనివారం నక్కపల్లి పట్టణంలోని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు 100 రోజుల యాంటీ డ్రగ్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా సీఐ మురళి అధ్వర్యంలో తల్లిదండ్రులకు పిల్లల భద్రత, సైబర్ క్రైమ్ పై అవగాహన, రోడ్డు భద్రత వంటి ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానమైన112, 1972, 1930 వంటి అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యత గురించి పూర్తిస్థాయిలో వివరించారు. సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్, డ్రగ్స్ వినియోగం, ఫేక్ లోన్ యాప్స్, తెలియని లింకులు , అనధికార థర్డ్ పార్టీ యాప్స్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై పూర్తిస్థాయిలో సీఐ మురళి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయనతోపాటు ఎస్సై సాహిబా అంజుమ్, గ్రామ మహిళా పోలీసులు ఉన్నారు.

మండలాల్లో పెట్రోల్ బంక్స్ ఆకస్మిక తనిఖీ

జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ

హుకుంపేట/డుంబ్రిగుడ,ఏప్రిల్25,ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల్లోని వినియోగదారులకు నిత్యావసర సేవలు సక్రమంగా అందాలనే లక్ష్యంతో జాయింట్ కలెక్టర్ శనివారం హుకుంపేట, డుంబ్రిగుడ మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న జిసిసి (గిరిజన సహకార సంస్థ) గ్యాస్ గోడౌన్లను, జిసిసి పెట్రోల్ బంకులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, గ్యాస్ గోడౌన్లలో ఉన్న సిలిండర్ల నిల్వలను, రిజిస్టర్లను జాయింట్ కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. స్టాక్ వివరాల్లో ఎటువంటి వ్యత్యాసాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. పెట్రోల్ బంకులలో పెట్రోల్ తనిఖీలు, డీజిల్ నిల్వలతో పాటు అమ్మకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత, పరిమాణంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వినియోగదారుల సేవలకు, ప్రజలకు గ్యాస్ పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకూడదని, పెట్రోల్ బంకుల వద్ద వినియోగదారులకు అవసరమైన కనీస సదుపాయాలు ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి వి మోహన్, ఏ ఎస్ ఓ ప్రశాంత్, మండల డిప్యూటీ తాసిల్దార్, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఉత్పాదక యూనిట్లు, పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఐటిడి ప్రాజెక్టర్ అధికారి ఆదిత్య వర్మ

పాడేరు,ఏప్రిల్25,ప్రభాతవార్త

స్థానిక గిరిజన ప్రాంతాల్లో ఉత్పాదక యూనిట్లను బలోపేతం చేయడం, పర్యాటక రంగం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ శని వారం పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా పాడేరు, డుంబ్రిగుడ మండలాల్లోని పలు అభివృద్ధి కేంద్రాలను ఆయన సందర్శించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పాడేరు మండలం – వీడీవీకే గుత్తులపుట్టులోని బిడి ఆకు, ప్లేట్ల తయారీ యూనిట్‌ను సందర్శించి తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఈ ప్లేట్ల విక్రయాలు పెంచేందు కు విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, యూనిట్ పనితీరులో పారదర్శకత కోసం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. డుంబ్రిగుడలోని మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను తనిఖీ చేసి యూనిట్ పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని అధికారుల ను ఆదేశించారు. మార్కెట్‌లో మెరుగైన ధర లభించేలా ఉత్పత్తులకు 'విలువ జోడింపు ప్రక్రియను చేపట్టాలని, తద్వారా రైతులకు, గిరిజన సంఘాలకు గరిష్ట లాభం చేకూరేలా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతాన్ని సందర్శించి అక్కడ అందుతున్న వసతులను సమీక్షించారు. పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, నిర్వహణ వ్యూహాలను అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగం ద్వారా స్థానిక గిరిజన యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రాధాన్యత అని అందుకు సంబంధించిన ప్రణాళికలను రూపొందిం చుకోవాలని ఈ సందర్భంగా వారితో పాల్గొన్న అధికారులకు ప్రాజెక్ట్ అధికారి వెల్లడించారు. ఏపీవో (పివిటిజి) వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఏ అధికారులు, పర్యాటకరంగా సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో చూపరులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యం: ఐటీడీఏ పీవో ఆదిత్యవర్మ

డుంబ్రిగుడ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పర్యాటక ప్రాంతాల్లో చూపరులకు ఆహ్లాదకర వాతావరణంలో గడిపే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేద్దామని ఐటీడీఏ పీవో ఆదిత్యవర్మ చెప్పారు .మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్య టించిన ఆయన తహసీల్దార్ కార్యాయలంలో శుక్రవారం సందర్శించిన ఆయన రెవెన్యూ సేవలకు ఆరా తీశారు. వెలుగు ఆధ్వర్యాన కొనసాగుతున్న చిరు ధాన్యాల కేంద్రంలో సందర్శించి వ్యాపార లావాదేవిలపై అడిగి తెలుసు కున్నారు. అనంతరం చాపరాయి జలవిహారిలో సందర్శించిన ఆయన పర్యాటకులు విడిది. చేసే సౌకర్యాలపై క్షుణంగా పరిశీలించారు. రోజు వారిగా వచ్చే ఆదాయంతోపాటు రికార్డులను తనిఖీ చేశారు. పర్యాటకులు మరింత సేవలు పొందేలా చూపరులకు ఏ టువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేవిధంగా అదనంగా మరుగుదొడ్లను నిర్మించే విధంగా ప్రతిపాదనాలు తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులనుఆయన ఆదేశించారు. అసంపూర్తిగా మిగిలిన దేవాలయాన్ని పూర్తి చేయాలని స్థానిక నాయకులు సుబ్బారావు, కేశ్వరరావు, దన్నెరావు, భాస్కరరావు పిఓకు విజ్ఞప్తి మేరకు, దేవాలయాన్ని పరిశీలించి పూర్తి చేయించేందుకు ప్రతిపాదనాలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీటీజీ విభాగం ఏపీవో వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డీఈ అభిషేక్, తహసీల్దార్ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ గ్రామాలను తనిఖీ చేసిన డిఎస్‌జిఎస్‌డబ్ల్యుఓ సత్యనారాయణ

అరకులోయ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

అరక

26-4Pg7exHMNWJQE.qxd:26-4Pg7exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1

మద్యం అక్రమ రవాణా, అవకతవకలు కేసులో మాజీ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు ఇంట్లో సిట్ సోదాలు

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాత ార్తప్రతినిధి: మద్యం అక్రమ రవాణా, అవకతవకలు కేసుకు సంబంధించి హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్‌లోని మాజీమంత్రి కారుమూరు నాగేశ్వరరావు ఇంట్లో ఏపీ సిట్ సోదాలను నిర్వహిస్తోంది. కారుమూరు నాగేశ్వరరావు వాంగ్మూలాన్ని సిట్ అధికారులు నమోదు చేశారు. ఈ నెల 30న హాజరుకావాలని కారుమూరు కుమారుడు సునీల్‌కు సిట్ నోటీసులు జారీ చేసింది. మిథున్‌రెడ్డికి చెందిన పీఎల్‌ఆర్ ప్రాజెక్ట్స్ సంస్థలోనూ ఏపీ సిట్ సోదాలను నిర్వహిస్తుంది.

బిజినెస్ రిఫార్మర్ అవార్డు సాధించిన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి: బిజినెస్ రిఫార్మర్ అవార్డు సాధించిన చంద్రబాబుకు మంత్రులు శుభాకాంక్షలను తెలియజేశారు. చంద్రబాబుకు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. సంస్కరణల అమలు లక్ష్ యంతో ఏపీ వేగంగా దూసుకెళ్తోందని లోకేశ్ అన్నారు. అంతేకాకుండా చంద్రబాబుకు మంత్రులు అచ్చెన్న, సంధ్యారాణి, అనిత, సుభాష్, నిమ్మల, కొల్లు, అనగాని, గొట్టిపాటి, డోలా, జనార్దన్‌రెడ్డి, ఆనం, నారాయణ, పయ్యావుల, భరత్, సవిత, మండిపల్లి మొదలైన వారు శుభాకాంక్షలను తెలిపారు. అదే విధంగా చంద్రబాబుకు దక్కిన అవార్డు యావత్ తెలుగుజాతికి గర్వకారణమని మంత్రులు అభిప్రాయపడ్డారు.

రైల్వే భద్రత అధికారుల సరిహద్దు సమన్వయ సమావేశం

గుంతకల్ రైల్వే ఏప్రిల్ 25 ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్ వివిఐపి లౌంజ్‌లో సరిహద్దుసమన్వయ సమావే శం నిర్వ హించారు. డిఎస్ఆర్‌పి /గుంతకల్ ఆధ్వం ్యంలో ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల ఆర్‌పి ఎఫ్, జిఆర్‌పి పోలీస్ అండ్ ఎక్సైజ్ ఆపరే టింగ్ ,కమర్షియల్ విభాగాల అధికారులతో సరి హద్దు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రధానంగా అంశాలపై చర్చ నిర్వహించారు. ముఖ్యంగా రైలులో నేరాల సమన్వయం మరణ కేసుల దర్యాప్తులో సమన్వయం వర్కింగ్ కోచ్ టీటీడీలతో సమన్వ యం మరిన్ని ఎన్నో అంశాలపై చర్చించారు.

రాష్ట్రంలో అర్ధరాత్రి దాటే వరకు బార్‌లు - ఎక్సైజ్ పోలీసులకు ఊరట

విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఎక్సైజ్ పోలీసులకు ఊరట దక్కింది.. బార్‌ల ఫోటోలు తీసి అప్‌లోడ్ చేసే నిబంధనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ఎక్సైజ్ పోలీసులు ప్రతి రోజూ అర్ధరాత్రి 12 గంటల తర్వాత బార్‌లు మూసేశారని నిర్ధారించాల్సి ఉంది. ఎక్సైజ్ కానిస్టేబుళ్లు బార్లు మూసివేసినట్లు ఫోటోలను తీసి ఎక్సైజ్ ఐ యాప్‌లో అప్‌లోడ్ చేసేవారు. అయితే ఇకపై ఆ నిబంధనను సడలించినట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది. ఇకపై ఎక్సైజ్ కానిస్టేబుళ్లు సీసీ కెమెరాల వీడియోలు కానీ, బార్‌లో పనిచేసేవారికి వీడియో కాల్ చేసి కానీ నిబంధనలకు అనుగుణంగా బార్ మూసివేసినట్లు నిర్ధారించుకోవచ్చని తెలిపింది. రాష్ట్రంలోని మద్యం షాపులు, బార్‌లు ప్రతి రోజూ ఓపెన్ చేసే ముందు, రాత్రి మూసివేసే వరకు ఎక్సైజ్ కానిస్టేబుళ్లు వీటి ఫోటోలను తీసి ఎక్సైజ్ ఐ యాప్‌లో అప్‌లోడ్ చేయాలనే నిబంధన ఉంది. అయితే అర్ధరాత్రి 12 గంటలకు బార్లు మూసివేస్తారు కాబట్టి ఆ సమయంలో వెళ్లి ఫోటోలు తీయడం కానిస్టేబుళ్లకు ఇబ్బందిగా మారింది. శుక్రవారం రోజు విశాఖపట్నం జిల్లాలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సింహాచలం నాయుడు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. సింహాచలం నాయుడు బార్లు మూసివేసే సమయంలో వెళ్లి ఫోటోలు తీసి అప్‌లోడ్ చేసి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.ఈ క్రమంలో ఉద్యోగ సంఘాల వినతి మేరకు బార్‌లు మూసేసే సమయంలో నేరుగా వెళ్లి ఫొటోలు తీయాల్సిన అవసరం లేదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అలాగే సింహాచలం నాయుడు కుటుంబానికి అండగా ఉంటామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సింహాచలం నాయుడు కుటుంబానికి ఎక్సైజ్ శాఖ నుంచి రూ.10 లక్షలు వెంటనే అందించాలని మంత్రి ఆదేశించారు. అలాగే ఎస్‌బీఐ బీమా పథకం ద్వారా రూ1.10 కోట్లు ఆర్థిక సాయం వచ్చేలా చూస్తామన్నారు. హెడ్ కానిస్టేబుల్ కుటుంబంలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం (కారుణ్య నియామకం) ఇస్తామని ప్రకటించారు.

టోల్ ప్లాజా సిబ్బందిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే వర్గీయులు దాడి

సోషల్ మీడియాలో సీసీ పుటేజ్‌లు వైరల్

అనంతపురం, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త బ్యూరో) అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు వర్గీయులు శనివారం టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి విషయం వివాదంగా మారింది. ఎమ్మెల్యే వర్గీయులు అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం గండ బోయినపల్లి టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి చేసినట్లు కొన్ని సీసీ ఫుటేజ్ లు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి. టోల్ ప్లాజా మేనేజర్ రవి, అక్కడ పనిచేసే శ్రీలతపై దాడి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీసీ ఫుటేజ్ లో కూడా టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి చేస్తున్నట్లు కనిపిస్తోంది.. అయితే టోల్ ప్లాజా మేనేజర్ రవి మాత్రం తమపై ఎవరు మ్యాన్ హ్యాండ్లింగ్ చేయలేదని, ఎమ్మెల్యే వెహికల్ కూడా పంపరా అంటూ గొడవ పడినారని చెబుతున్నారు. పోలీసులు కూడా తమను పిలిస్తే సంఘటన వివరాలు వివరించినట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యే మద్దతుదారులు టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి ఎందుకు చేశారు ? దానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.. ఎమ్మెల్యే సురేంద్రబాబు తన మద్దతు దారులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణం అయ్యారు. నాలుగైదు కార్లలో ఎమ్మెల్యే తన మద్దతు దారులతో కలిసి తిరుమల వెళ్లి వచ్చే సమయంలో ఈ సంఘటనని జరిగినట్లు తెలియ వచ్చింది.. ఎమ్మెల్యే కారుకు ముందుగా రెండు మూడు కార్లు ఉన్నాయని, ముందరున్న కార్లకు టోల్ ప్లాజా వద్ద బిల్ ఇచ్చేందుకు కొంత లేట్ అయిందని దీంతో వివాదం జరిగిందని టోల్ ప్లాజా సిబ్బంది చెబుతున్నారు. ఎమ్మెల్యే కారులో ఉన్నాడు త్వరగా వెళ్లాలి అని టోల్ ప్లాజా సిబ్బందికి చెప్పినా ఎమ్మెల్యే ఉంటే ఏమి కొద్దిగా ఆగండి అంటూ టోల్ ప్రీ సిబ్బంది నిర్లక్ష్యంగా మాట్లాడాలని, అందుకు వాదులాడాల్సి వచ్చిందని ఎమ్మెల్యే మద్దతుదారులు చెప్తున్నారు.. ఇదే సమయంలో టోల్ ప్లాజా మహిళా సిబ్బందిపై, ఇతర టోల్ ప్లాజా ఇతర సిబ్బందిపై ఎమ్మెల్యే మద్దతు దారుల దాడి వివాదంగా మారింది. సీసీ ఫుటేజ్‌లు లీక్ కావడం , అవి సోషల్ మీడియాలో వైరల్ కావడం విమర్శలకు తావిస్తోంది..

27న అన్నవరం స్వామికి పట్టువస్త్రాల సమర్పణ

ఇంద్ర కీలాద్రి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : ఈ నెల 27వ తేదీ (సోమవారం), వైశాఖ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ ఉత్సవానికి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి అమ్మవార్ల తరపున చైర్మన్ / ఈవో మరియు అధికారులు/ధర్మకర్త మండలి సభ్యులు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

- మే 2న హుండీల లెక్కింపు:

దుర్గమ్మవారి ఆలయంలో హుండీ కానుకల లెక్కింపు మే 2వ తేదీన (శనివారం) మహామండపం 6వ అంతస్తులో నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

- దుర్గమ్మవారి సేవలో అడవి శేషు:

దుర్గమ్మవారిని సినీ హీరో అడవి శేషు శనివారం దర్శించుకున్నారు.

- నిత్యాన్నదాన పథకానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రు. పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, దిగమర్రు గ్రామానికి చెందిన శ్రీ అన్నం వంశీకృష్ణ మరియు శ్రీమతి కిన్నెర దంపతులు శనివారం విరాళం అందించారు.

- వేద పరిరక్షణ ట్రస్టుకు మరియు ఉచిత మజ్జిగ పంపిణీకి విరాళం:

దుర్గమ్మవారి ఆలయం నిర్వహిస్తున్న వేదపరిరక్షణ ట్రస్టుకు రూ. 1,16,,000లు, వేసవిలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కోసం రూ. 23,000/ విరాళాన్ని నవీ ముంబై నివాసితులు జి. హరికృష్ణ రెడ్డి మరియు ఆశా కృష్ణ దంపతులు ఆలయ అధికారులకు అందజేశారు.

- అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న "ధర్మపథం" సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం హైదరాబాద్‌కు చెందిన కళాకారిణి పి. శ్రీలత బృందం ఈ ప్రదర్శన చేశారు. ఈ క్రింది అంశాలను ప్రారంభం చేసారు.

కూచిపూడి మరియు భరత నాట్య ప్రదర్శనలు: కళాకారులు తమ అద్భుత అభినయంతో భక్తులను అలరించారు.

- ఇంద్రకీలాద్రి అభివృద్ధి పనులు పరిశీలించిన అధికార బృందం25 ఏప్రిల్ 2026శ్రీ దుర్గామల్లేశ్వరులు కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న అభివృద్ధిపనులను శనివారం సాయంత్రం అధికార బృందం పరిశీలించింది.మొదట దేవస్థానం న్ని గారి కార్యాలయంలో ఎస్ఇఆర్ఎం బెంగుళూరు బృందం, ఎస్పిఏ, విజయవాడ అధికారులు,దేవస్థానం ఈవో శీనా నాయక్,శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం మాస్టర్ ప్లాన్ అమలు ప్రధాన సలహాదారు, ఇంజనీరింగ్ నిపుణులు శ్రీ కొండలరావు, దేవదాయశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ శేఖర్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీ కోటేశ్వరరావు, శ్రీమతి రమాదేవి వార్లు సమావేశం అయి పలు విషయాలు పై సమగ్రంగా చర్చించారు.అనంతరం ప్రసాదం పోటు, అన్న ప్రసాద భవనం తదితర నిర్మాణాలు పూర్తి కావడం గురించి చర్చించారు. ఘాట్ రోడ్ పరిశీలన చేశారు.

ఆర్టీసీ చరిత్రలో పిఆర్‌సి 11 శాతం ప్రకటించడం మైలురాయి

రాష్ట్రవ్యాప్తంగా కార్మికులతో కలిసి కాంగ్రెస్‌శ్రేణుల సంబురాలు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ఆర్టీసీ చరిత్రలో పిఆర్‌సి 11శాతం ప్రకటించడం ఒక మైలురాయిగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభివర్ణించారు. ఆర్టీసి కార్మికులతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా శనివారం సంబరాలు జరుపుకొన్నాయి. రవాణా శాఖ మంత్రి పొన్నం జూమ్ మీటింగ్ ఆదేశాలను అనుసరించి అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, అధికార ప్రతినిధులత ఆర్‌టిసి జెఎసితో జరిగిన వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులతో జరిగిన చర్చలు సఫలమవడంతో తెలంగాణ వ్యాప్తంగా

ఆర్టీసి ఉద్యోగులు, కాంగ్రెస్ శ్రేణులు ఉమ్మడిగా బస్టాండ్ల వద్ద, డిపోల వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు, కూడలిలలో మిఠాయిలు పంచి బాణసంచాను పేల్చిసంబరాలు జరుపుకొన్నారు. గాంధీభవన్‌లో హైదరారాబాద్ సెంట్రల్ ఖైరతబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్మికుల జీవితాల్లో వెలుగునింపిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు, ఎంపిలు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సి లు, కార్పొరేషన్ చైర్మన్ లు, అధికార ప్రతినిధులు ఆర్టీసి కార్మికులతో కలిసి పండుగ సంబరాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించారు. రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి కార్మికుల చిరకాల స్వప్నం ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని హామి ఇచ్చామని తెలిపారు. కార్మికులతో మనకు శతృత్వం లేదు, వారు మన కుటుంబ సభ్యులని అన్నారు. ఆత్మహత్య చేసుకున్న శంకర్‌గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామి ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ ఉద్యోగులకు 2013 బాండ్స్, 2017 పీఆర్సీ, డీఏలు ప్రకటన జరిగిందని తెలుపాలని కోరారు.

ఆర్థిక స్థిరత్వంలో ఆర్టీసీ

భారీగా నియామకాలు చేపట్టాం

అభివృద్ధి దిశగా పయనిస్తున్నాం: టిజిఎస్ఆర్టీసీ

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ప్రస్తుత ప్రజా ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్ఆర్‌టీసీ)లో సమగ్ర అభివృద్ధి, ఆర్థిక పునరుద్ధరణ జరుగుతోందని ఆర్‌టీసీ సంస్థ తెలిపింది. ఉద్యోగవకాశాల పెరుగుదల, సేవల విస్తరణ, సేవల విస్తరణ స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొంది. గతంతో పోలిస్తే ప్రస్తుత కాలం అభివృద్ధి దిశగా గణనీయమైన మలుపు తీసుకుందని వెల్లడించింది. 2014 నుంచి 2023 వరకు ఉన్న పరిస్థితిని.. 2023 డిసెంబర్ నుంచి 2026 ఏప్రిల్ వరకు ఉన్న పరిస్థితిని వివరిస్తూ ప్రకటనను ఆర్‌టీసీ సంస్థ విడుదల చేసింది. 2014 నుంచి 2023 వరకు సీసీఎస్ బకాయిలు(పద్దీతో కలిపి) రూ.1096.90 కోట్లు(నవంబర్ 2023 నాటికి), పిఎఫ్ బకాయిలు రూ.2108.15 కోట్లు, ఎస్ఆర్‌బిఎస్ అండ్ ఎస్‌బిటీ బకాయిలు రూ.513.00 కోట్లు ఉండగా బ్యాంకు రుణాలు రూ.1480 కోట్ల నుంచి (జూన్ 2014 నాటికి) పెరుగుతూ 2023 నవంబర్ నాటికి రూ.2215 కోట్లకు చేరిందని తెలిపింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత 2023 నుంచి 2026 వరకు బకాయిలను తగ్గిస్తూ వస్తోందని తెలిపింది. సీసీఎస్ బకాయిలను గణనీయంగా తగ్గించి రూ.862 కోట్లకు చేర్చిందని తెలిపింది. పిఎఫ్ బకాయిలను తగ్గించి రూ.1714.39 కోట్లకు నియంత్రణ చేసిందని తెలిపింది. ఎస్ఆర్‌బీఎస్ అండ్ ఎస్‌బిటి బకాయిలను తగ్గించి రూ.493.02 కోట్లకు పరిమితం చేసిందని ప్రకటించింది. బ్యాంకు రుణాలను 2026 మార్చి నాటికి రూ.2685.02 కోట్లకు తగ్గించిందని పేర్కొంది. ఆర్థిక నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యల ద్వారా స్థిరత్వం సాధించినట్లు ఆర్‌టీసీ తెలిపింది. 2014 నుంచి 2023 వరకు కేవలం 12 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే నియామకం జరిగినట్లు ప్రకటించింది. 2023 నుంచి 2026 మార్చినవ వరకు 4538 పోస్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అందులో మెడికల్ ఆఫీసర్లు ఇప్పటికే నియమించడ్డారని, ట్రాఫిక్ మెకానికల్ సూపర్‌వైజర్ల రాత పరీక్షలు పూర్తయ్యాయని, ప్రస్తుతం సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపింది. శ్రామికుల నియామక ప్రక్రియ కూడా వెరిఫికేషన్ దశలో ఉన్నట్లు తెలిపింది. డ్రైవరు, కండక్టర్ నియామక ప్రక్రియ వేగవంతం చేయనున్నట్లు తెలిపింది. 2014 నుంచి 2023 వరకు 2556 బస్సులను రూ.700.51 కోట్లతో కొనుగులు చేసినట్లు తెలిపింది. నవంబర్ 2023 నాటికి ఆర్‌టీసీలో 9,074 బస్సులు ఉన్నాయని ప్రకటించింది. 2023 నుంచి 2026 వరకు 2815 బస్సులను కొనుగోలు చేయడానికి రూ.1078.04 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. 2026 మార్చి నాటికి రాష్ట్రంలో 10,100 బస్సులు ఉన్నాయని ఆర్‌టీసీ తెలిపింది. 2014 నుంచి 2023 వరకు తొలగించబడిన ఒక్క ఉద్యోగిని పునర్నియామకం చేయలేదని.. కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలగించబడిన 244 మందిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకున్నట్లు ఆర్‌టీసీ సంస్థ పేర్కొంది.

అటల్ పెన్షన్ యోజనలో 9 కోట్ల మంది చేరిక

చరిత్రాత్మక మైలురాయిని సాధించిన పథకం

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక సామాజిక భద్రతా పథకమైన అటల్ పెన్షన్ యోజనకు భారీ స్థాయిలో దరఖాస్తులు వస్తున్నాయి. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీచే నిర్వహించబడుతున్న ఈ అటల్ పెన్షన్ యోజన-2026 పథకంలో ఇప్పటి వరకూ 9 కోట్ల మంది చందాదారులుగా చేరారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారవర్గాల సమాచారం ప్రకారం ఈ చందాదారులతో మొత్తం స్థూల నమోదులను అధిగమించి పెన్షన్ యోజన పథకం ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. ఈ పథకం యొక్క పెరుగుతున్న విస్తరణ, ప్రభావానికి మరో నిదర్శనంగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నమోదులు 1.35 కోట్ల చందాదారులను దాటాయి. ఇది పథకం ప్రారంభమైనప్పటి నుండి ఒకే ఆర్థిక సంవత్సరంలో నమోదైన అత్యధిక నమోదులను సూచిస్తుంది. దేశంలోని పౌరులందరికీ సార్వత్రిక సామాజిక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలనే దార్శనికతతో 2015 మే 9న ప్రారంభించబడిన అటల్ పెన్షన్ యోజన పథకం ప్రధానంగా పేదలు, అణగారిన వర్గాలు, అసంఘటిత రంగ కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా అమలు చేస్తున్న వాటా ఆధారిత పింఛను పథకం. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు, ప్రత్యేక ఆర్థిక బ్యాంకులు, సహకార బ్యాంకులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలు, స్థానిక ప్రభుత్వ అనుబంధ సంస్థలు, స్థానిక అభివృద్ధి సంస్థలు, తపాలా శాఖ యొక్క నిరంతర కృషి, కేంద్ర ప్రభుత్వం నుండి లభించిన నిరంతర మద్దతుతో ఈ పథకం గణనీయమైన వృద్ధిని సాధించిందని అధికారులు తెలిపారు. విస్తృతమైన ప్రచార కార్యక్రమాలు, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు, బహుభాషా అవగాహన సామగ్రి, మీడియా ప్రచారాలు మరియు క్రమమైన పనితీరు సమీక్షల ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు జిల్లాలకు ఈ పథకం పరిధిని విస్తరించడంలో చురుకైన పాత్ర పోషించింది. ప్రధానంగా ఈ పథక మూడు రకాల ప్రయోజనాలను అందించడం ద్వారా సంపూర్ణ సురక్షా కవచ్ (పూర్తి భద్రతా కవచం) కల్పించడానికి రూపొందించబడింది. చందాదారులు 60 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత వారికి నెలకు రూ. 1000 నుండి రూ.5 వేల వరకు హామీతో కూడిన పింఛను చెల్లించనుంది. అలాగే చందాదారు మరణానంతరం అదే పింఛను జీవిత భాగస్వామికి కొనసాగిస్తుంది. ఇక ఈ ఇద్దరూ మరణించిన తర్వాత 60 సంవత్సరాల వయస్సు వరకు పోగువడిన మూలధనాన్ని నామినీకి తిరిగి చెల్లించడం విశేషం. ఆదాయపు పన్ను చెల్లించే వారు మినహా, 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల భారత పౌరులందరికీ ఈ పథకం అందుబాటులో ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

మోడీ ప్రభుత్వంలో మారని పేదల స్థితిగతులు

అంబానీ, అదానీ ఆస్తులు పెరిగాయి

కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ ఇర్ఫాన్ అలీ ప్రమాణస్వీకారంలో మహేశ్‌కుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: మోడీ ప్రభుత్వంలో పేదవాడు పేదవాడిగానే ఉన్నారనీ, అంబానీ, అదానీ ఆస్తులు అమాంతం పెరిగి పోయానీ టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. టిపిసిసి మైనారిటీ విభాగం ఛైర్మన్‌గా కొత్తగా నియామకమైన మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గాంధీ భవన్, ప్రకాశం హాల్‌లో శనివారం జరిగింది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , మైనారిటీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ఎఐసిసి తెలంగాణ ఇన్‌చార్జ్ షకీల్ నవాజ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర ప్రముఖులు ఈ కార్య క్రమంలో పాల్గొన నున్నారు. టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మైనారిటీ ల నుంచి ఎమ్మెల్యే గా గెలవకపోవడం శోచనీయమనీ ఆవేదన చెందారు 2028 లో మెజార్టీ మైనారిటీ మెంబెర్స్ కి టికెట్స్ ఇస్తామని తెలిపారు

రూరల్ ఏరియా నుంచి మైనారిటీ ఛైర్మెన్ తీసుకురావాలని అనుకున్నామనీ చెప్పారు. మైనారిటీ విభాగాన్ని సంస్థాగతంగా బలోపేతం చేయాలనీ ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక మైన పార్టీ అని సిక్కు, కిసాన్ ,క్రిస్టియన్ మైనారిటీ ,ముస్లిం మైనార్టీ.. భారత ప్రధాని మోడీ అనేక అమలు ఇచ్చారనీ అధికారంలోకి వచ్చాక వాటిని ఏవి అమలు చేయలేదని విమర్శించారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశాన్ని సమూలంగా చదివారనీ తెలిపారు. తెలంగాణలో ప్రజా స్వామ్యబద్ధంగా మహిళా సెంట్రిక్ గా ప్రజాపాలన జరుగుతోందని చెప్పారు. ఎనిమిది మంది మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్లు నియమించామని,విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెడుతామని తెలిపారు.

మహ్మద్ ఇర్ఫాన్ అలీ జిల్లాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని హితవు చెప్పారు. బిఆర్ఎస్ హయంలో అనేక మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కెసిఆర్‌దే అని అన్నారు.. ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటానికి ఏం అర్హత ఉందనీ ప్రశ్నించారు. కార్మికుల తో సామరస్య పూర్వంకంగా చర్చలు జరిపి పరిష్కరించడం ప్రజాస్వామ్య పాలన లక్షణమనీ అన్నారు.

రెండేళ్లలో 50 శాతం ప్రభుత్వ సేవలన్నీ ఎఐతోనే!

ఎమిరేట్స్ సర్కారు నిర్ణయం

అబూదాబి, ఏప్రిల్ 25: గల్ఫ్ దేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇకపై 50 శాతం ప్రభుత్వ సేవలు, కార్యకలాపాలు ఏఐతోనే నడుస్తాయని ప్రకటించింది. ఏజెంటిక్ ఏఐ వినియోగాన్ని విస్తరించనున్నట్లు వెల్లడిం చింది. 2028 నాటికి ఈ మార్పులు తీసుకురానున్నట్లు యూఏఈ ప్రధాని షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మఖ్తుమ్ వెల్లడిం చారు. ప్రపంచంలోనే ఈ స్థాయిలో కృత్రిమ మేధ ను వినియోగించే తొలి దేశంగా యూఏఈ నిలవ నుంది. ఇక్కడ ఏఐ ఓ సపోర్ట్ టూల్‌గా మాత్రమే కాకుండా ఒక ఎగ్జిక్యూటివ్ పార్ట్‌నర్‌గా మారనుందని యూఏఈ ప్రధాని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలను మెరుగుపర్చడానికి, నిర్ణయాలు తీసుకొనే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈ సాంకేతికతను ఉపయోగిస్తామని తెలిపారు. ఏజెంటిక్ ఏఐ అంటే ఇప్పటివరకూ ఉపయోగిస్తోన్న ఏఐ వ్యవస్థలు సాధారణంగా మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాయి.

కానీ ఏజెంటిక్ ఏఐ అంతటితో ఆగదు. ఒక లక్ష్యం ఇస్తే దాన్ని సాధించడానికి అవసరమైన దశలను తానే నిర్ణయించుకుని, అవసరమైన చర్యలు తీసుకుని, పని పూర్తయ్యేవరకు ముందుకుసాగుతుంది. అంటే ఇది కేవలం సమాధానం చెప్పే ఏఐ కాదు. ఇప్పటివరకూ ఏఐ ఒక సాధనంలా పనిచేసింది. మనకు అవసరం ఉంటే ఉపయోగించుకునేలా ఉండేది. కానీ ఇప్పుడు ఏజెంటిక్ ఏఐ మనతో కలిసి పనిచేసే సహచరుడిలా మారుతున్నది. ఇది అవసరాన్ని అర్థం చేసుకుని, అనేక దశల్లో పనిచేసి, కొంతవరకు నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకుంటోంది. కాగా ఇది చిన్న మార్పు కాదని, సహాయక టెక్నాలజీ నుంచి సహకార టెక్నాలజీకి ప్రయాణమని టెక్ నిపుణులు చెబుతున్నారు.

ఉక్రెయిన్‌పై రష్యా ముప్పేట దాడి

కీవ్ ఏప్రిల్ 25: రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం మరోసారి అత్యంత భీకరంగా మారింది. 24, 25 తేదీల్లో రష్యా జరిపిన భారీ వైమానిక దాడి ఉక్రెయిన్‌ను అతలాకుతలం చేసింది. నిజానికి ఈ దాడి రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని ఊహించని మలుపు తిప్పింది. గడిచిన 24 గంటల్లో ఉక్రెయిన్‌లోని కీలక మౌలి

26kl13:26kl13.qxd 25-04-2026 22:31 Page 1

ఎమ్మెల్యేను కలిసిని రెవెన్యూ సర్వీసుల సంఘం జిల్లా నూతన కమిటీ

శ్రీకాకుళం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : రెవెన్యూ సర్వీసులు సంఘం జిల్లా నూతన కమిటీ శనివారం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలసి శాలువా, పుష్పగుచ్ఛం, మెమెంటోతో రెవెన్యూ అసోసి యేషన్ పక్షాన సత్కరించారు. ఈ సంద ర్భంగా ఉద్యోగులకు సంబంధించిన రాయితీ లపై ప్రభుత్వం దగ్గర ఉద్యోగుల తరపున మాట్లాడి వాటిని పరిష్కరించి ఇప్పించేందుకు ఉద్యోగుల తరపున కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం తరపున కోరడమైనది. జిల్లా అధ్యక్షులు బివివిఎన్ రాజు, సహా అధ్య క్షులు ఎస్.గణపతిరావు, అనంతరం శ్రీకాకుళం మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్ హనుమంతు కూర్మారావును కూడా ఈ సందర్భంగా రెవిన్యూ సర్వీసుల సంఘం పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి : డీఎస్పీ

కంచిలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మాదకద్రవ్యాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలని కాశీబుగ్గ డిఎస్పీ టి.భవాని అన్నారు. శనివారం కంచిలి బలియాపుట్టగ కాలనీలో వజ్ర ప్రహార్‌లో భాగంగా డివిజన్ స్థాయి పోలీస్ సిబ్బందితో కలిసి కార్టన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు 100 మంది పోలీసులు ప్రతి ఇంటిని తనిఖీ చేసి వాహన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయించి, మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు గంజాయి, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని యువకులు చదువుపై దృష్టి సారించి మంచి ఉన్నత స్థానాలు పొందాలని కోరారు. ఎవరైనా మత్తు పదార్థాలు కలిగి ఉన్న విక్రయాలు చేసిన స్థానిక పోలీసులకు తెలియ జేయాలని, అపరిచిత వ్యక్తులు కనబడిన పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. తనిఖీల్లో భాగంగా 18 ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు చూపించకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో సోంపేట సిఐ మంగరాజు, డివిజన్ సాయి పోలీస్ అధికారులు, ఈగల్ టీం, తదితరులు పాల్గొన్నారు.

మే 1 నుంచి జనగణన ప్రారంభం : కలెక్టర్

వీరఘట్టం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : జిల్లాలో మే నెల 1వ తేదీ నుండి 15 మండలాలు, 3 మున్సి పాలిటీలతో కలిపి మొత్తం 18 చోట్ల జనగణన ప్రక్రియ నిర్వహించబడుతుందని కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం కోసం జిల్లా వ్యాప్తంగా 1,744 మంది ఎన్యుమరేటర్లతో పాటు 302 మంది సూపర్‌వైజర్లను ప్రభుత్వం నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు ప్రజలు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయం గా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. మే 1 నుండి మే 30 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి వివరాలను సేకరిస్తారన్నారు. ప్రజలందరూ ఈ గణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని కూడా అధికారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

28న షిర్డీ సాయి ఆలయ 19వ వార్షికోత్సవం

ఆమదాలవలస, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) : షిరిడిసాయి ఆలయ 19వ వార్షికోత్సవ మహోత్సవాలు ఈ నెల 28వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు కట్యాచార్యులపేట మాజీ సర్పంచ్ ఎన్ని రామచం ద్రరావు శనివారం తెలిపారు. కార్యక్రమంలో ఉదయం సాయినాథుని అత్యంత ప్రీతిపాత్రమైన నారాయణ సేవ అనంతరం అన్న సమారాధన కార్యక్రమాలతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజలు విరివిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకొని వెళ్లాలని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు ఎన్ని రామచందర్రావు తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) : ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో, మండలంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ శనివారం పరామర్శించారు. మెట్టక్కివలస, పాత ఆమదాలవలస, చీమలవలస, పీర్ సాహిబు పేట, ముద్దాడపేట, తమ్మ య్యపేట, పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన, బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రవికుమార్ పరామ ర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు. ఆ కుటుంబాలను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సబ్ జైలును సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి రోషిణి

పాతపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : పాతపట్నం సబ్ జైలును శనివారం లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్, జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి శనివారం సందర్శించారు. జైలులోని బేరక్లను, స్టోర్ రూమ్‌ను మరియు వాష్ రూమ్‌లను స్వయంగా పరిశీలించి, పరిశుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఖైదీలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఖైదీలకు సొంతంగా అడ్వకేట్‌ను ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్తోమత లేకపోతే, అటువంటి వారికి ప్రభుత్వం తరపున ఉచితంగా అడ్వకేట్‌ను ఏర్పాటు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఖైదీలకు అందుతున్న ఆహార నాణ్యతను మరియు జైలు రికార్డులను ఆమె క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మే 9వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ గురించి ఖైదీలకు మరియు కక్షిదారులకు అవగాహన కల్పించారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు మరియు భార్యాభర్తల మధ్య ఉన్న మనస్పర్థలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిం చుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ వల్ల సమయం, ధనం ఆదా అవుతాయని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దోమల నివారణతోనే వ్యాధుల కట్టడి : డాక్టర్ హిమశ్రీ

పాతపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, దోమల నివారణ చర్యలు చేపట్టడం ద్వారానే ప్రమాదకర వ్యాధులను అరికట్టవచ్చని గంగువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి హిమశ్రీ పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాతపట్నం మండలం గంగువాడలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమల వృద్ధిని అరికట్టి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంటిఎస్ కాంచన, హెచ్ వి శంకర్, ఎల్ టి సింహాచలం, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

సీతంపేటలో ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

సీతంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మండల కేంద్రం సీతంపేటలో ప్రపంచ మలేరియా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ పార్వతి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మలేరి యా లక్షణాలు ఉంటే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త పరీక్షలు నిర్వహించుకోవాలని స్పష్టం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆసు పత్రి నుంచి ఎస్టీఆర్ అడ్వెంచర్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో బీబీ మిశ్రా, డాక్టర్ శివశంకర్, జిల్లా మలేరియా కన్సల్టెంట్ ఎల్.శ్రీకాంత్, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహన్ రావు. ఎమ్‌టిఎస్ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

కరాటే శిక్షణలో పసుపు బెల్టుకు అర్హత

రాజాం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: రాజాంలో శివ సైన్యం అకాడమీ ఆధ్వర్యంలో శనివారం పసుపు బెల్ట్ పరీక్షలు స్థానిక మార్కెట్ యా ర్డ్‌లో నిర్వహించారు.ఈ పరీక్షలకు విశాఖ పట్నం వడా కాయ్ అకాడమీకు చెందిన కే.నవీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని బెల్టుకు సంబంధించి పరీక్షలను పరిశీలించారు.ఈ బెల్ట్ పరీక్షల్లో 20 మంది పాల్గొని ఉత్తీర్ణత సాధించారు. అనంతరం వీరికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.వీరిలో జిఎంఆర్ డిఏవి పాఠశాలకు చెందిన కుప్పిలి కుశాల్, ప్రీతం,(12), కుప్పిలి. శ్రీజన్ (7) పరీక్షలకు ఎంపికయ్యారు.ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినందుకు తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

భూసార పరీక్షలతో పంట దిగుబడి

సంతకవిటి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : భూసార పరీక్షలతోనే పంట దిగుబడులకు ఆస్కారం ఉందని ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ టీం లీడర్ గంటా ధనుంజయ అన్నారు. సంతకవిటి మండలం గోళ్ళవలసలో భూసార పరీక్షలు వలన కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేల పరీక్షలు చేయడం వలన పంటలకు తగిన మోతాదులో ఎరువులు వాడడం వలన పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చునని చెప్పారు. రానున్న ఖరీఫ్‌లో పొడి పద్ధతులలో వరి సాగు చేయడం వలన నీటి తడులు తగ్గడం, కూలీలు కొరతను అధిగమించవచ్చునని చెప్పారు. డ్రమ్ సీడర్ సీ డ్రిల్ మొదలైన పద్ధతులు కోసం వివరించారు. సమన్వయకర్తలు పి.రామలక్ష్మి, కే. కిషోర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఈదుపురం పీహెచ్‌సీలో వైద్యసేవలు మెరుగుపర్చండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ఈదుపురం పి హెచ్ సి లో వైద్య సేవలు మెరుగు పర్చాలని వైస్సార్సీపీ నాయకులు కోరారు. ఈ మేరకు పరిశీలించారు. ఒక డాక్టర్‌తో పాటు 4 మంది సిబ్బంది అవసరం కలదని, ఫార్మసీ రూమ్‌లో వేడిమి వలన మందులు ఎండకు ఎక్స్‌పోజ్ అవుతు న్నాయని, తద్వారా వాటి ప్రయోజనం తగ్గే అవకాశం కలదని, హాల్‌లో వెలుతురు కొరకు ఏర్పాటు చేసిన షీట్ వలన ఎండ ప్రభావం వలన విపరీతమైన రేడియేషన్ మరియు ఉక్కపోత కలుగుతుందని అన్నారు. కిడ్నీ రోగులకు అందుబాటులో ఉంచాల్సిన 14 మందులకు గాను కేవలం 5 రకాల మందులు కొద్ది రోజుల క్రితం ఏర్పాటు చేసారని తెలుస్తుందని, మొత్తం మీద ఒక గొప్ప ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్దేశించిన ప్రయోజనం పూర్తి స్థాయిలో నెరవేర్చలేదనే అభిప్రాయం కలుగుతుందని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన సామాగ్రి కొనుగోలుకు గత ఆర్థిక సంవత్సరంలో రూ 1.75 లక్షలు మంజూరు చేయగా వాటిని వాడుకోకపోవటం వలన ఫండ్ వెనక్కు పోయిందని. మొత్తంగా ఈ ఆసుపత్రి నిర్వహణ సరిగా జరగక రోగులు ఇబ్బందులు పడుతున్నారనే మాట వాస్తవమని అన్నారు. గమనించిన అంశాలు డిఎంహెచ్‌వోకి తెలియజేయడం జరిగిందన్నారు. వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ప్రేమ్ కుమార్, గాంధీ పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

పాతపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం విజయవం తంగా కొనసాగుతోంది. ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం లో శనివారం సాయి కుటుంబ సభ్యులు, స్వర్గీయ పారశెల్లి సరస్వతి 46వ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఆమె కుమారు డు, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షు లు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు సహకారంతో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాతపట్నం కన్వీనర్, సాయి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాటసారులకు, స్థానికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో సత్యసాయి సేవా సమితి చేస్తున్న ఈ కృషిని స్థానికులు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మండలో ఆపరేషన్ వజ్రప్రహార్ మెగా కార్డన్‌సెర్చ్

సీతంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: మండ గ్రామంలో ఆపరేషన్ వజ్రప్రహార్ మెగా కార్డన్ సెర్చ్ శనివారం నిర్వహించారు. డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, మన్యం ఎస్పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని సీతంపేట ఎస్పై వై.ఆమన్నరావు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. 120 మంది వ్యక్తులను తనిఖీ చేపట్టడంతో పాటు 10 వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీ చేసిన వాహనాలకు సరైన పత్రాలు ఉన్నందున వాటిని స్వాధీనం చేసుకోలేదని స్పష్టం చేశారు. ఇద్దరు వ్యక్తులు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నాటు సారాని రవాణా చేయుటకు ఇద్దరు వేరువేరుగా చెరో 10 లీటర్లు నాటు సారాను కలిగి ఉండగా ఇద్దరి వ్యక్తులు వద్దనుండి సుమారు 20 లీటర్లు నాటు సారాను స్వాధీన పర్చుకొని సదరు వ్యక్తులైన సవర తోటడు, సవర తవిటమ్మా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పాలకొండ బత్తిలి ధోని భాయ్ స్టేషన్ పోలీసులు ఎస్సైలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

మున్సిపల్ వార్డుల విభజన షెడ్యూల్ మార్పు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : ఇచ్ఛాపురం మున్సిపాల్టీలో వార్డుల విభజన ప్రక్రియకు సంబంధించి షెడ్యూల్లో మార్పులపై మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్టు మున్సిపల్ కమిషనర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జనగణన ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం చేర్పులు మార్పులు చేసినట్టు తెలిపారు. మే 17 తేదీ వరకూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు. వార్డుల విభజన ప్రతిపాదనలకు అవకాశం ఇచ్చినట్టు చెప్పారు. ఫారం1 నోట్ జారీకి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ మే 18 నుంచి 25 వరకూ అంటే వారం రోజులు ఉంటుందని తెలిపారు. 25 నుంచి జూన్ 5 వరకూ 12 రోజుల పాటు అభ్యంతరాలు స్వీకరిస్తారని చెప్పారు. జిల్లా కలెక్టర్ ద్వారా కమిషనర్‌కి, డైరెక్టరేట్‌కి నివేదికకు జూన్ 6 నుంచి 11 వరకూ 6 రోజుల పాట సమయం ఇచ్చినట్టు తెలిపారు. వార్డు విభజన ప్రతిపాదనల ఆమోదానికి జూన్ 12 నుంచి 23 వరకూ అంటే 12 రోజుల సమయం ఇచ్చినట్టు చెప్పారు. చివరిగా వార్డులను విభజిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ జూన్ 24 నుంచి 26 మధ్యలో ఇచ్చేందుకు నిర్ణయించినట్టు కమిషనర్ తెలిపారు.

విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

కొత్తూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలోని వసప గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యం ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థినుల సౌకర్యార్థం నిర్మించిన అదనపు తరగతి గదులను పాతపట్నం శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ప్రారంభించారు. సమగ్ర శిక్ష నిధుల నుంచి సుమారు రూ.212.02 లక్షల అంచనా వ్యయంతో ఈ భవనాలను నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు ప్రైవేటు సంస్థలకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా ఈ భవనాలను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేశామని, ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థినులు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భవన నిర్మాణదారులు ఏ1 కాంట్రాక్టర్ పొగిరి అర్జున, పొగిరి వినోద్ కుమార్, మండల కూటమి నాయకులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సవ ఏర్పాట్లు పరిశీలన

కోటబొమ్మాళి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: పెద్ద హరిశ్చంద్రపురం గ్రామంలో ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న శ్రీ అసిరి తల్లి అమ్మవారి సిరి మహోత్సవ ఉత్సవాలు ఏర్పాట్లను టెక్కలి డిఎస్పి కె.లక్ష్మణరావు, కోటబొమ్మాళి ఎస్సై వి.సత్యనారాయణ గ్రామ పెద్దలతో కలిసి సందర్శించి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గ్రామాన్ని పర్యవేక్షించి, ఉత్సవాలు సజావుగా నిర్వహించేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గ్రామ పెద్దలు, గ్రామస్తులు సహకరించాలని వారు కోరారు.

శ్రీకాకుళం వార్త

కూటమి పాలనలో పేదల ఆరోగ్యానికి గ్రహణం : రెడ్డి శాంతి

పాతపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా అతలాకుతలమైందని, పేదలకు వరప్రసాదమైన 'ఆరోగ్యశ్రీ'ని ఈ ప్రభుత్వం అటకెక్కించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్య లు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో జగనన్న ప్రభుత్వంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, పేదవాడు వైద్యం కోసం అప్పులపాలు కాకూడదని సంకల్పించారని, కానీ నేడు కూటమి పాలనలో పేదవారికి వైద్యం అందడమనేది ఒక అందని ద్రాక్షలా మారిందని ఎద్దేవా చేశారు. పేదల ఆరోగ్య బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకుని, కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేలా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ పరిధిని ఏకంగా 3,257 చికిత్సలకు పెంచి, పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారని, ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి గ్రామంలోనూ ఇంటింటికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసి ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్యులే రోగుల వద్దకు వెళ్లి సేవలు అందించే గొప్ప వ్యవస్థను జగనన్న నిర్మించారని కొనియాడారు. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం నిధుల కొరత అనే కుంటి సాకుతో వైద్య సేవలను నిలిపివేసే ప్రయత్నం చేస్తోందని, నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకపోవడం వల్లే నేడు ఆరోగ్యశ్రీ సేవలకు తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. బకాయిలు రాక ఆసుపత్రుల్లో రోగులను చేర్చుకోవడానికి నిరాకరిస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీసం సిరంజీలు, దూది, మందులు, సర్జికల్ పరికరాలు కూడా అందుబాటులో లేకపోవడం అత్యంత దౌర్భాగ్యకరమైన విషయమన్నారు. ప్రభుత్వం ఆస్పత్రులకు సరిపడా మందులను సరఫరా చేయకపోవడంతో, అక్కడి సిబ్బందే రోగులకు మందుల చీటీలు రాసి బయట కొనుక్కోమని పంపుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే మేల్కొని యుద్ధ ప్రాతిపదికన మందుల కొరతను తీర్చాలని, పేద రోగులకు మెరుగైన ఉచిత వైద్యం అందేలా చూడాలని ఆమె డిమాండ్ చేశారు.

మామిడిపల్లి స్వర్ణ గ్రామ సచివాలయం తనిఖీ.

సంతకవిటి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మండలం మామిడిపల్లిలో స్వర్ణ గ్రామ సచివాలయాన్ని ఎమ్మార్వో సుదర్శనరావు శనివారం విజిట్ చేయడం జరిగింది. సచివాలయంలో అందుతున్న సేవలపై ఆయన ఆరా తీశారు. అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఏవైనా ఫిర్యాదులు ఉంటే పరిష్కరించాలని సచివాలయం సిబ్బందికి సూచించడం జరిగింది. హాజరు రిజిస్టర్ రికార్డ్‌ను తనిఖీ చేయడం జరిగింది. అలాగే మంతిని గ్రామంలో రిచెర్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టి రీ సర్వే ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే గ్రామంలో రీ సర్వే గ్రామ సభ నిర్వహించి భూముల సర్వే విధానం రికార్డులను సరిదిద్దడం రీ సర్వేలో ఏవైనా తప్పులు గమనించినట్లయితే వెంటనే తనని సంప్రదించాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్వో సుదర్శనరావు రీ సర్వే డీటీ జై బాబు వీఆర్వోలు సర్వేరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోగాబెణిలో పీఎండీఎస్ విత్తనాల కిట్లు తయారీ

కంచిలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మండలం భోగాబెణి గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయ అధికారులు 10 జాతులు 30 రకాల విత్తనాలు కలిపి ఒక కిట్టు 15 కేజీలు తయారు చేయడం జరిగింది. రైతులకు పిఎండిఎస్ వలన ఉపయోగం ఈ పీఎండీ వేస్తే యూరియా డిఏపి వాడకం తగ్గుతుందని రైతులకు వివరించడం జరిగింది. పీఎం డేస్ వేస్తే భూసారం పెరుగుతుందని, భూమిలో తేమ శాతం పెరుగుతుందని, జీవ వైవిధ్యం పెరుగుతుందని పీఎం డేస్ వలన ఆదాయం వస్తుందని రైతులకు మండల యాంకర్ శివానందం తెలియజేశారు. ఈ పీఎం డేస్ వలన భూసారం పెరగడమే కాకుండా ఎరువుల వినియోగం తగ్గుతుందని రైతులు తొలకరి వర్షాలు కంటే ముందస్తుగా వేసుకోవడం వలన భూమి తేమ పెరుగుతుంది. భూమిలో జీవవైవిధ్యం కూడా పెరుగుతుందని రైతులందరికీ వివరించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్సి యజమాని కుణితి వెంకటరమణ, వీఓఏ భారతి, అంపురం యూనిట్ ఐసిఆర్‌పిలు, ట్రయినీ ఐసీఆర్‌పీలు, లీడ్ ఫార్మర్లు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

నీటి భద్రత, భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా .. జలధార, జలహారతి

శ్రీకాకుళం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం "జలధార-జలహారతి" కార్యక్రమాన్ని నిర్వహిస్తోం దని డ్వామా డైరెక్టర్ షణ్ముఖరావు అన్నారు. జలధార జలహారతి కార్యక్ర మంలో భాగంగా శనివారం శ్రీకాకుళం రూరల్ సింగుపురం గ్రామం, ఎచ్చెర్ల మండలం ఎస్.యం. పురం గ్రామంలో చెరువులలో జరుగుతున్న పనులతో పాటు లోటుపాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పాత చెరువులు, కుంటలు, వాటికి అనుసంధానమైన కాలువలు, వంకలు తదితర జల వనరులను పూడికతీత చేయడం, జంగిల్ క్లియరెన్స్ నిర్వహించడం ద్వారా నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించడం వంటి పనులను గుర్తించి చేపట్టడం జరుగుతుంద

26-4-9th cheli.qxd:26-4-9th cheli.qxd 1/1/02 6:03 AM Page 1

వెండి జుమ్కీల చమక్కులు

భారతీయ ఆభరణాలలో వెండి జుమ్కీలు మహిళల అందాన్ని ప్రతిబింబించే శాశ్వత ఆభరణాలు. సంప్రదాయాన్ని ప్రేమించే వారికి, ఆధునిక శైలిని అనుసరించేవారికి ఒక అద్భుత ఎంపిక. పాశ్చాత్య దేశాల్లో భారతీయ జుమ్కాలపై ఆసక్తి ఇటీవలి కాలంలో ఎక్కువైంది. ముఖ్యంగా వెండి జుమ్కీలు (Silver Jhumkas) మహిళల అందాన్ని మరింత మెరుగు పరుస్తూ, సంప్రదాయం, ఆధునికతను సమన్వయం చేసే అద్భుతమైన ఆభరణాలు. ఇవి పాతకాలం నుండి ఇప్పటి వరకు ఫ్యాషన్‌లో ఎప్పటికీ వెలసిపోని ట్రెండ్‌గా కొనసాగుతున్నాయి.

వెండి ఒక పవిత్ర లోహం. ఆరోగ్యానికి కూడా మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. వెండి జుమ్కీలు ధరించడం వల్ల చర్మానికి ఎలాంటి హానీ కలగదు, అందువల్ల అన్ని వయస్సుల మహిళలు వీటిని సులభంగా ధరించవచ్చు. వీటి మెరుపు సున్నితంగా ఉండి, ఎక్కువ ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

వెండి జుమ్కీలు అనేక రకాల డిజైన్‌లలో లభిస్తాయి. సంప్రదాయ టెంపుల్ డిజైన్‌లు, ఆక్సిడైజ్డ్ స్టైల్, ట్రైబల్ మోటిఫ్‌లు, ముత్యాలతో అలంకరించిన జుమ్కీలు ఇలా ఎన్నో రూపాలలో ఇవి అందుబాటులో ఉంటాయి. ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకతను కలిగి ఉండి, వివిధ సందర్భాలకు అనుకూలంగా ఉంటాయి.

సాంప్రదాయం, ఆధునికతల మేలు కలయిక

పెళ్లిళ్లు, పండుగలు, పూజలు వంటి సంప్రదాయ వేడుకలలో వెండి జుమ్కీలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయి. అదే సమయంలో, ఇవి ఆధునిక దుస్తులతో కూడా అద్భుతంగా సరిపోతాయి. కుర్తీలు, చుడీదార్లు, శారీలు, లేదా వెస్ట్రన్ డ్రెస్సులు. ఏదైనా దుస్తులతో జత చేసినప్పటికీ ఇవి స్టైలిష్ లుక్‌ను అందిస్తాయి.

తక్కువ ఖర్చు.. మన్నిక హెచ్చు

వెండి జుమ్కీలు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండటం, దీర్ఘకాలం మన్నే గుణం, ఎప్పటికీ ఫ్యాషన్‌లో ఉండటం.. వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. ఇవి రోజువారీ ఉపయోగానికి కూడా అనువైనవి. ప్రతి మహిళ ఆభరణాల సేకరణలో తప్పక ఉండాల్సిన ఒక ప్రత్యేకమైన అలంకారం .

మెలోనీ సెల్ఫీతో 'జుమ్కా'

ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక సెల్ఫీ ఇప్పుడు భారత సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వెండి జుమ్కీలు (చాంద్ బాలీ తరహా) ధరించి ఆమె తీసుకున్న ఈ ఫొటో ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన భారతీయ నెటిజన్లు ఆనందంతో స్పందిస్తూ, బాలీవుడ్ సినిమా 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ'లోని 'వాట్ జుమ్కా' పాటను గుర్తుచేసుకుంటూ మీమ్స్, కామెంట్లతో హోరెత్తించారు.

భారతీయుల దృష్టి మాత్రం ఆమె సందేశం కంటే ఎక్కువగా ఆమె ధరించిన జుమ్కాలపైనే నిలిచింది.

జార్జియా మెలోనీ జుమ్కాలు ధరించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పవర్ సూట్‌పై జుమ్కాలు

ధరించిన వీడియోలను పంచుకున్నారు. ఇది భారతీయ సంప్రదాయ ఆభరణాలపై ఆమెకున్న ఇష్టాన్ని తెలియజేస్తోంది.

గత నెలలో పారిస్ ఫ్యాషన్ వీక్‌లో ప్రముఖ బ్రాండ్ రాల్ఫ్ లారెన్, తమ కలెక్షన్‌లో భాగంగా జుమ్కా తరహా చెవిపోగులను ప్రదర్శించింది. అయితే, వెస్టర్న్ దుస్తులతో జుమ్కాలను ఎలా స్టైల్‌గా ధరించవచ్చో మెలోనీ తన సెల్ఫీతో చూపించారు. ఆఫీస్ వేర్ లేదా వెస్టర్న్ దుస్తులతో సంప్రదాయ ఆభరణాలను జత చేయడం ఇప్పుడు ఒక ట్రెండ్‌గా మారింది. షార్ప్ సిల్హౌట్ దుస్తులతో ఇలాంటి జుమ్కాలు ధరిస్తే ప్రత్యేక ఆకర్షణ వస్తుంది. గోల్డ్ జుమ్కాలు లేత రంగులు, ఆలివ్ గ్రీన్ వంటి వాటిపై, సిల్వర్ జుమ్కాలు నలుపు, నీలం వంటి ముదురు రంగులపై చక్కగా నప్పుతాయి.

పెళ్లిళ్లకు వాడే బరువైన జుమ్కాలను ఆఫీసులకు వేసుకోకపోవడమే మంచిదని ఫ్యాషన్ నిపుణులు సూచిస్తున్నారు.

ఖర్జూరాలతో ఆరోగ్యం

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పండ్లలో ఖర్జూరాలు ఒకటి. ఇవి ప్రధానంగా ఎడారి ప్రాంతాల్లో పెరుగుతాయి. తీపి రుచితో పాటు అధిక పోషక విలువలు కలిగి ఉంటాయి. ఇప్పటి వేగవంతమైన జీవనశైలిలో మనం తినే ఆహారం పోషక విలువలు తగ్గిపోయాయి. ఈ సందర్భంలో ఖర్జూరాలు ఒక మంచి సహజ ఆహారంగా పనిచేస్తాయి.

మన ఆరోగ్యానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాలు ఇందులో సమృద్ధిగా లభిస్తాయి. ఖర్జూరాలు సహజంగా లభించే అత్యంత పోషక, ఔషధ గుణాలు కలిగిన పండ్లు. ఇవి మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన మోతాదులో ఖర్జూరాలను మన రోజు వారీ ఆహారంలో చేర్చుకుంటే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇవి శరీరానికి శక్తిని ఇవ్వడమే కాకుండా, వివిధ శరీర క్రియలను సక్రమంగా నిర్వహించడానికి సహాయపడతాయి. ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. ఖర్జూరాల్లో ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనత (అనీమియా) సమస్యను తగ్గించడంలో సహాయ పడుతుంది.

వీటిలో పొటాషియం ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. మాగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు ఎముకలకు బలం ఇస్తాయి. ఖర్జూరాలు గర్భిణీలకు శక్తిని ఇస్తాయి. ప్రసవ సమయాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

ఖర్జూరాలు ఖర్జూర చెట్లపై పెరుగుతాయి. ఇవి చిన్నవిగా, పొడవుగా ఉండి తీపి రుచిని కలిగి ఉంటాయి. తాజా ఖర్జూరాలు (Fresh Dates), ఎండబెట్టిన ఖర్జూరాలు (Dry Dates) అనే రెండు రకాలుగా అందుబాటులో ఉంటాయి. సహజ చక్కెరలు ఉండటం వల్ల వెంటనే శక్తిని అందిస్తాయి. అలసట, బలహీనత ఉన్నప్పుడు ఉపయోగకరం. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణక్రియ సక్రమంగా ఉంటుంది.

ఖర్జూరాల్లో ముఖ్యమైన పోషకాలు: సహజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్), ఫైబర్ (ఆహార తంతువు), ఐరన్ (లోహం), పొటాషియం, మాగ్నీషియం విటమిన్ B కాంప్లెక్‌లు లభిస్తాయి. ఖర్జూరాలు ప్రధానంగా మధ్య ప్రాచ్య దేశాలలో విస్తృతంగా పండిస్తారు. ఉదాహరణకు: సౌదీ అరేబియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్; భారతదేశంలో రాజస్థాన్, గుజరాత్ వంటి ప్రాంతాల్లో ఖర్జూరాలను పండిస్తున్నారు.

రమజాన్ సమయంలో ఖర్జూరాల వినియోగం మరింత పెరుగుతుంది.

బామ్మగారూ.. జాగ్రత్తండోయ్!

వృద్ధాప్యంలో చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు. పట్టణంలో సీతమ్మ అనే వృద్ధ మహిళ (72). పిల్లలు అందరూ బయట పట్టణాల్లో ఉండేవారు, కాబట్టి ఆమె ఎక్కువ సమయం ఇంట్లో ఒంటరిగానే గడిపేది. సీతమ్మ చాలా జాగ్రత్తగా ఉండే వ్యక్తి. కానీ ఒకరోజు చిన్న తప్పిదం ఆమెకు పెద్ద పాఠం నేర్పింది.

ఒక ఉదయం, సీతమ్మ స్నానం చేయడానికి బాత్‌రూమ్‌లోకి వెళ్లింది. నేల కొంచెం తడిగా ఉండడంతో ఆమె జారి పడిపోయింది. అదృష్టవశాత్తూ పెద్ద గాయం ఏమీ కాలేదు, కానీ ఆమెకు భయం వేసింది. "ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకూడదు" అని ఆమె నిర్ణయించుకుంది. ఆ రోజు నుంచే సీతమ్మ కొన్ని మార్పులు చేసుకుంది:

మొదటిగా.. ఆమె బాత్ రూమ్ స్లిప్ కాకుండా ఉండే మ్యాట్ వేసుకుంది. తడి నేలపై నడిచేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని గుర్తు చేసుకుంది. రెండవది.. గోడలకు పట్టుకోడానికి గ్రాబ్ బార్స్ (పట్టీలు) అమర్చించింది. వాటిని పట్టుకుని నడవడం వల్ల ఆమెకు ధైర్యం వచ్చింది. మూడవది.. బాత్ రూమ్‌లో మంచి వెలుతురు ఉండేలా చూసుకుంది. చీకటిలో అడుగు జారే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమెకు తెలుసు. నాలుగవది.. స్నానం చేసే సమయంలో తొందరపడకుండా, నెమ్మదిగా కదలాలని అలవాటు చేసుకుంది. ఐదవది.. ఎప్పుడైనా అవసరం అయితే సహాయం కోసం ఒక బెల్ లేదా ఫోన్ దగ్గర ఉంచుకుంది.

కొన్ని రోజుల తర్వాత ఆమె పొరుగింటి లక్ష్మమ్మతో మాట్లాడుతున్నప్పుడు. "మన వయసులో జాగ్రత్తలు చాలా ముఖ్యం. చిన్న జారిపడటం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది" అని చెప్పింది. ఆ మాటలు విన్న లక్ష్మమ్మ కూడా తన ఇంట్లో అలాంటి మార్పులు చేసుకుంది. ఒంటరిగా ఉన్నప్పుడు మరింత జాగ్రత్తగా ఉండేది

ఆ తర్వాత సీతమ్మ బాత్ రూమ్‌కి వెళ్లేటప్పుడు ధైర్యంగా, జాగ్రత్తగా ఉండేది. తన అనుభవం వల్ల ఇతరులకు కూడా అవగాహన కలిగించగలిగిందనే సంతోషం ఆమెకు కలిగింది.

వేసవి చిట్కాలు

సాధారణ సమయాల్లో కంటే ఎండా కాలంలో పిల్లలకు, పెద్దలకు ఇలా.. ఏ వయస్సు వారికైనా దాహం అధికమవుతుంది. వేసవి పిల్లల దాహారి తీరాలంటే..

- కాచి చల్లార్చిన నీటిని బాటిల్స్‌లో పోసి చంటి పిల్లలకు తాగించండి.
- ఎండ అధికంగా వున్న సమయంలో కాస్త పంచదార, ఉప్పు కలిపిన నీళ్లు తాగించండి.
- కొన్ని ఖర్జూరం పండ్లను నీళ్లలో నానబెట్టి ఆ నీటిని తాగిస్తే దాహం తీరుతుంది.
- పిల్లలకు అప్పుడప్పుడు కొబ్బరినీళ్లు, పండ్లరసాలు, నిమ్మరసం తాగించడం మంచిది.
- పండ్లు తినగలిగిన నెలల పిల్లలకు పండ్లు తినిపించండి. తద్వారా వేసవి దాహం తీరుతుంది.
- బార్లీ గింజలను బాగా ఉడకబెట్టి ఆ నీళ్లలో పాలు, పంచదార వేసుకొని రోజూ రెండు పూటలా తాగితే వేడి ఎక్కువగా వున్నవారికి మంచి ఫలితాలుంటాయి.
- వడదెబ్బకు గురవకుండా వుండేందుకు పచ్చిమామిడి తొక్కలు నీటిలో మరిగించి, చల్లార్చి వడగట్టి పంచదార కలిపితీసుకుంటే వడదెబ్బ తగ్గుతుంది.

చిన్నవయసులోనే క్రమశిక్షణతో పెంచాలి..

"బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు (వృద్ధుడైనప్పుడు) దాని నుండి తొలగిపోడు" (సామెతలు 22:6), "చిన్నబిడ్డలను నాయొద్దకు రానియ్యుడి, వారి నాటంకపరచవద్దు, దేవునిరాజ్యము ఈలాటివారిదే" (మార్కు 10:14). ప్రస్తుతం విద్యార్థులకు వేసవి సెలవులు ఆరంభం అయ్యాయి.

దీంతో అనేక చోట్ల బిబిఎస్ (వెకేషన్ బైబిల్ స్కూల్) జరుగుతున్నాయి. పిల్లలు చిన్నవయసులోనే యేసుక్రీస్తును గురించి తెలుసుకోవాలి. అందుకే ప్రతి చర్చిలోనూ పిల్లలకోసం ప్రత్యేక "సండే స్కూల్ ఉంటుంది. పిల్లలు అక్కడ బైబిల్ కథలు, మిషనరీల కథలు వినడం, యాక్షన్ సాంగ్స్, బైబిల్ వాక్యాలను నేర్చుకోవడం వంటివన్నీ ఉంటాయి. ప్రస్తుతం బిబిఎస్ గురించి ప్రత్యేకంగా చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసినవి. కాబట్టి పిల్లల్ని బిబిఎస్కు తప్పనిసరిగా తల్లిదండ్రులు పంపాలి. దేవుడియందు భయభక్తులు, క్రమశిక్షణ గల జీవితం, నైతిక విలువలు వంటివెన్నో నేర్చుకునే అవకాశం ఉంటుంది.

పిల్లలు చిన్నవయసులో ఏదైతే నేర్చుకుంటారో పెద్దవారైనప్పుడు దాన్ని మర్చిపోరు. అందుకే బాలుడు (పిల్లలు) నడవాల్సిన మార్గంలో వారిని నేర్పించాలి. పెద్దవారైనప్పుడు ఎంత చెప్పినా వినిపించు కోరు. దేవుడు పిల్లల్ని ఎంతో ప్రేమిస్తున్నాడు. కాబట్టి ప్రతి పిల్లవారిపట్ల మనం శ్రద్ధకలిగి, పిల్లలకు దేవుడి వాక్యాన్ని బోధిస్తూ, వారు రక్షణ పొందేలా మనవంతు కృషి చేద్దాం.

– పి.వాణిపుష్ప

ఫ్యామిలీ డ్రామా 'గోదారి గట్టుపైన'

సుమంత్ ప్రభాస్, సుభాష్ చంద్ర, రెడ్ పప్పర్ ప్రొడక్షన్స్ గోదారి గట్టుపైన ట్రైలర్ ఏప్రిల్ 27న రిలీజ్ యంగ్ హీరో సుమంత్ ప్రభాస్ రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా గోదారి గట్టుపైన తో అలరించబోతున్నారు. సుభాష్ చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథానాయికగా నటించగా, జగపతి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే టీజర్, సాంగ్స్ అద్భుతమైన రెస్పాన్స్ తో సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు. గోదారి గట్టుపైన ట్రైలర్ ఏప్రిల్ 27న లాంచ్ చేయనున్నారు. ట్రైలర్ అనౌన్స్మెంట్ పోస్టర్ లో సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ క్యూట్ రొమాంటిక్ వైబ్ తో కనిపించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి నాగ వంశీ కృష్ణ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని సాయి సంతోష్, ప్రొడక్షన్ డిజైన్‌ను ప్రవాల్య, ఎడిటింగ్‌ను అనిల్ కుమార్ పి, సౌండ్ డిజైన్‌ను నాగార్జున తల్లపల్లి నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం మే 8న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది.

వాలా హౌస్‌ఫుల్ రన్ కావడం ఆనందం

సక్సెస్ మీట్ లో సుప్రీం హీరో సాయి దుర్గతేజ్

యూనానిమస్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ లో నిర్వహించారు. ఈ వేడుకకు సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్, హీరో నిఖిల్ సిద్ధార్థ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సక్సెస్ మీట్ లో సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. వాలా2 టీమ్ అందరికీ అభినందనలు. ఈ సినిమా వర్డ్ ఆఫ్ మౌత్‌తో పికప్ అయింది. షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఇలాగే అన్ని షోలు ఫుల్ కావాలని కోరుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకులకు చాలా మంచి మనసుంది. అన్ని సినిమాలు చూస్తారు, ప్రోత్సహిస్తారు. మంచి సినిమాకి ఎలాంటి సరిహద్దులు ఉండవు. మంచి సినిమాను అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. సాహు గారు ఈ సినిమాతో అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. మీ అందరి సపోర్ట్ తో తెలుగులో కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. నిఖిల్ త్వరలో స్వయంభూతో వస్తున్నారు. ఆయనకు కూడా ఆల్ ది వెరీ బెస్ట్. నిఖిల్ సిద్ధార్థ్ మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. నేను ఈ సినిమా థియేటర్‌లో చూసాను. ప్రతి క్యారెక్టర్‌ను చూసి చాలా ఎంజాయ్ చేశాను. థియేటర్‌కు వెళ్లినప్పుడు.. మెల్లగా థియేటర్ మొత్తం హౌస్‌ఫుల్ అయింది. ఇది పెద్ద సక్సెస్. ఒక ప్రేక్షకుడిని థియేటర్‌కు తీసుకురావడం అంత ఈజీ కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల హౌస్‌ఫుల్స్ పడుతున్నాయి. నేను కడుపుబ్బ నవ్వుకున్నాను. కొన్ని కామెడీ బ్లాక్స్ అదిరిపోయాయి. ప్రతి క్యారెక్టర్ చాలా సహజంగా కనిపించింది. హ్యాపీడేస్ మలయాళంలో మంచి ఆదరణ పొందింది. అక్కడకి వెళ్ళినపుడు ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. అది మంచి జకాలేజ్ స్టోరీ. వాలా కూడా కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో వచ్చి ఆదరణ పొందడం ఆనందంగా వుంది. మలయాళంలో పెద్ద హిట్. తెలుగులో కూడా అదే స్థాయిలో ఆడాలని కోరుకుంటున్నాను.

'కన్న' టీజర్ లాంచ్

మాధురి ప్రజెంట్స్, పాషనేట్ ఫిలిం మేకర్స్, సినిమాటిక్ విజువల్ స్టూడియో సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం కన్న. ఎస్ఎన్ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వంలో కాసరగడ్డ, రవీంద్ర, వెంకీ, మురళి, బంటు, మంజు వెంకట్, దేవా, బృందావనం మూవీ టీమ్, మేకర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యాక్టర్ వెంకీ మాట్లాడుతూ... ఇది చిన్న సినిమా కావచ్చు కానీ అందరు గుర్తు పెట్టుకునే సినిమా అవుతుంది అన్నారు. ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. హీరోయిన్ గీతికా రథన్ మాట్లాడుతూ..టీజర్ చుస్తే చిన్న సినిమాలా అనిపించడం లేదన్నారు. ఈ సినిమాలో తాను సత్య పాత్ర పోషించినట్లు చెప్పారు. ఈ మూవీ చూసిన తరువాత అందరూ తనను సత్య అని గుర్తుపెట్టుకుంటారు అని చెప్పారు. ఇంత మంచి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి కి థాంక్స్ చెప్పారు. అందరు సినిమాకు సపోర్ట్ చేయాలని కోరారు. హీరో కార్తిక్ శివన్ మాట్లాడుతూ.. పిలవగానే వచ్చిన హీరో చైతన్య రావుకు థాంక్స్ చెప్పారు. ప్రస్తుతం తనకు ఏ సినిమా బ్యాగ్రౌండ్ లేదన్నారు. ఇప్పటి వరకు తన వెన్నంటి నడిపిన తన తండ్రినే తనకు బ్యాగ్రౌండ్ అని చెప్పారు. అలాగే సినిమా చుసిన తరువాత ఈ మూవీ తనకు బ్యాగ్రౌండ్ అవుతుందని చెప్పారు. ఈ సినిమా అందరికి కనెక్ట్ అవుతుందని చెప్పారు. క్రికెట్, లవ్, ఎమోషనల్ స్టోరీ ఈ మూడు ఎమోషన్స్ ప్రధానంగా సినిమాలో చూపించినట్లు చెప్పారు. ఇక ఈ కన్న చిత్రం పరిశ్రమలో నిలిచిపోతుంది చెప్పారు.

తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ చిత్రం కన్న టీజర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హీరో చైతన్య రావు, హీరో కార్తిక్ శివన్, హీరోయిన్ గీతికా రథన్, మంజు వెంకట్, సినిమా యాక్టర్స్, టెక్నీషన్స్ తదితరులు పాల్గొన్నారు. చైతన్యరావు చేతులు మీదుగా విడుదలైన కన్న టీజర్ విడుదల అయింది. ఈ చిత్రాన్ని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ టీజర్ లాంచ్ కార్యక్రమంలో హీరో కార్తీక్ శివన్, హీరోయిన్ గీతికా రథన్, కిట్టయ్య, రూపేష్, ప్రేమ్ కృష్ణ , సూరజ్, రామ్ పటాస్, వేణు, డైరెక్టర్ నాని

'మందాడి' శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు..

సుహాస్, సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మండాడ్డి. ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్లు, టైటిల్ పోస్టర్లతో అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. ఈ సినిమా అంతా కూడా తీరప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో సాగుతుంది. ఇక ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నిర్మిస్తోంది. మదిమారన్ పుగళేంది తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఎంతో సుదీర్ఘమైన, సవాలుతో కూడిన షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు. ప్రతీదీ రియలిస్టిక్‌గా ఉండాలన్న ఉద్దేశంలో రియల్ లొకేషన్స్‌లో ఎంతో శ్రమించి షూటింగ్ చేశారు. ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ సీన్స్, ఒళ్లుగగుర్పొడిచే సెయిల్‌బోట్ రేస్ సన్నివేశాలు ఇలా ఎన్నెన్నో ఈ చిత్రంలో ఉన్నాయి. ఇప్పుడు షూటింగ్ కంప్లీట్ అవ్వడంతో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని ప్రారంభించారు. సూరి, సుహాస్‌లు పాత్రలకు తగ్గట్టుగా తమ శరీరాకృతిని, లుక్స్‌ను మార్చుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీతో సుహాస్ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. ఇందులో సుహాస్ ఓ డిఫరెంట్ పాత్రను పోషించారు. ఇక ఈ ప్రాజెక్ట్ కోసం సుహాస్ ఏకంగా వంద రోజుల్ని కేటాయించారు.

హీరో పుట్టినరోజున చిత్ర కాన్సెప్ట్ పోస్టర్ విడుదల

భజరంగి క్రియేషన్స్, ఆర్ ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ సంయుక్తంగా పాపిరెడ్డి కాలవపల్లి, రామిరెడ్డి అల్లూరి నిర్మాతలుగా రాయలసీమ కడప బ్యాక్ డ్రాప్ లో జరిగిన సరికొత్త ప్రేమ కథతో నూతన చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏపీ04 రామాపురం సినిమాతో ప్రేక్షకుల మన్ననా పొందిన దర్శకుడు యు పేమారెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ కేశవ కాలవపల్లి అనే కొత్త హీరోని పరిచయం చేస్తున్నారు. ఈ సినిమాకి వినోద్ వైలా సంగీతం అందిస్తున్నారు. హీరో పుట్టినరోజు సందర్భంగా సినిమా కాన్సెప్ట్ పోస్టర్ను మూవీ టీం విడుదల చేసింది. ఇతర నటీనటులు,

సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని జూన్ మొదటి వారం నుంచి షూటింగ్ మొదలవుతుందని మూవీ టీం పత్రికా ముఖంగా తెలియజేసింది.

పూరి జగన్నాథ్ స్లమ్ డాగ్ స్పెషల్ ఫిల్మ్

సినీ పరిశ్రమలో 26 ఏళ్ల పూర్తి చేసుకున్న డైరెక్టర్ పూరి జగన్నాథ్ స్లమ్ డాగ్ స్పెషల్ ఫిల్మ్ గా గుర్తుండిపోతుందని ప్రశంసల వర్షం కురిపించిన విజయ్ సేతుపతి ఫుల్ స్వింగ్ లో జరుగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ రిలీజ్ కు రెడీ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ స్టార్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ స్లమ్ డాగ్ షూటింగ్ పూర్తైంది. ప్రస్తుతం అన్ని భాషల్లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. 33 టెంపుల్ రోడ్ అనే గ్రిప్పింగ్ ట్యాగ్‌లైన్‌తో ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి మోహన్ పిక్చర్స్ జెబి నారాయణరావు కొంద్రోల్లాతో కలిసి నిర్మిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బద్రీ సినిమాతో దర్శకుడిగా పరిచయమైన పూరి జగన్నాథ్, ఆ సినిమా విడుదలై 26 ఏళ్ల పూర్తిచేసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ సేతుపతి తన దర్శకుడిని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో స్పెషల్ పోస్ట్ షేర్ చేశారు.

26vzm15:26vzm15.qxd 26-04-2026 00:21 Page 1

అభ్యుదయకు బెస్ట్ స్కూల్ అవార్డు

బొబ్బిలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : గీతం యూనివర్సిటీ మదర్ థెరిస్సా ఆడిటోరియంలో బిజ్ హబ్ జర్నలిస్టు ఎం.ఎన్గారు నిర్వహించిన ఎడ్యుకేషనల్ అవార్డ్స్ కార్యక్రమంలో బెస్ట్ స్కూల్ ఇన్నోవేషన్ విభాగంలో బెస్ట్ స్కూల్ అవార్డు అభ్యుదయ స్కూల్ కి దక్కింది. గత 45 సంవత్సరాలుగా అతి తక్కువ ఫీజుతో , అత్యుత్తమమైన ఫలితాలను అందిస్తూ ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులు అందించి మంచి స్థాయికి చేరుకునేందుకు కృషి చేయడంతో పాటు రక్తదాన , ఉచిత వైద్య , నేత్ర శిబిరాలు కేన్సర్ అవగాహన సదస్సులు నిర్వహించి, వరద బాధితులకు, అగ్ని ప్రమాద బాధితులను ఆదుకొని, అనాథ, దివ్యాంగులకు అవసరమైన సరుకులు అందిస్తూ, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఫీజులో రాయితీ కల్పిస్తూ మానవతా విలువలతో కూడిన విద్య అందించి 10వ తరగతి పరీక్షలలో కూడా తనదైన శైలిలో జిల్లా రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధిస్తున్నందుకు గాను అభ్యుదయకు ఈ గౌరవం దక్కింది. ఖిఈ కార్యక్రమంలోవిశాఖపట్నం ఎంపి భరత్ మంత్రి కొండపల్లి శ్రీని వాస్, పలాస ఎం.ఎల్.ఏ గౌతు శిరీష, మెడికే చైర్ పర్సన్ డా శిరీష రాణి పాల్గున్నారు. అనంతరం వారి చేతుల మీదుగా ఈ అవార్డును అభ్యుదయ ప్రిన్సిపాల్ డా. చింత శారద అందుకున్నారు.

పాలిసెట్ విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ

గరివిడి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : గరివిడి ఎస్ డి ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల, ఎస్ ఆర్ జె కళాశాలలో శనివారం నిర్వహించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్(పోలి సెట్) పరీక్షల కు హాజరైన విద్యార్థులకు 700 వాటర్ బాటిళ్ల ను శ్రీరామ్ నగర్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ్ నగర్ అధ్యక్షులు బలిజేపల్లి రవి,ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి ప్రసన్న కుమార్ తదితరులు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి విద్యార్థుల దాహార్తి తీర్చారు.. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మంచి నీటి బాటిళ్లు సరఫరా చేయడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. లయన్స్ క్లబ్ సేవలు విస్తృత పరచడం లో ముందుండటాన్ని పలువురు అభినందించారు.

జనసేన ఆధ్వర్యంలో రేపు అన్నదానం

బొబ్బిలి, ఏప్రిల్ 25, ప్రభాతవా ర్త : బొబ్బిలి జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆంధ్రల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ క్యాంటీన్ జనసేన పార్టీ ఇంచార్జి డా,, గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం బొబ్బిలి జనసేన పార్టీ కార్యాలయం ఆవరణలో 100 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పడాల అరుణమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. అదేవిధంగా ప్రతి మంగళవారం రామభద్రపురం మండలంలో చిన్నమ్మతల్లి వారి దేవాలయం ఆవరణలో 100 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం జరుగును. కావున జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు .

ఎల్నినో ఖరీఫ్ కార్యచరణపై శిక్షణ

రామభద్రపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : మండలం రామభద్రపురం నాయుడు వలస గ్రామములో రెండవరోజు ఎల్ నీనో, ఖరీఫ్ కార్యా చరణ పై శిక్షణ నిర్వహించారు. నాయుడువలస తెంటు సత్యం పొలంలో ద్రవ జీవామృతం, జిల్లేడు కాషాయం తయారీ చేయడం జరిగినది. బొబ్బిలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మధుసూధనరావు మాట్లాడుతూ ఎల్నినో ప్రభా వం రైతుకు ఆదాయం పెరగాలంటే శిలీడీళీ నవధాన్యాలు విత్తుకోవడం మంచిది అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ రీజినల్ కోర్డినేటర్ కె ప్రకాష్ మాటలాడుతూ పండ్ల తోటల్లో, మెట్టు ప్రాంతాల్లో అర్ధ చంద్రకార పద్ధతిలో ఆరుతడి పంటలు సాగుచేయడం తెలిపారు.ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది ఎం రమేష్ మాట్లాడుతూ విత్తనం నుండి విత్తనం వరకు రైతులు అవలంభించవలసిన పద్ధతులు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అమరా శివ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పి సూర్యలక్ష్మి, వి లక్ష్మి, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో రైతులకు నిత్య ఆదాయం

దత్తిరాజేరు, ఏప్రిల్ 25, ప్రభాత వార్త : నవధా న్యాల సాగు పంటల వల్ల రైతులకు నిత్య ఆదా యం లభిస్తుందని వ్యవసాయ అధికారి.కె గోవింద మ్మ అన్నారు నవధాన్యాల సాగు మరియు ఖరీఫ్ సన్నసిద్ధతపై ద్విద్యావాసి గ్రామంలో వ్యవసాయ సహాయకులు ఏ.పీ సీఎన్ ఎఫ్ పి ఎం డి ఎస్ రెండో రోజు శిక్షణ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవధాన్యాల సాగు పంటల వైవిధ్యం మరియు రాబోయే ఎల్నినో వర్ష పరిస్థితులకు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రైతులకు నిత్యం ఆదాయం వచ్చే విధంగా డ్రాప్ ప్రూఫ్ మోడల్ మరియు ఆఫ్ మూన్ మోడల్ ఏ గ్రేడ్ మోడల్ విత్తన గురుకుల తయారీ మరియు ఘనజీవామృతం క్వాలిటీ ద్రవ జీవామృతం నీమాస్త్రం బీజామృతం తయారీ విధానం మరియు బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ ఉపయోగాల గురించి కులంకుశంగా వివరించడం జరిగింది. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడ్ని ఆదుకున్న ఎమ్మెల్యే బేబీనాయన

బొబ్బిలి, ఏప్రిల్ 25 ప్రభాతవా ర్త : అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఆటోమొబైల్ షాప్ యజమానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బేబీనాయన ఆరికతోట గ్రామస్తుడు బుగత అచ్యుతరావు బొబ్బిలి పట్టణం, ఫ్లైఓవర్ డౌన్‌లో (ఆముక్త స్టీల్స్ ఎదురుగా) ఆటోమొబైల్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు.. ఈరోజు ఉదయం ప్రమాదవ శాత్తు వారి షాపు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమయ్యింది. ఈ విషయం రాష్ట్ర కలింగవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ సుంకరి సాయిరమేష్ ద్వారా తెలుసుకున్న శాసనసభ్యులు ఆర్.వి.ఎస్. కె.కె.రంగారావు (బేబీ నాయన), బాధితునికి రూ20,000/ తక్షణ ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. ఇందిరమ్మ కాలనీ పెద్దలు ఆ డబ్బును బుగత అచ్యుతరావుకి అందజేశారు

ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలి

పాచిపెంట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసా యం సాగుపై ప్రతి ఒక్క రైతు ఆసక్తి కనపరచా లని పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ రైతులకు సూచించారు. మం డలంలో పాంచాలి రైతు సేవా కేంద్రంలో శనివారం ధాత్రిమాత బచావో నిర్గని సమితి" ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంకి సర్పంచ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మండల వ్యవసాయ అధికారి ఇంచార్జ్ అనురాధ మండల టీడీపీ అధ్యక్షులు, సర్పంచ్ గూడేపు యుగంధర్, ఎంపీటీసీ ఉమామహేశ్వరరావు ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్లు సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తిచేయాలి

బలిజిపేట, ఏప్రిల్ 25 ప్రభాత వార్త : మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ సెల్ఫ్ ఎన్యూ మరేషన్ వెంటనే పూర్తి చేయాలని ఎంఈఓ 1 సామల సింహాచలం శనివారం ఒక ప్రకటన లో కోరారు. జనాభా గణన 2026 లో భాగంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు స్వీయ గణన ను డిజిటల్ మోడ్ లో తమ మొబైల్ ఫోన్ లోనే ప్రాథమిక వివరాలు సమర్పించే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.

ఏటీఎం సెంటర్ల వద్ద మోసం చేస్తున్న దొంగ అరెస్టు

కొత్తవలస, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) : తెర్లం మండలం నకు చెందిన శ్యామ్ సుందర్ కొత్తవలసలో ఏటీఎం దగ్గర ఉండి ఏటీఎం కార్డుతో డబ్బులు తీయడం రాని వారికి తీసి ఇచ్చినట్లు నటించి ఏటీఎం కార్డు మార్చి పలు నేరాలుకు పాల్పడుతున్న శ్యాంసుందర్ కొత్తవలస పోలీసిలు సానివారం అరెస్ట్ చేసాడు.వివరాలు లోనికి....డబ్బులు తీయడం రాన సీయాద్రి శ్రీనుకు డబ్బులు తీసి ఇచ్చినట్లు నటించి కొంత డబ్బు ఆయనకు తీసి ఇచ్చి, ఏటీఎం బదులు వేరొక ఏటీఎం ఆయనకు ఇచ్చి అతని మోసగించి అతని అకౌంట్ లో నుండి 13000 రూపాయలు డ్రా చేయడం జరిగింది . ఖచ్చితమైన సమాచారం ప్రకారం కొత్తవలస పోలీస్ల అతన్ని పట్టుకొని విచారించి అతని వద్ద నాలుగు ఏటీఎం కార్డులను, వివిధ రకాల బ్యాంకులవి అతను దొంగలించిన 10 000/ రూపాయిలనురికవరీ చేసిరి. అతని రిమైండ్ నిమిత్తం కొత్తవలస కోర్టుకు తరలించడం జరిగిందని కొత్తవలస షణ్ముఖరావు తెలియజెసిరి.

ఆదిత్య పాఠశాలకు బెస్ట్ స్కూల్ ఇన్నోవేషన్ అవార్డు

నెల్లిమర్ల, ఏప్రిల్ 25, ప్రభాత వార్త : నెల్లిమర్ల పట్టణం లోని శ్రీ ఆది త్య పబ్లిక్ స్కూల్ కు బెస్ట్ స్కూల్ ఇన్నోవేషన్ 2026 అవార్డు లభించింది. ఈ అవార్డును విశాఖకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్, మోటివేటర్ "బిజీ హబ్" క్రియేషన్ సంస్థ ప్రతినిధి ఎంఎన్ఆర్ సౌజన్యంతో విశాఖలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖ ఎంపీ శ్రీ భరత్ చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ వి సూరిబాబు, ప్రిన్సిపాల్ అమృత అందుకున్నారు. పది జిల్లాల నుండి 150 నామినేషన్లు రాగా అందులో 42 స్కూల్స్ ను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సమాచారం. అవార్డుల పంపిణీ కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మెడిసిటి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శిరీష రాణి, బిజీ హబ్ స్థాపకులు ప్రముఖ జర్నలిస్ట్ ఎం.ఎన్.ఆర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. సూరిబాబు మాట్లాడుతూ ఇటువంటి అవార్డ్స్ రావడం వల్ల తమకు బాధ్యత మరింత పెరిగిందని, విద్యార్థులకు విలువలు, నైపుణ్యం కూడిన విద్యను అందించే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ అమృత మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి కారణమైన ఉపాధ్యాయులు, విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు సహకారం అందించడం వలన ఇటువంటివి సాధిస్తున్నామని తెలియజేశారు. రానున్న రోజుల్లో నూతన విద్యా విధానానికి అడుగులు వేస్తూ ఉన్నతమైన విద్యను అందిస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా బిజీ హబ్ సంస్థ అధినేత ఎం.ఎన్.ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

పరిహారం చెల్లించాలని రైతుల ధర్నా

నెల్లిమర్ల, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త) : మండలంలోని సారిపల్లి గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న తారక రామతీర్థసాగర్ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కాలువలో ముంపునకు గురవుతున్న తమ భూములకు పరిహారం వెంటనే చెల్లించాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సారిపల్లి గ్రామానికి చెందిన రైతులు శనివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు పరిహారం చెల్లించిన తర్వాతే భూముల్లోని చెట్ల వేలం పాట వేయాలన్నారు. భూ సేకరణకు సంబంధించి అవార్డు ఎంక్వయిరీ కూడా సక్రమంగా చెయ్యలేదని తహసీల్దారు దృష్టికి తీసుకొచ్చారు. అలాగే 1200 ఎకరాల భూములు కోల్పోయి, పూర్తిగా నిరాధారమైన తమ గ్రామానికి పీఏఎఫ్ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ శ్రీకాంత్ కు, ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు మజ్జి రామారావు, సారిపల్లి నాగరాజు, సారిపల్లి గురునాధరావు, పాలూరి భానూజి, తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు అవగాహన : డీపీఎం

సాలూరు, ఏప్రిల్ 25, ప్రభాత వార్త : మండలంలో ఉన్న మరిపిల్లి, కందులపదం తోనాం గ్రామాల్లో వెలుగు డీపీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు.శనివారంఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు మహిళలు చిరు వ్యాపారాలు చేసు కొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అలాగే బ్యాంకుల ద్వారా వారికి రుణాలు మంజూరు చేయడమే కాకుండా శ్రీనిధి ద్వారా కొన్ని రుణాలు అందజేస్తామని క్లారిటీ ఇచ్చారు.అంతేకాకుండా మహిళలందరు ఏ వ్యాపారం చేస్తే లాభాలు వస్తాయో ప్రణాళిక వేసుకోవాలని దీంట్లో ఆకులుతయారి, గొర్రెలు,మేకల,కోళ్ల పెంపకం ఇంకా పండ్లు, కూరగాయల వ్యాపారం మంచిదని స్పష్టం చేశారు.అలాగే మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందుతే వారి పిల్లలను ఉన్నతంగా చదివించుకోవచ్చని అలాగే కుటుంబానికి ఆసరాగా ఉండటమే కాకుండా కొంత ధనం పొదుపు చేసుకోవచ్చని పలు సూచనలు చేశారు. ఏపీఎం జయమ్మ,సీసీలు,సిబ్బంది పాల్గొన్నారు.

జనగణనను విజయవంతం చేయాలి

నెల్లిమర్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: జనగణన 2027ను పక్కా సమాచార సేకరణ ద్వారా విజయవంతం చేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తాసిల్దార్ కే. శ్రీకాంత్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారంతో ముగిసిన ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ కుటుంబ సమాచారాన్ని రాబట్టాలని సూచించారు. జన గణనకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన ప్రశ్నావళిలోనే అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమాచారాన్ని రాబట్టాలని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ శ్రీకాంత్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే. రామకృష్ణ రాజు, నగర పంచాయతీ కమిషనర్ జనార్ధన రావు, రిసోర్స్ పర్సన్‌లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సారా కేసుల్లో 22 మందికి బైండోవర్

గరుగుబిల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద అక్రమ మద్యం మరియు నాటు సారాయి కేసుల్లో పట్టుబడిన 22 మంది ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడమైనది. ఒక సంవత్సరం కాలంలో మరలా అక్రమ మద్యం మరియు నాటు సారాయి కేసుల్లో పట్టుబడిన యెడల ఒక లక్ష రూపాయలు జరిమానాతో పాటు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించబడును అని ఒక ప్రకటనలో తెలిపినారు.ఈ సందర్భంగా ప్రైవేట్ తి4 మద్యం షాప్ యజమానులకు చట్టంలో గల నియమ నిబంధనలను పాటించాలని, మధ్యాన్ని లీళిశి ధరలకే విక్రయించాలని, ఎక్కడైనా గొలుసు దుకాణాలు గాని,ఇతర రాష్ట్రాలకి చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ గాని,నాటు సారాయి గాని అమ్మకాలు జరిపినచో కఠిన చర్యలు తీసుకోబడునని మరియు 9440902373(ది।) నెంబర్ కి తెలియపరచాలని సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచుతామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి ఈ సందర్భంగా తెలియజేసినారు.

తలారిలో రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలు



లక్కవరపుకోట, ఏప్రిల్ 24, ప్రభాత వార్త : మండలంలోని ఎల్. కోట తలారి గ్రామంలో వెలసిన శ్రీ సత్యవమ్మ పేరంటాలు 5 వ తీర్థ మహోత్సవం సందర్భంగా సత్యవమ్మ తనయులు గుమ్మడి సత్యన్నారాయణ (సింగపూర్) రామకృష్ణ ఆధ్వర్యంలో పలు పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు 28 వ తేది మంగళవారం నాడు ఈ ఉత్సవం జరుగుతుంది అని ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు తో పాటు అరు నుంచి 10 వ తరగతి చదువు తున్న విద్యార్థిని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ఏర్పాటు చేస్తున్నామని గెలుపొందిన వారికీ 10 బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని మొదటి బహుమతి 10 వేలు6 వేలు 5 వేలు నుంచి ప్రారంభం అయి 10 వ బహుమతి 1500 గా పెట్టడం జరిగింది. అలాగే జిల్లా స్థాయి కోలాటం పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని అని అలాగే రాష్ట్ర స్థాయి గ్రుర్రం పందాలు సోలో విభాగం ఆలాగే గ్రూప్ గుర్రాల పోటీ కూడా ఏర్పాటు చేసాము అన్నారు. సాయంత్రం మెగా మల్టీ ఈవెంట్స్ బై రవి క్రియేటర్స్ బాలు రైడర్స్ వారి డాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు.జిల్లా పరిసత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బొత్స ఝాన్సీ మాజీ ఎంపీ ఏం వి వి సత్యన్నారాయణ మాజీ ఎమ్మెల్యే లు కడుబండి ఎమ్మెల్సీరఘురాజు ఇతర ముఖ్య నాయకులు విచ్చేయనున్నారు అని నిర్వాహకులు గుమ్మడి సత్యనారాయణ తెలిపారు పోటీలలో పాల్గొనదలచిన వారు 9491798502, 9908346862 9398600292 ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవొచ్చు అని తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో చలివేంద్రం

దత్తరాజేరు, ఏప్రిల్ 25 ప్రభాత వార్త: మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో చలివేంద్రాన్ని తాసిల్దార్ హరి కిరణ్ ఏర్పాటు చేసి శనివారం సిబ్బందితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలు దాహార్తిని తీర్చడానికి చలివేంద్ర పెట్టమన్నారు నిత్యం కార్యాలయానికి ప్రజలు రైతులు వస్తారని అత్యవసర సమయంలో నీరు ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు నిత్య ప్రజలు రాకపోకలు చేస్తున్నారని వారికి చలివేంద్రంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఏ ఎస్ ఓ జగన్నాథం రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణరావు జూనియర్ సహాయకులు అనిల్ వీఆర్వోలు కంప్యూటర్ ఆపరేటర్ సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో పశుసంపదది కీలకపాత్ర

గరివిడి, ఏప్రిల్25, ప్రభాత వార్త : దేశ ఆర్థిక వ్యవస్థలో పశు సంపద కీలక పాత్ర పోషిస్తుందని గరివిడి పశువైద్య కళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ టి.ప్రసాద రావు అన్నారు. రైతులకు అండగా నిలిచి పశుసంరక్షణ ,పశువులు ఆరోగ్య పరిరక్షణలో పశువైద్యులు కీలక భూమిక పోషిస్తూ దేశాభివృద్ధి లో భాగస్వామ్యులు అవడం గర్వకారణం అని ఆయన పేర్కొన్నారు. గరివిడి పశువైద్య కళాశాల, పశు పరిశోధనా కేంద్రాల్లో శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పశు పరిశోధన కేంద్ర ప్రాంగణంలో గొఱ్ఱెల కు నట్టల నివారణ మందులు వేశారు.మేకలకు వ్యాధినిరోధక టీకాలు వేసి నోరులేని జీవాల ఆరోగ్యాన్ని కాపాడేందుకు బాటలు వేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి అసోసియేట్ డీన్ ప్రసాదరావు, పశుపరిశోధనా కేంద్ర ఇంచార్జి పరిశోధ నాధికారి డాక్టర్ ఎస్.గంగునాయుడు,విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ వై ఆర్ అంబేద్కర్,టెక్నికల్ అధికారి డాక్టర్ మురళీధర్ తదితరులు పశువైద్య నిపుణులు మాట్లాడుతూ జంతువులు కళ్ళల్లో ఉన్న బాధను చూసి చికిత్స అందించే గొప్ప వైద్య వృత్తి పశువైద్య వృత్తి అని వారన్నారు.వైద్యులు మనుషులు ప్రాణాలు కాపాడితే, పశువైద్యుడు మానవాళినే కాపాడుతున్నారన్నారు. పశువులు నుండి మనుషులకు జూనిటిక్ వ్యాధులు రాకుండా కాపాడే గొప్ప వృత్తి అని వారన్నారు. పశువైద్య విద్యార్థులు నిష్ణాతులైన వైద్యులుగా ఎదగాలని వారు కాంక్షించారు. పశువుల పట్ల జాలి,దయ కలిగి, నిబద్ధతతో పనిచేస్తామని పశువైద్య విద్యార్థులతో కళాశాల ప్రొఫెసర్‌లు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.

ఎల్‌టీఆర్ కేసులు విచారణ

కురుపాం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: మండలం నీలకంఠపురం పంచాయతీ ధర్మలక్ష్మీపురం గ్రామానికి సంబంధించిన ఎల్‌టీఆర్ కేసుల విచారణను శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ డి సి ట్రైబల్ వెల్ఫేర్ కోర్టులో డిప్యూటీ కలెక్టర్ దిలీప్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరువర్గాల వారు తమ వాదనలు వినిపించారు. ఒక వర్గం తాము పూర్వం నుండి గిరిజన ప్రాంతాల్లోనే నివసిస్తూ జరద గ్రామం నుండి జుంబిరి గ్రామానికి, అక్కడి నుండి ధర్మ లక్ష్మీపురం ఎస్టీ గిరిజన కాలనీలోకి వచ్చి ప్రభుత్వం భూమిలో నివాసం ఏర్పరచుకున్నామని, తమకు గ్రామ సభ తీర్మానం కూడా ఉందని తెలిపారు. అయితే మరో వర్గం తరఫున ఇది గ్రామ కంఠం కాదని, గిరిజనుడు పైల రామన్న దొర నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలోనే ప్రభుత్వం గిరిజన కాలనీ నిర్మించి ఇచ్చిందని వాదించారు.ఇరువైపుల వాదనలు విన్న అధికారి పూర్వాపరాలు సమగ్రంగా పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ విచారణలో గిరిజన ఎ జేఏసీ ప్రతినిధులు దుక్క సీతారాం, కోలక గౌరమ్మ, ఫిర్యాదుదారుడు బిడ్డిక రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైడే డ్రైగా పాటిస్తే జ్వరాలు మాయం

కొత్తవలస, ఏప్రిల్ 25 (ప్రభాత వార్త): కొత్తవలస పి హెచ్ సి పరిధిలో గల మంగళపాలెం లో వైద్యాధికారి ఆదేశాలు మేరకు నిల్వ నీటిలో ఉన్న దోమలు బ్రీడింగ్ ప్లేసెస్ లోలార్వా లను గుర్తించి ఎలిమినేట్ చేయాలని ఆదేశించినట్లు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు . ఇంటి లోపల బైట నీరు నిల్వలేకుండా కాలువల్లో నీరు వెళ్ళే టట్లు చూడాలని, నీటి తొట్టెలు , గోలేలు, కుండీలు వారానికి ఒకసారి కడిగి అరబెట్టాలని, ఓవర్ హెడ్ ట్యాంక్స్ పై మూతలు ఉంచాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా జ్వరాలు రాకుండ సాయంత్రం ఇంటి కిటికీలకు మెస్ లు అమర్చాలని, కూలర్లు, ఫ్రిజ్, ఫ్లవర్ వాజ్ లలో నీరు నిల్వలేకుండా చూడాలని ఆరోగ్య విద్య అందించారు. పంచాయతీ సర్పంచ్, సెక్రటరీ సహకారం తో కాలువల్లో దోమలు నివారణకు ఏబేట్ మందు పిచికారీ చేయించాలని తెలిపారు. జ్వరాలు నమోదు అయితే రక్త పరీక్షలు చేయాలని సిబ్బంది కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ సూరిదేముడు,హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ , ఎమ్ .ఎల్.హెచ్.పి.దాక్షాయణి,ఏ. ఎన్. ఎం. లక్ష్మీ , ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

మలేరియా అవగాహన సదస్సు

పార్వతీపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : మలేరియా నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా ఆరోగ్య కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా నియంత్రణ స్లోగన్స్ తో అవగాహన కల్పించారు. 2026 సంవత్సరానికి గాను నివేదించిన సారాంశం "మలేరియా ముగించేందుకు ప్రేరణతో ముందడుగు, ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు తప్పనిసరిగా చేయాలి" కు సంబంధించి డి.ఎం.హెచ్.ఓ సూచనలు చేశారు. మలేరియా కు కారణమైన దోమల పృద్ధి చెందకుండా వాటి లార్వా నిర్మూలనపై పూర్తి దృష్టి సారించాలని ఇందుకు సమన్వయ శాఖలతో పాటుగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఇంటి లోపల, పరిసరాలలో ఎక్కడా నీరు నిల్వ లేకుండా చేయడం అత్యంత ముఖ్యమని, ప్రతీ వారం డ్రైడే పాటించాలని, దోమ తెరలను వినియోగించుకోవాలని అన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికపుడు గ్రామాల్లో ఫీవర్ సర్వే చేపడుతూ జ్వర లక్షణాలు సత్వరమే గుర్తించాలన్నారు. జిల్లా కలెక్టర్ గారు ప్రవేశపెట్టిన ఖిమా ఊరికి మలేరియా వచ్చిందిఖి కార్యక్రమం తో శాఖల సమన్వయం బలపడిందనీ, మలేరియా నియంత్రణకు ఎంతగానో దోహదపడుతున్నదనీ ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎం. సూర్యనారాయణ, ఆరోగ

26-04pg10exHMNWJQE.qxd:26-04pg10exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1

రాహుల్ క్యాచ్ జారవిడిచిన శశాంక్

క్యాచ్ జారిందో.. మ్యాచ్ పాయే!

కోహ్లీ క్యాచ్ డ్రాప్ చేసిన వాషింగ్టన్

క్యాచ్ డ్రాపయిందో.. మ్యాచ్ గోవిందా. క్రికెట్‌లో ఇది సరిచేయలేని పొరపాటుగా చాలాసార్లు రుజువైంది. ముఖ్యంగా టీ20ల్లో అయితే కాస్తీగా మారుతోంది. ఇక ఐపీఎల్‌లో చిన్న పొరపాటు కూడా మ్యాచ్ దిశను పూర్తిగా మార్చగలదు. ఆరంభంలోనే క్యాచ్ వదిలేస్తే, అందునా విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ లాంటి మేటి బ్యాట్స్‌మెన్ ఇచ్చిన లడ్డూ లాంటి క్యాచ్‌లు వదిస్తే ఫలితం ఎలా ఉంటుందో ఆర్సీబీ-గుజరాత్ టైటాన్స్, నిన్నటి ఢిల్లీ క్యాపిటల్స్-పంజాబ్ కింగ్స్ మ్యాచ్ రిజల్ట్ చూస్తే అర్థమవుతుంది.

(వార్త క్రీడా విభాగం)

అరుణ్ జైట్లీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో అర్ష్‌దీప్ సింగ్ వేసిన షార్ట్ డెలివరీని కేఎల్ రాహుల్ పుల్ షాట్ ఆడాడు. డీప్ స్క్వేర్ లెగ్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న శశాంక్ సింగ్ వైపు ఆ బంతి నేరుగా వెళ్ళింది. అత్యంత సులభమైన ఆ క్యాచ్‌ను పట్టుకోవడంలో శశాంక్ విఫలమయ్యాడు. క్యాచ్ వదలడమే కాకుండా ఆ బంతి కాస్తా బౌండరీకి వెళ్లడంతో పంజాబ్ జట్టుకు డబుల్ షాక్ తగిలింది. ఈ తప్పు చూసిన అర్ష్‌దీప్ తీవ్ర నిరాశకు గురవ్వగా, స్టాండ్స్‌లో ఉన్న ప్రీతి జింటా ముఖం కూడా వాడిపోయింది. డగౌట్‌లో కోచ్ రిక్కీ పాంటింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు.

శశాంక్ ఇచ్చిన లైఫ్ లైన్‌తో కేఎల్ రాహుల్ ఏకంగా 152 రన్స్ చేశాడు. గుజరాత్ బౌలర్లను చెడామడా బాదుతూ 67 బంతుల్లోనే ఈ స్కోరు చేశాడు. నితీష్ రాణాతో కలిసి 220 రన్స్ భాగస్వామ్యంతో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఏకంగా 264 రన్స్ సాధించిపెట్టాడు. గత లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌లో కూడా శశాంక్ ఏకంగా మూడు క్యాచ్‌లు వదిలేశాడు.

గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లోనూ ఇలాగే జరిగింది. విరాట్ కోహ్లీ.. మహ్మద్ సిరాజ్ వేసిన తొలి ఓవర్లో ఇచ్చిన సులభమైన క్యాచ్‌ను మిడాన్‌లో వాషింగ్టన్ సుందర్ వదిలేయడం మ్యాచ్ ఫలితాన్నే మార్చేసింది. అప్పటికి కోహ్లీ పరుగుల ఖాతా కూడా తెరవలేదు. క్యాచ్ పట్టి వుంటే కోహ్లీ గోల్డెన్ డకౌట్ అయ్యేవాడు. సుందర్ ఇచ్చిన లైఫ్ లైన్‌తో విరాట్ కోహ్లీ ఆ తర్వాత చెలరేగిపోయాడు. 44 బంతుల్లోనే 81 రన్స్ సాధించాడు. 206 పరుగుల లక్ష్య ఛేదనలో కోహ్లీకి దొరికిన ఈ లైఫ్.. ఆర్సీబీకి 5 వికెట్ల విజయాన్ని అందించింది. సాయి సుదర్శన్ సెంచరీ వృధా అయ్యింది. కోహ్లీ వంటి కీలక ఆటగాడి క్యాచ్ డ్రాప్ చేయడం వల్ల మ్యాచ్ ఓడిపోతారని సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డారు. క్యాచ్ డ్రాప్ మ్యాచ్‌ను మలుపు తిప్పిందని శుభ్‌మన్ గిల్ అంగీకరించాడు.

పరుగుల తుఫాన్‌లో పంజాబ్ రారాజు

ఢిల్లీ: 265 రన్స్ టార్గెట్... ఇక పంజాబ్ కింగ్స్ కు తొలి ఓటమి ఖాయమని అంతా భావించారు. కానీ ఛేజింగ్‌లో 265 రన్స్‌ను ఉఫ్‌మనిపించింది. మొదట ప్రభ్ సిమ్రాన్‌సింగ్ (76; 26 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లు), ప్రియాంశ్ ఆర్య (43; 17 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) విధ్వసంక శ్రేయాస్ అయ్యర్(36 బంతుల్లో 71నాటౌట్; 3 ఫోర్లు, 7 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్ తోడవడంతో అసాధ్యం సుసాధ్యమైంది.ప్రత్యర్థి 265 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించినా.. ఏ మాత్రం బెదరకుండా 7 బంతులు మిగిలుండగానే టార్గెట్‌ను పూర్తి చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇదే రికార్డు ఛేదన. ఆరు వికెట్ల తేడాతో గెలుపొందిన పంజాబ్ కింగ్స్.. ఈ సీజన్‌లో ఓటమి ఎరుగని జట్టుగా కొనసాగుతోంది.

పంజాబ్‌కు ప్రభ్‌సిమ్రాన్, ప్రియాంశ్ అదిరే ఆరంభం ఇచ్చాడు. ఎడాపడా సిక్స్‌లతో విరుచుకుపడడంతో పవర్‌ప్లేలో ఏకంగా 116 రన్స్ వచ్చాయి. ఇన్నింగ్స్ తొలి బంతికే ప్రియాంశ్ సిక్స్ బాదితే.. చివరి బంతికి ప్రభ్‌సిమ్రాన్ స్టాండ్స్‌లోకి ఆడాడు. తొలి ఓవర్లో 15, రెండో ఓవర్లో 21, మూడో ఓవర్లో 20, నాలుగో ఓవర్లో 27, అయిదో ఓవర్లో 9 రన్స్, ముకేషన వేసిన ఆరో ఓవర్లో ప్రభ్ సిమ్రాన్ ఆరు ఫోర్లు బాది 24రన్స్.. ఇలా పరుగుల వరద పారించారు. ఇక్కడే పంజాబ్ కింగ్స్ విజయానికి బాటలు పడ్డాయి. ఆ తర్వాత శ్రేయాస్ కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో 18.5 ఓవర్లలోనే4 వికెట్లు కోల్పోయి బిగ్ టార్గెట్ అందుకుంది.

67 బంతుల్లో 152: 16 ఫోర్లు, 9 సిక్స్‌లు
29 బాల్స్ తొలి ఫిఫ్టీ, 18 బాల్స్ రెండో ఫిఫ్టీ
19 బంతుల్లో మూడో ఫిఫ్టీ

ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ విశ్వరూపం ప్రదర్శించాడు. పంజాబ్ బౌలర్లను రఫ్పాడించాడు. బౌండరీలు, సిక్స్‌ల వరం కురిపించాడు. అతడు బ్యాటింగ్ ధాటికి పంజాబ్ ఫీల్డర్లు కేవలం ప్రేక్షక పాత్ర మాత్రమే పోషించాల్సి వచ్చింది.రాహుల్‌ను ఔట్ చేయడం ఎవరి తరం కాలేదు. ఈ క్రమంలో రాహుల్ కేవలం 47 బంతుల్లోనే ఆరో ఐపీఎల్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఈఐపీఎల్ సీజన్‌లో రాహుల్‌కు తొలి సెంచరీ. ఓవరాల్‌గా కేవలం 67 బంతుల్లో 152 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ విధ్వంసకర సెంచరీతో రాహుల్ పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించాడు. ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన భారత క్రికెటర్‌గా రాహుల్ నిలిచాడు.ఈ క్రమంలో అభిషేక్(141)ను అధిగమించాడు. క్రిస్ గేల్(175 నాటౌట్), బ్రెండన్ మెకల్లమ్(158) ముందున్నారు. ఓపెనర్ నిశ్శంక 11 పరుగులకే ఔటైన దశలో క్రీజులోకి వచ్చిన నితీష్ రాణా(44 బంతుల్లో 91)తో కలిసి కేఎల్ రెండో వికెట్‌కు ఏకంగా 204 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.పవర్‌ప్లేలో 68 రన్స్ చేసిన ఈ జోడీ, ఆ తర్వాత కేవలం 9 ఓవర్లలోనే 189 పరుగులు పిండుకున్నారు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 2వికెట్లకు 264రన్స్ చేసింది. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇదే అత్యధిక స్కోరు.

ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

చెన్నై చిదంబరం స్టేడియం		లక్నో ఏకనా స్టేడియం	
చెన్నై సూపర్ కింగ్స్ V/S గుజరాత్ టైటాన్స్	మధ్యాహ్నం 3.30 గం.లకు	లక్నో సూపర్ జెయింట్స్ V/S కోల్‌కతా నైట్‌రైడర్స్	రాత్రి 7.30 గం.లకు

వైభవ్ సెంచరీ మోత

జైపూర్: సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జైపూర్ వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ(37 బంతుల్లో 103 రన్స్; 5 ఫోర్లు, 12 సిక్స్‌లు) విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. మరోసారి విశ్వరూపాన్ని చూపుతూ ఎస్‌ఆర్‌హెచ్ బౌలర్లను ఉతికారేశాడు. హిండ్ వేసిన తొలి ఓవర్లోనే సిక్స్‌ల మోత మోగించాడు. డీప్ మిడ్‌వికెట్ మీదుగా సిక్స్ బాది పరుగుల ఖాతా తెరిచిన వైభవ్.. ఆ తర్వాత మూడు బంతుల్ని కూడా స్టాండ్స్‌లోకి పంపాడు. ప్యాట్ కమిన్స్‌కు సైతం చుక్కలు చూపించాడు. అతని తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు. ఆ తర్వాత సకిబ్ బంతిని సిక్స్ బాది 15 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. వైభవ్ ఈ ఏడాది సీజన్‌లో హాఫ్ సెంచరీ కేవలం 15 బంతుల్లో పూర్తి చేయడం ఇది మూడోసారి.

ఆ తర్వాత కడా అదే జోరు కొనసాగిస్తూ ఫోర్లు, సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. 14వ ఓవర్లో 6, 4, 6తో శతక్కొట్టాడు. 36 బంతుల్లో మెరుపు సెంచరీ సాధించాడు. సవాయి మాన్‌సింగ్ స్టేడియంలో సిక్సర్ల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో వైభవ్ పలు అరుదైన రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు.

ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా వైభవ్ రికార్డు సృష్టించాడు. టీ20 ఫార్మాట్‌లో 1000 పరుగుల మైలురాయిని అందుకున్న అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఐపీఎల్‌లో అత్యధిక సార్లు 15 లేదా అంతకంటే తక్కువ బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా వైభవ్ రికార్డులకెక్కాడు. అదేవిధంగా ఇది ఐపీఎల్‌లో మూడో ఫాస్టెస్ట్ సెంచరీ.

ఆర్బీఎల్ డిపాజిట్లు 1.39 లక్షల కోట్లు

నికరలాభం 234శాతం హైక్

ముంబయి, ఏప్రిల్ 25: ప్రైవేటు రంగంలోని ఆర్బీఎల్ బ్యాంకుశనివారం త్రైమాసిక ఫలితాలుప్రకటించింది. నాలుగో త్రైమాసికంలో బ్యాంకు నికర లాభం రూ.230 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అదే గత ఏడాది ఇదే కాలంలో 69 కోట్లుమాత్రమే ఆర్జించిన బ్యాంకు ఈసారి 234శాతం లాభాలు పెంచుకోగలిగింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం ఈ త్రైమాసికంలో ఏడు శాతం పెరిగి రూ.1671 కోట్లకు చేరింది.

నికరవడ్డీ మార్జిన్ కూడా 4.41 శాతంగా ఉంది. అదే గత ఏడాది నాలుగో త్రైమాసికంతో పోలిస్తే తగ్గింది. గత ఏడాది 4.89శాతంగా ఉంది. మూడో త్రైమాసికంలో అయితే 4.63శాతంగా నమోదయింది. బ్యాంకు కేటాయింపులు కూడా 14శాతం తగ్గాయి. రూ.639 కోట్లకు చేరినట్లు బ్యాంకు ఈడీ జైదీప్ ఐయ్యర్ తెలిపారు. ఇక బ్యాంకు డిపాజిట్లు 25శాతం పెరిగి రూ.1.39 లక్షలకోట్లుగా ఉంది. కరెంటుఖాతా, సేవింగ్స్‌ఖాతా డిపాజిట్ల కూడా 23శాతం పెరిగి 46,723కోట్లుగా ఉంటే కాసా నిష్పత్తి 33.6 శాతంగా ఉంది. అడ్వాన్సులు కూడా 23శాతంపెరిగి రూ.1.14 లక్షల కోట్లుగా ఉన్నాయి. రిటైల్ అడ్వాన్సులు 20శాతంపెరిగి రూ.67,119 కోట్లు వరకూ ఉన్నాయి. హోలోసేల్ అడ్వాన్సులు 28శాతంపెరిగి రూ.47,112 కోట్లు కాగా రిటైల్ నుంచి హోలోసేల్ వరకూ మిశ్రమంగా 59.41శాతం ఉన్నట్లు తెలిపింది. ఇక బ్యాంకు నిరర్థక ఆస్తులుపరంగా జిఎన్‌పిఎలు 1.45శాతంగా ఉంటే నికర నిరర్థక ఆస్తులు 0.39శాతంగా ఉన్నాయి.

బ్యాంకు క్యాపిటల్ అడక్వసీ రేషియో 14.25శాతంగా ఉంది. బ్యాంకులో ఎమిరేట్స్ ఎన్బీడీ వాటా కొనుగోలుతో బ్యాంకు ఆర్థికపరిపుష్టిపెరిగింది. మూలధనం పెరగడంతో విలువలు, పరిమాణం పరంగా కూడా ఆస్తి అప్పులపట్టీ మరింత స్థిరంగా కొనసాగిందని ఎండిస ఇఇఒ ఆర్ సుబ్రహ్మణ్యకుమార్ తెలిపారు

పేటీఎం లైసెన్సు రద్దు చేసిన ఆర్బీఐ

ముంబయి, ఏప్రిల్ 25: ఫిన్‌టెక్ సంస్థ పేటీఎం కు చెందిన పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంక్ రద్దు చేసింది. కస్టమర్ల వివరాల సేకరణలో లోపాలు, నిబంధనల ఉల్లంఘనల కారణంగా రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఆంక్షల ప్రక్రియ చివరికి లైసెన్స్ రద్దుతో ముగిసింది. డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా బ్యాంక్ కార్యకలాపాలు సాగాయని ఆర్బీఐ ఈ నిర్ణయానికి గల కారణాలను స్పష్టం చేసింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షలు 2022లోనే మొదలయ్యాయి. తొలుత కొత్త కస్టమర్లను చేర్చుకోవడాన్ని నిషేధించింది. ఈ ఏడాది జనవరిలో ఆంక్షలను మరింత కఠినతరం చేస్తూ కొత్త డిపాజిట్లు, క్రెడిట్ లావాదేవీలు, వ్యాలెట్ టాప్‌అప్‌లను పూర్తిగా నిలిపివేసింది. బ్యాంకింగ్ కార్యకలాపాలు దాదాపుగా స్తంభించిపోయాయి. అప్పటి నుంచి కేవలం ఖాతాల్లో ఉన్న నగదును విత్‌డ్రా చేసుకునేందుకు మాత్రమే అనుమతి ఉంది.బ్యాంక్ యాజమాన్యం తీరు

ప్రజా ప్రయోజనాలకు, డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకును కొనసాగించడానికి అనుమతించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వన్97 కమ్యూనికేషన్స్, పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మకు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లో వరుసగా 51ుు49 వాటాలు ఉన్నాయి. 2015 ఆగస్టులో ఈ బ్యాంక్‌కు లైసెన్స్ లభించింది. నిబంధనల ప్రకారం ఈ బ్యాంక్ చిన్న మొత్తంలో డిపాజిట్లు స్వీకరించగలదు కానీ రుణాలు ఇవ్వలేదు. పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ రద్దు తమ వ్యాపారంపై ఎలాంటి ఆర్థిక ప్రభావం చూపదని పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ స్పష్టం చేసింది. ఆర్బీఐ ఆంక్షల తర్వాత పేటీఎం తన ప్రధాన చెల్లింపుల సేవలను బ్యాంకింగ్ విభాగం నుంచి వేరు చేసింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అనుమతితో భాగస్వామ్య బ్యాంకుల ద్వారా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను కొనసాగించడానికి అనుమతి పొందింది. పేటీఎం తన యూపీఐ హ్యాండిల్‌ను యెస్ బ్యాంక్ నేతృత్వంలోని మల్టీబ్యాంక్ వ్యవస్థకు మార్చింది. కస్టమర్ల యూపీఐ చెల్లింపులు, క్యూఆర్ కోడ్ లావాదేవీలు, బిల్లు చెల్లింపులు వంటి రోజువారీ సేవలు యథావిధిగా కొనసాగుతాయి.

రహేజా డెవలపర్లపై ఇడి దాడులు

13ప్రాంతాల్లో సమగ్ర తనిఖీలు

ముంబయి, ఏప్రిల్ 25: ఇళ్లకొనుగోలు దారులనుంచి వసూలుచేసిన సొమ్ముకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రహేజా డెవలపర్స్‌రియల్ ఎస్టేట్ కంపెనీపై ఈడీ అధికారులు దాడులు సమగ్ర సోదాలునిర్వహించారు. మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తుచేపట్టింది. ఢిల్లీ, ఎన్సీఆర్ పరిధిలోని కంపెనీ కార్యాలయాలు బోర్డుసభ్యుల ఇళ్లు కార్యాలయాల్లో ఓదాలునిర్వహించింది. ఇళ్లకొనుగోలుదారులనుంచి సొమ్ములు తీసుకుని వారికి ఫ్లాట్లు కేటాయించలేదని రహేజా రేవంత నిర్మాణాలపై స్పష్టత లేదన్న ఆరోపణలు ఫిర్యాదులు రావడంతో ఢిల్లీ జోన్ ఈడీ తనిఖీలుప్రారంభించింది. మొత్తం ఏడు నివాసాల్లో ఈడీ తనిఖీలుజరిపింది. రహేజా డెవలపర్లు, డైరెక్టర్లు, అనుబంధ సంస్థలపైనా దాడులునిర్వహించారు. అయితే ఈ జాప్యానికి సంబంధించి రహేజా ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వపరమైన మౌలికవనరుల కొరతతో కొంతమేర జాప్యం జరిగిందని తెలిపింది. రేవంత ప్రాజెక్టులో ఎలాంటి అవినీతిలేదని కస్టమర్లనుంచి వచ్చిన వసూళ్లకంటే ఎక్కువే కంపెనీ పెట్టుబడులుపెట్టిందని రెరా పర్యవేక్షణతో కూడిన ఫోరెన్సిక్ ఆడికూడా నిర్వహించినట్లు తెలిపింది. 61 అంతస్తుల రేవంత ప్రాజెక్టులో మంచినీరు, విద్యుత్; సీవరేజి, ఫైర్‌ఫైటింగ్ వ్యవస్థలు పూర్తిస్థాయిలో కాలేదని అధికారులు ఇందుక సంబంధించి మౌలికవనరులు అందించాలని కోరింది. మౌలికవనరులు లేకుండా కస్టమర్లకు ఫ్లాట్లు అందించలేమని రహేజా వెల్లడించింది. అంతకుముందు కూడా ఈడీ ఢిల్లీలో 13 చోట్ల, ఎన్సీఆర్, మొహాలిల్లోను పలు ప్రాంతాల్లో తనిఖీలుచేసి పలు డాక్యుమెంట్లు, డిజిటల్ డివైజ్‌లు, రికార్డులు మొత్తం స్వాధీనంచేసుకుంది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంక్ లాభం 319 కోట్లు

ముంబయి, ఏప్రిల్ 25: ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు 4వ త్రైమాసికంలో నికరలాభాలు 4.9శాతంపెరిగి రూ.319 కోట్లకు చేరింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.304 కోట్లనుంచి గణనీయంగా పెంచుకోగలిగింది. దీనికి తోడు పన్నుల రీఫండ్‌రూపంలో బ్యాంకుకు రూ.130 కోట్లవరకూ అందాయి. పన్నుల చెల్లింపులు రూ.57 కోట్లుమాత్రమేనని బ్యాంకు తెలిపింది.నికరవడ్డీ ఆదాయం 15.7శాతంపెరిగి రూ.4907 కోట్లనుంచి రూ.5677 కోట్లకుచేరింది. రుణాలపంపిణీ, రికవరీల్లో స్థిరత్వం కనిపించింది. వాహన రుణాలు, వినియోగరంగ రుణాలు, బిజినెస్ బ్యాంకింగ్, హోలోసేల్ బ్యాంకింగ్ వంటివి ఎక్కువ ఉన్నాయి. స్థిరాస్థిప్రమాణాలు కూడా మెరుగుపడానడయి. స్థూల నిరర్థక ఆస్తులు 1.61శాతంగా ఉన్నాయి. అలాగే నికర నిరర్థక ఆస్తులుకూడా 0.48శాతంకు చేరాయి. కేటాయింపులు కూడా రూ.869 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలోరూ.1450 కోట్లు తక్షణ కేటాయింపులకు చేసింది. నిర్వహణ లాభం 416శాతంక్షీణించి 1059 కోట్లుగా ఉంది. ఇక సమస్యాత్మక ఇంధన ఆస్తులు విక్రయించడంవల్లరూ.274 కోట్లు నష్టం చవిచూసింది. క్రెడిట్ కార్డులు 4.5 మిలియన్ల మార్కును దాటాయని, ప్రైవేటు వెల్తమేనేజ్‌మెంట్ బిజినెస్ 23శాతంపెరిగి రూ.57 వేలకోట్లకు చేరిందనిఎండి సిఇఒ వి వైద్యనాథన్ తెలిపారు.

9శాతం క్షీణించిన యాక్సిస్ బ్యాంకు లాభం

ముంబయి, ఏప్రిల్ 25: దేశంలోని మూడో అతిపెద్ద ప్రైవేటు బ్యాంకుగా నిలిచిన యాక్సిస్‌బ్యాంకు నికర లాభాల్లో క్షీణించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.7117 కోట్లు ఆర్జించిన బ్యాంకు ఈ త్రైమాసికంలో రూ.7071 కోట్లు సాధించి 9 శాతం క్షీణతను నమోదు చేసింది. బ్లూంబర్గ్ వంటి సంస్థల అంచనాలను మాత్రం బ్రేక్‌చేసింది. రూ.6958 కోట్లు రాగలదని ఈ సంస్థ అంచనావేసింది. ఈ త్రైమాసికంలో పన్నుల చెల్లింపులు కూడా తగ్గాయని, రూ.2193.2 కోట్లు తగ్గినట్లు బ్యాంకు ప్రకటించింది. నికరవడ్డీ మార్జిన్ ఐదుశాతంపెరిగి రూ.14,457 కోట్లకు చేరితే గత త్రైమాసికం కంటే స్వల్పంగా తగ్గి 3.62గా నమోదయింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు మొత్తం అడ్వాన్సుల్లో 1.23శాతంగా ఉన్నాయి అలాగే నికర నిరర్థక ఆస్తులు కూడా 0.37శాతంగా ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది. బ్యాంకు తక్షణ కేటాయింపులకింద గత ఏడాది రూ.1359 కోట్లుకేటాయిస్తే ఈసారి రెట్టింపు మొత్తం అంటే రూ.3522 కోట్లు కేటాయించింది. బ్యాంకు అడ్వాన్సులు కూడా రూ.12,33,570 కోట్లుగా ఉన్నాయి.

8750 మంది ఉద్యోగులపై వేటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌లో కూడా లేఆఫ్‌లు భయపెడుతున్నాయి. అమెరికా ఉద్యోగుల్లో వేలాదిమందికి స్వచ్ఛంద సివరెన్స్‌లు ప్రకటించింది. అమెరికా వర్క్‌ఫోర్స్‌లో ఏడుశాతం మందిపై లేఆఫ్ ఉంటుందని ప్రకటించింది. మొత్తం అమెరికాలో 1.25 లక్షలమంది ఉద్యోగులుంటే సుమారు 8750 మంది లేఆఫ్‌లతో వదిలి వెళ్లాల్సివస్తోంది. గడచిన ఆరునెలలుగా మైక్రోసాఫ్ట్ స్టాక్ ధరలు పడిపోతున్నాయి. 25 నుంచి 30శాతం వరకూ క్షీణించాయి. కృత్రిమ మేధపై భారీ ఎత్తున పెట్టుబడులు పెడుతుండటంతో కంపెనీ మార్జిన్లు క్షీణించాయి.

అంతకుముందు కూడా మైక్రోసాఫ్ట్ వ్యయనియంత్రణలో బాగంగా 15వేల మందిపై వేటువేసింది. సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజి కమిషన్ లెక్కలప్రకారం మొత్తం 2.28 లక్షలమంది ఉద్యోగులు ఉంటే వారిలో గత ఏడాది జూన్‌నాటికి అమెరికాలోనే 1.25 లక్షలమంది ఉన్నారు. రిటైర్‌మెంట్లు, బై ఔట్‌లరూపంలో మూడు పద్దతులు ప్రకటించింది. మైక్రోసాఫ్ట్‌లో మీ సర్వీసు, మీ వయసుకు అనుగుణగా ఉంటుంది. 52 ఏళ్ల వ్యక్తి 18 ఏళ్లపాటు సర్వీసు ఉంటే మొత్తంగా ఆయనకు 70ఏళ్లవయసు వస్తుంది. జాబ్ స్థాయి హోదాతో పనిలేకుండా సీనియర్‌డైరెక్టర్ స్థాయిలో ఉన్నవారికి 67ఏళ్ల వయసుకుపైబడి ఉంటే వారికి ఈ లేఆఫ్ వర్తిస్తుంది. వయసు, సర్వీసుతో నిమిత్తంలేకుండా వెళ్లిపోయే ఉద్యోగులకు సేల్స్ ప్రోత్సాహకాలు కూడా రూపొందిస్తోంది. మే ఏడవ తేదీ ఉద్యోగుల వివరాలు వెల్లడిస్తామని, 30రోజులు గడువు ఇచ్చి నిర్ణయించుకోవాలని చెఉతామని కంపెనీ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.